


తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత


నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




హైదరాబాద్ సంపుటి:05 సంచిక :90 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 12, వెల. 6రూ/ శనివారం- 22 - నవంబర్- 2025

## జీ20 సమ్మిట్‌కు ట్రంప్ వెళ్లనందుకే మోదీ హాజరవుతున్నారు




- 20 శిఖరాగ్ర సమావేశానికి బయలుదేరిన ప్రధాని మోదీ- కాంగ్రెస్ విమర్శనాస్త్రాలు
- డొనాల్డ్ ట్రంప్‌తో ముఖాముఖి సంభాషణను తప్పించుకోవడానికి ప్రధాని మోదీ వెళ్లలేదని ఆరోపించారు.

ఢిల్లీ : ప్రధాని మోదీపై కాంగ్రెస్ మరోసారి విమర్శలు గుప్పించింది. దక్షిణాఫ్రికా వేదికగా జరగనున్న

## ఈసీకి మమతా బెనర్జీ లేఖ.. 'ఎక్స్' వేదికగా కౌంటర్ ఇచ్చిన అమిత్ షా




**ఎస్ఐఆర్‌ను వ్యతిరేకిస్తూ సీఈసీకి మమతా బెనర్జీ లేఖ**

**ఎవరి పేరును, పార్టీని ప్రస్తావించకుండా కౌంటర్ ఇచ్చిన అమిత్ షా**

**కొన్ని రాష్ట్రాలు, రాజకీయ పార్టీలు చొరబాటుదారులను రక్షించే ప్రయత్నం చేస్తున్నాయని విమర్శ**

ఢిల్లీ : దేశంలోకి వచ్చే చొరబాటుదారులను కొన్ని రాజకీయ పార్టీలు రక్షించే ప్రయత్నం చేస్తున్నాయని కేంద్ర హోం మంత్రి అమిత్ షా

## కర్ణాటక సీఎం మార్పు అంశం...

# కీలక వ్యాఖ్యలు చేసిన డీకే శివకుమార్

### గ్రూపు రాజకీయాలు చేయడం తన రక్తంలో లేదని ఉద్ఘాటన

- ఐదేళ్లు సిద్ధరామయ్యనే ముఖ్యమంత్రిగా కొనసాగుతారన్న డీకే శివకుమార్
- కాంగ్రెస్ పార్టీ 140 మంది ఎమ్మెల్యేలు నా వారే అంటూ వ్యాఖ్యలు



ఢిల్లీ : కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు ఊహాగానాలకు ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తెరదించారు. ఐదేళ్ల పాటు సిద్ధరామయ్యనే ముఖ్యమంత్రిగా కొనసాగుతారని, ఆయనకు తాము పూర్తిగా సహకరిస్తామని స్పష్టం చేశారు. గ్రూపు రాజకీయాలు చేయడం తన రక్తంలోనే లేదని ఆయన అన్నారు. మిగతా..2లో

## ఇంత జరుగుతున్నా సబిత ఇంద్రారెడ్డి స్పందించకపోవడం దారుణం




- మహేశ్వరంలో సబిత అనుచరులు చెరువులను కబ్జా చేస్తున్నారని ఆరోపణ
- కబ్జాలపై సబిత స్పందించకపోవడం దారుణమన్న కవిత
- హైడ్రా కూడా కబ్జాలను పట్టించుకోవడం లేదని ఆరోపణ
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌తో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిసిందని వ్యాఖ్య

## హైదరాబాద్ చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము..

# స్వాగతం పలికిన గవర్నర్, సీఎం



హైదరాబాద్: భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్ చేరుకున్నారు. ప్రత్యేక విమానంలో బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్న రాష్ట్రపతికి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వాగతం పలికారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా శుక్రవారం ఉదయం తిరుమలలో ఆమె శ్రీవారి దర్శనం పూర్తి చేసుకున్నారు. అనంతరం మధ్యాహ్నం రేణిగుంట విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో బయలుదేరి హైదరాబాద్‌కు వచ్చారు. రాజ్‌భవన్‌లో భోజనం చేసి, అక్కడి నుంచి సాయంత్రం 4 గంటలకు బొల్లారం రాష్ట్రపతి నిలయానికి వెళ్లారు. హైదరాబాద్‌లో రాష్ట్రపతికి స్వాగతం పలికిన వారిలో గవర్నర్, సీఎంతో పాటు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, జీహెచ్‌ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, హైదరాబాద్ సీపీ సజ్జనార్ తదితరులు ఉన్నారు. రేపు ద్రౌపది ముర్ము ఉదయం 9:30 గంటలకు బేగంపేట ఎయిర్‌పోర్టు నుంచి పుట్టపర్తికి వెళ్లనున్నారు.

## ఇండస్ట్రియల్ పాలసీపై కేటీఆర్ అవాస్తవాలు చెప్పారు..




ఇండస్ట్రియల్ పాలసీపై కేటీఆర్ వ్యాఖ్యలు అడ్డగోలుగా ఉన్నాయని మంత్రి శ్రీధర్ బాబు మండిపడ్డారు. తమ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేతలు అవాస్తవాలని ప్రచారం చేయడమే పనిగా పెట్టుకున్నారని ఫైర్ అయ్యారు. కన్వర్శన్‌కు... భూమికి లింక్ పెట్టి రాజకీయం చేస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## జేఎన్‌టీయూ విద్యార్థుల ప్రతిభ దేశానికి గర్వకారణం

- జేఎన్‌టీయూ హైదరాబాద్ వజ్రోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి.
- ఇంజనీరింగ్ కళాశాల ఏర్పడి 60 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈ వేడుకలలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.




హైదరాబాద్: జేఎన్‌టీయూ వజ్రోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు చేశారు. జేఎన్‌టీయూ ఒక విశ్వవిద్యాలయం మాత్రమే కాదని.. ఇది దేశానికి, ముఖ్యంగా తెలంగాణకు గొప్ప ఆస్తి అని పేర్కొన్నారు. ఇంజనీర్లను తయారు చేసే శక్తివంతమైన దేశ ఇంజిన్ అని ప్రశంసించారు. నుంచి నుంచి వరకు విద్యార్థుల ప్రతిభ ప్రపంచానికి ఎంతో గర్వకారణమన్నారు. విద్య అనేది ఖర్చు కాదని, భవిష్యత్తును నిర్మించే పెట్టుబడని విద్యార్థులకు భట్టి విక్రమార్క సందేశం ఇచ్చారు. ఉద్యోగాలు వెతికే వారిగా కాకుండా ఉద్యోగాలు సృష్టించే వారిగా ఎదగాలని సూచించారు. మొదటి 60 ఏళ్ల కంటే, వచ్చే 60 ఏళ్లు మరింత మహోన్నతంగా ఉండాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కోరారు.

## పాకిస్థాన్‌లోని కంపెనీలో బాయిలర్ పేలి 15 మంది మృతి

**ఫైసలాబాద్ జిల్లాలో నేడు ఉదయం ప్రమాదం**

**పరారైన ఫ్యాక్టరీ యజమాని, పోలీసులు అదుపులో మేనేజర్**

**శిథిలాల కింద మరికొంతమంది ఉండవచ్చని చెబుతున్న అధికారులు**




## దుబాయ్ ఎయిర్ షోలో కూలిన భారత యుద్ధ విమానం 'తేజస్

**విమాన ప్రదర్శన సమయంలో కూలిన తేజస్ యుద్ధ విమానం**

**కూలిన వెంటనే మంటలు వ్యాపించి దగ్ధమైన విమానం**

ఢిల్లీ : దుబాయ్ ఎయిర్ షోలో భారత్‌కు చెందిన తేజస్ ఫైటర్ జెట్ కుప్పకూలింది. విమాన ప్రదర్శన సమయంలో ఈ ఫైటర్ జెట్ ఎత్తు తగ్గుతూ కిందకు వస్తున్నట్టు అనిపించింది. అయితే వేగంగా వెళ్లి ఒక్కసారిగా నేలను తాకింది. కొన్ని క్షణాల వ్యవధిలో





## ఏపీలో పదో తరగతి పరీక్షల షెడ్యూల్ విడుదల...

# మార్చి 16 నుంచి ఎగ్జామ్స్




- ఏపీలో 2026 పదో తరగతి పరీక్షల షెడ్యూల్ విడుదల
- మార్చి 16 నుంచి ఏప్రిల్ 1 వరకు పరీక్షల నిర్వహణ
- ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:45 వరకు పరీక్షల సమయం
- వివరాలను ప్రకటించిన సెకండరీ ఎడ్యుకేషన్ బోర్డు

# తెలంగాణలో 32 మంది ఐపీఎస్‌లు బదిలీ అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.




హైదరాబాద్ : తెలంగాణలో 32 మంది ఐపీఎస్‌లు బదిలీ అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అడిషనల్ డీజీగా జయేంద్రసింగ్ చౌహాన్, సీఐడీ డీజీగా పరిమళ హన నూతన్ జాకబ్, పోలీసు అకాడమీ డిప్యూటీ డైరెక్టర్‌గా చేతన్ మైలబత్తుల, మహేశ్వరం జోన్ డీసీపీగా కే నారాయణ రెడ్డి, తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఎస్పీగా పీవీ పద్మజ, నాగర్‌కర్నూల్ ఎస్పీగా సంగ్రామ్ సింగ్, హైదరాబాద్ సౌత్ జోన్ డీసీపీగా కిరణ్ ప్రభాకర్, మహబూబాబాద్ ఎస్పీగా శబరీష్, కుమ్రంభీం ఆసిఫాబాద్ ఎస్పీగా నిఖిత, టీజీ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఎస్పీగా గిరిధర్, వికారాబాద్ ఎస్పీగా స్నేహా మిశ్రా బదిలి అయ్యారు. హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ డీసీపీగా గైక్వాడ్ వైభవ్, ములుగు ఎస్పీగా కేకన్ సుధీర్ రామ్‌నాథ్, జయశంకర్ భూపాలపల్లి ఎస్పీగా సంకీర్త్, గవర్నర్ ఏడీసీగా పాటిల్ కాంతిలాల్ సుభాష్, పెద్దపల్లి డీసీపీగా రామ్ రెడ్డి, మల్కాజ్‌గిరి డీసీపీగా సీహెచ్ శ్రీధర్, భద్రాద్రి కొత్తగూడెం అడిషనల్ ఎస్పీగా అవినాష్ కుమార్, భువనగిరి అడిషనల్ ఎస్పీగా కంకణాల రాహుల్ రెడ్డి, జగిత్యాల అడిషన్ ఎస్పీగా శేషాద్రిని రెడ్డి, ములుగు అడిషనల్ ఎస్పీగా శివం ఉపాధ్యాయ, ఆదిలాబాద్ అదనపు ఎస్పీగా మౌనిక, ఏటూరు నాగారం ఏఎస్పీగా మనన్ భట్, నిర్మల్ ఏఎస్పీగా సాయికిరణ్, వేములవాడు ఏఎస్పీగా రుత్విక్ సాయి, సత్తుపల్లి ఏసీపీగా యాదవ్ వసుంధర, టీజీ ట్రాన్స్‌కో ఎస్పీగా శ్రీనివాస్, వనపర్తి ఎస్పీగా సునీత నియామకం అయ్యారు.

## తీవ్ర అన్యాయం జరుగుతోంది..

# వాదనలు వినిపించండి

# చంద్రబాబుకు జగన్ లేఖ

- రాష్ట్రానికి తీవ్రమైన అన్యాయం జరుగుతోందని మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి ఆందోళన వ్యక్తం
- 1996లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా మాత్రమే కాకుండా యునైటెడ్ ఫ్రంట్ కన్వీనర్‌గా చంద్రబాబు పని చేశారని,




అమరావతి : ఏపీ , తెలంగాణ మధ్య కృష్ణా నదీ జలాల పంపిణీ పంచాయితీ నడుస్తున్న విషయం తెలిసిందే. అయితే రాష్ట్రానికి తీవ్రమైన అన్యాయం జరుగుతోందని మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు సీఎం చంద్రబాబుకు లేఖ రాశారు. రాబోయే విచారణలో కృష్ణా వాటర్ డిస్ప్యూట్ ట్రిబ్యునల్- ముందు ఏపీ వాదనను బలంగా వినిపించాలని కోరారు. కృష్ణా నదిలో 763 ల నీటిని తమకు కేటాయించాలని తెలంగాణ ప్రభుత్వం డిమాండ్ చేస్తోందని, కేఆర్ఎంబీ అంగీకరిస్తే రాష్ట్రం తీవ్ర అన్యాయానికి గురవుతుందని తెలిపారు.. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇప్పుడు ముందు తన తుది వాదనలను సమర్పించి అన్యాయమైన పునర్విభజనను నిరోధించాలని లేఖలో పేర్కొన్నారు.

### టెన్త్ పరీక్షల షెడ్యూల్ రిలీజ్..

రాయలసీమ ప్రాజెక్టుల పట్ల టీడీపీ వైఖరిని జగన్ లేఖలో ఎత్తి చూపారు.

మొదటి పేజి తరువాయి

## పాకిస్థాన్‌లోని కంపెనీలో బాయిలర్ పేలి 15 మంది మృతి

ఢిల్లీ : పాకిస్థాన్‌లోని పంజాబ్ ప్రావిన్స్‌లో గల ఒక జిగురు తయారీ కర్మాగారంలో బాయిలర్ పేలిన ఘటనలో దాదాపు 15 మంది కార్మికులు మరణించగా, ఏడుగురు గాయపడ్డారు. ఈ దుర్ఘటన లాహోర్ నుంచి 130 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఫైసలాబాద్ జిల్లాలో ఉదయం సంభవించింది. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయని, శిథిలాల కింద మరికొంతమంది ఉండి ఉండవచ్చని అధికారులు భావిస్తున్నారు. ఈ ఘటన జరిగిన వెంటనే ఫ్యాక్టరీ యజమాని పరారీ కాగా, మేనేజర్‌ను స్థానిక పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పేలుడు తీవ్రత అధికంగా ఉండటం వల్ల సమీపంలోని భవనాలు కూడా దెబ్బతిన్నాయని ఫైసలాబాద్ డిప్యూటీ కమిషనర్ రాజా జహంగీర్ అన్వర్ మీడియాకు వెల్లడించారు. సహాయక బృందాలు ఇప్పటివరకు శిథిలాల నుంచి 15 మృతదేహాలను వెలికి తీశాయని, గాయపడిన వారిని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించామని ఆయన తెలిపారు. జిల్లా యంత్రాంగం మొత్తం సహాయక చర్యల్లో నిమగ్నమై ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ దుర్ఘటనలో ప్రాణనష్టం సంభవించినందుకు పంజాబ్ ముఖ్యమంత్రి మరియం నవాజ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ ప్రమాదంపై ఫైసలాబాద్ కమిషనర్ నుంచి నివేదిక కోరినట్లు తెలిపారు.

## ఈసీకి మమతా బెనర్జీ లేఖ.. 'ఎక్స్' వేదికగా కౌంటర్ ఇచ్చిన అమిత్ షా

అన్నారు. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీని ఉద్దేశించి ఆయన పరోక్షంగా ఈ వ్యాఖ్యలు చేసినట్టు తెలుస్తోంది. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై మమతా బెనర్జీ సీఈసీ జ్ఞానేశ్వర్‌కు లేఖ రాసిన నేపథ్యంలో అమిత్ షా 'ఎక్స్' వేదికగా ఈ విధంగా స్పందించారు. కొన్ని రాష్ట్రాలు, రాజకీయ పార్టీలు చొరబాటుదారులను రక్షించేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. చొరబాటుదారులను అడ్డుకోవడం దేశ భద్రతకు ఎంతో కీలకమని ఆయన నొక్కి చెప్పారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు చొరబాట్లను నిరోధించాల్సిన అవసరం ఉందని అన్నారు. కానీ, కొన్ని రాజకీయ పార్టీలు చొరబాటుదారులను సమర్థించే ప్రయత్నం చేస్తున్నాయని విమర్శించారు. అయితే, ఆయన నేరుగా మమతా బెనర్జీ పేరును ప్రస్తావించలేదు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని నిలిపివేయాలని విపక్షాల నుంచి డిమాండ్లు వస్తోన్న విషయం తెలిసిందే. ఎస్ఐఆర్‌ను వ్యతిరేకిస్తూ మమతా బెనర్జీ సీఈసీకి లేఖ రాశారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ బెంగాల్‌లో అరాచకంగా, బలవంతంగా, ప్రమాదకరంగా సాగుతోందని ఆమె ఆరోపించారు. ప్రణాళిక లేకుండా, స్పష్టమైన సమాచారం లేకుండానే ఎస్ఐఆర్ రుద్దుతున్నారని మండిపడ్డారు. ఎస్ఐఆర్‌లో పాల్గొంటున్న అధికారులు అసాధారణ పని ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని అన్నారు.

## తీవ్ర అన్యాయం జరుగుతోంది.. వాదనలు వినిపించండి: చంద్రబాబుకు జగన్ లేఖ

1996లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా మాత్రమే కాకుండా యునైటెడ్ ఫ్రంట్ కన్వీనర్‌గా చంద్రబాబు పని చేశారని, ఆసయంలోనే ఆల్మట్టి ఆనకట్ట ఎత్తును 519.6 మీటర్ల నుంచి 524.25 మీటర్లకు పెంచే పనులు ప్రారంభమయ్యాయని గుర్తు చేశారు. ఈ పరిణామం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హక్కులను తీవ్రంగా దెబ్బతీస్తుందని అప్పటి ప్రతి పక్ష నాయకులు ఆందోళన వ్యక్తం చేశారని, అయినప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు పట్టించుకోదని తెలిపారు. టీడీపీ ప్రభుత్వ నిజాయితీ లేని వైఖరి కారణంగానే, బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ కర్ణాటకకు ఆల్మట్టి ఆనకట్ట ఎత్తును పెంచడానికి అనుమతి ఇచ్చిందన్నారు. 2014లో ఏర్పడిన టీడీపీ ప్రభుత్వం కృష్ణా నదీ జలాలపై రాష్ట్ర హక్కులను తెలంగాణకు వదులుకుందని లేఖలో పేర్కొన్నారు.

త్వరలో రాష్ట్రానికి కుంకీ ఏనుగులు.. తొలి బ్యాచ్ ఆపరేషన్ ఆ జిల్లాలోనే..?

మళ్ళీ చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, ఆంధ్రప్రదేశ్ ఈ క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటోంది, దీనిలో రాష్ట్ర ప్రయోజనాలను కాపాడుకోవాలి. ఈ కీలక సమయంలో టిడిపి సంకీర్ణ ప్రభుత్వం రాష్ట్రం పట్ల నిబద్ధతను చూపించాలి. కృష్ణా జలాలపై రాష్ట్ర హక్కులను కాపాడాలి. బచావత్ ట్రిబ్యునల్ కేటాయించిన 512 టిఎంసి నికర నీటిలో ఒక టిఎంసి అయినా కోల్పోయే పరిస్థితి తలెత్తినా, దానికి టిడిపి ప్రభుత్వమే బాధ్యత వహించాలి." అని లేఖలో జగన్ డిమాండ్ చేశారు.

## ఏపీలో పదో తరగతి పరీక్షల షెడ్యూల్ విడుదల... మార్చి 16 నుంచి ఎగ్జామ్స్

ఆంధ్రప్రదేశ్‌లో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన పదో తరగతి పబ్లిక్ పరీక్షల షెడ్యూల్‌ను సెకండరీ ఎడ్యుకేషన్ బోర్డు శుక్రవారం ప్రకటించింది. ఈ పరీక్షలను మార్చి 16 నుంచి ఏప్రిల్ 1 వరకు నిర్వహించనున్నట్లు బోర్డు వెల్లడించింది. ప్రతిరోజూ ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:45 గంటల వరకు పరీక్షలు జరగనున్నాయి. ఈ ప్రకటనతో విద్యార్థులకు పరీక్షల సన్నద్ధతపై స్పష్టత వచ్చింది. హాల్ టికెట్లు, ఇతర వివరాల కోసం అధికారిక వెబ్‌సైట్ ను సంప్రదించాలని అధికారులు సూచించారు.

### పరీక్షల తేదీల పూర్తి వివరాలు

మార్చి 16: ఫస్ట్ లాంగ్వేజ్ (పేపర్-1) మార్చి 18: సెకండ్ లాంగ్వేజ్ మార్చి 20: ఇంగ్లీష్ మార్చి 23: గణితం మార్చి 25: ఫిజిక్స్ (భౌతికశాస్త్రం) మార్చి 28: బయాలజీ (జీవశాస్త్రం) మార్చి 30: సోషల్ స్టడీస్ (సాంఘికశాస్త్రం) మార్చి 31: ఫస్ట్ లాంగ్వేజ్ (కాంపోజిట్ పేపర్-2) ఏప్రిల్ 1: సెకండ్ లాంగ్వేజ్ (పేపర్-2)

## ఇంత జరుగుతున్నా సబిత ఇంద్రారెడ్డి స్పందించకపోవడం దారుణం

హైదరాబాద్: మాజీ మంత్రి, మహేశ్వరం బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సంచలన ఆరోపణలు చేశారు. మహేశ్వరం నియోజకవర్గంలో సబితా ఇంద్రారెడ్డి అనుచరులే చెరువులను కబ్జా చేస్తున్నారని ఆమె ఆరోపించారు. కబ్జాలపై ఆమె స్పందించకపోవడం దారుణమని కవిత విమర్శించారు. హైడ్రా కూడా కబ్జాలను పట్టించుకోవడం లేదని ఆమె అన్నారు. మహేశ్వరంలోని రావిర్యాల, మంత్రాల చెరువులలో సబితా ఇంద్రారెడ్డి అనుచరులు కబ్జాలకు పాల్పడుతున్నారని, కానీ హైడ్రా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో చెప్పాలని ఆమె నిలదీశారు. ముమ్మందు ఈ కబ్జాలకు సంబంధించి పూర్తి వివరాలను హైడ్రాకు సమర్పిస్తామని, వారు ఏం చర్యలు తీసుకుంటారో చూస్తామని అన్నారు. హైడ్రా ప్రత్యేకంగా సర్టిఫైడ్ ఏజెన్సీగా ఉండాలని ఆమె అభిప్రాయపడ్డారు. కబ్జాలకు సంబంధించిన వివరాలను హైడ్రాకు ఇస్తే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలోకి వెళతారేమోనని ఆమె ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల తర్వాత రంగారెడ్డి జిల్లాకు చెందిన ఇద్దరు, ముగ్గురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీతో సంప్రదింపులు జరుపుతున్నట్లు తనకు తెలిసిందని ఆమె అన్నారు.

## కర్ణాటక సీఎం మార్పు అంశం... కీలక వ్యాఖ్యలు చేసిన డీకే శివకుమార్



ఎవరో కొంతమంది మాత్రమే కాదని, కాంగ్రెస్ పార్టీకి చెందిన 140 మంది ఎమ్మెల్యేలు కూడా తనవారే అని ఆయన వ్యాఖ్యానించారు. త్వరలో మంత్రివర్గ విస్తరణ ఉంటుందని సిద్ధరామయ్య చెప్పారని, ఈ నేపథ్యంలో పలువురు ఎమ్మెల్యేలు ఢిల్లీలో అధిష్ఠానం పెద్దలను కలిశారని ఆయన అన్నారు. వారు మంత్రి పదవుల కోసమే కలిసి ఉంటారని, అది సహజమేనని, ఇందులో తనకు ఎలాంటి సంబంధం లేదని అన్నారు. మంత్రి పదవి కోసం వారు ముఖ్యమంత్రిని కూడా కలిశారని, అందులో తప్పేముందని ప్రశ్నించారు. ఎమ్మెల్యేలు తమంతట తామే వెళ్లారని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన 140 మంది ఎమ్మెల్యేలు మంత్రి పదవులకు అర్హులేనని, వారికి ఏ బాధ్యత అయినా అప్పగించవచ్చని శివకుమార్ అన్నారు. ఐదేళ్లు తానే ముఖ్యమంత్రిగా ఉంటానని సిద్ధరామయ్య స్పష్టం చేశారని, ఆయనకు తాను శుభాకాంక్షలు చెబుతున్నానని అన్నారు. మేమంతా కలిసి పనిచేస్తామని అన్నారు. కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు అంశం తరచూ చర్చనీయాంశంగా మారుతోంది. డీకే శివకుమార్ వర్గానికి చెందిన పలువురు ఎమ్మెల్యేలు ఢిల్లీ బాట పట్టడంతో తాజాగా మరోసారి కర్ణాటక రాజకీయాలు వేడెక్కాయి. సిద్ధరామయ్య ముఖ్యమంత్రిగా రెండున్నర సంవత్సరాలు పూర్తి చేసుకోవడంతో డీకే శివకుమార్‌కు అవకాశం ఇవ్వాలని ఆయన వర్గం కోరుకుంటోంది. ఈ మేరకు అధిష్ఠానంపై ఒత్తిడి తేవడానికి ఎమ్మెల్యేలు ఢిల్లీకి వెళ్లారు. ఈరోజు డీకే శివకుమార్ వర్గం ఎమ్మెల్యేల బృందం ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో సమావేశం కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

సీఎం మార్పు ప్రచారాన్ని కొట్టిపారేసిన సుర్జేవాలా

నాయకత్వ మార్పుపై జరుగుతున్న ప్రచారాన్ని ఏఐసీసీ జనరల్ సెక్రటరీ రణ్?దీప్ సుర్జేవాలా తోసిపుచ్చారు. కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వానికి బీజేపీ చేస్తున్న దుష్ప్రచారమని ఆయన ఆరోపించారు. సిద్ధరామయ్య, శివకుమార్‌లతో తాను చర్చలు జరిపానని కూడా ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి మార్పు అంటూ పార్టీకి చెందిన వారెవరూ బహిరంగ ప్రకటనలు చేయవద్దని ఆయన హెచ్చరించారు.

స్పందించిన సిద్ధరామయ్య

నాయకత్వ మార్పుపై పార్టీ అధిష్ఠానం మాత్రమే నిర్ణయం తీసుకుంటుందని సిద్ధరామయ్య స్పష్టం చేశారు. ఖర్గే, గాంధీల నిర్ణయమే శిరోధార్యమని అన్నారు. అధిష్ఠానం మాటకు తాను, డీకే శివకుమార్ కట్టుబడి ఉంటామని తెలిపారు. మరోవైపు, ఈరోజు ఉదయం సిద్ధరామయ్య పార్టీ అధినేత ఖర్గేకు ఫోన్ చేశారు. నిత్యం ముఖ్యమంత్రి మార్పు అంశంపై మాట్లాడుతుండటం రాష్ట్రంలో పార్టీ ప్రతిష్ఠను దెబ్బతీస్తోందని ఆయన వివరించారు. ఈ అంశానికి తెరదించుతామని ఖర్గే ఆయనకు హామీ ఇచ్చారు.

## బ్లూ ఎకానమీలో దేశంలోనే ఏపీనే ఫస్ట్ - జీఎస్‌డీపీలోనూ నెం.1: సీఎం చంద్రబాబు

మంత్రి లోకేశ్ శుభాకాంక్షలు తెలిపారు. మత్స్యకారుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందన్నారు. వేట నిషేధ సమయంలో భృతిని రూ.20 వేలకు పెంచామని గుర్తు చేశారు. మత్స్య సంపద ఉత్పత్తిలోనూ రాష్ట్రాన్ని అగ్రపథాన నిలుపుతామన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక : గంగపుత్రుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. మత్స్యకారులు%-%ఆక్వా ఫార్మర్లు దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అన్నారు. మత్స్య ఉత్పత్తి పెంపు, ఆధునిక సాంకేతికత ప్రోత్సాహం కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. స్థిరత్వం, సమతుల్యత, నాణ్యత, నీలి విప్లవం సాధించే మార్గం అంతర్జాతీయ పోటీకి ఆక్వా రంగాన్ని సిద్ధం చేసే ప్రణాళికలు వేస్తున్నామని తెలిపారు. మత్స్యకారులకు, ఆక్వా ఫార్మర్లకు ప్రపంచ మత్స్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. సమగ్ర సర్వేకు ప్రభుత్వం శ్రీకారం : మరోవైపు మత్స్యకారుల సర్వోతోముఖాభివృద్ధికి తోడ్పాటునందించేందుకు ఉద్దేశించిన సమగ్ర సర్వేకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. మెరైన్ ఫిషరీస్ సెన్సస్-2025 పేరిట కేంద్ర మత్స్యశాఖ అధికారులు పూర్తి వివరాలు సేకరించేందుకు అయిదేళ్లకొకసారి గణన నిర్వహిస్తున్నారు. వేట సాగించే మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో రూ.20 వేల



చొప్పున ఆర్థిక సాయంతోపాటు రాయితీపై డీజిల్, పడవలు, వలలు, వివిధ పరికరాలు అందిస్తున్నారు. సర్వే డిసెంబరు 18వ తేదీతో పూర్తి కానుంది. వాస్తవ జీవన స్థితిగతులపై : మత్స్యకారుల గణనలో వాస్తవ జీవన స్థితిగతులను తేల్చనున్నారు. ఈ వృత్తిపై ఆధారపడి ఎంతమంది ఉన్నారు? ఇతర వృత్తుల్లో ఎందరున్నారు? అందులో ఎంత మందికి మత్స్యకార సంక్షేమ పథకాలు అందుతున్నాయి? అక్షరాస్యులెందరు? వృత్తి ద్వారా వచ్చే ఆదాయమెంత? ఖర్చులు, తదితర అంశాలపై దృష్టిసారించనున్నారు. వీటితోపాటు బోట్ల వివరాలు సైతం లెక్కించనున్నారు. మొత్తం 177 అంశాలపై వివరాలు సేకరిస్తున్నారు. ఆయా వివరాలను ప్రత్యేక యాప్‌లో నమోదు చేస్తున్నారు. యానిమేటర్లను నియమించి : సర్వేను పక్కాగా, పారదర్శకంగా నిర్వహించేందుకు మత్స్యకార ప్రాంతాల్లో పరిస్థితులపై అవగాహన కలిగినవారినే సిబ్బందిగా నియమించారు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత సాధించిన స్థానిక యువతీ, యువకులను ఎంపిక చేశారు. ఒక్కొక్కరికి 500 కుటుంబాలు కేటాయించగా, ఒక్కో కుటుంబానికి రూ.50 చొప్పున సర్వే సిబ్బందికి చెల్లించ నున్నారు. మత్స్యకారుల జీవన ప్రమాణాల వృద్ధికి సర్వే దోహదపడనున్నట్లు అధికార యంత్రాంగం చెబుతోంది. రాష్ట్రంలో మత్స్య దిగుబడుల్లో విశాఖ హార్బర్ కీలక పాత్ర పోషిస్తోంది. సముద్ర జలాల్లో మత్స్యవేటకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం తాజాగా సడలించిన నిబంధనలు కూడా ఎంతగానో ఉపకరించనున్నాయి. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు రాయతీలు, ఆర్థిక సహకారం అందిస్తు ప్రోత్సహిస్తున్నాయి.

## జీ20 సమ్మిట్‌కు ట్రంప్ వెళ్లనందుకే మోదీ హాజరవుతున్నారు

మొదటి పేజి తరువాయి



జీ-20 శిఖరాగ్ర సమావేశాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెళ్లనందుకే ప్రధాని మోదీ హాజరవుతున్నారని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ విమర్శించారు. ఇటీవలే మలేసియాలోని కౌలాలంపూర్ వేదికగా జరిగిన ఆసియాన్ సమ్మిట్?కు డొనాల్డ్ ట్రంప్‌తో ముఖాముఖి సంభాషణను తప్పించుకోవడానికి ప్రధాని మోదీ వెళ్లలేదని ఆరోపించారు. ఈ మేరకు ఎక్స్?లో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటనపై జైరాం రమేశ్ ట్వీట్ చేశారు. "ప్రధాని మోదీ దక్షిణాఫ్రికాలో జరగబోయే జీ20 శిఖరాగ్ర సమావేశానికి హాజరవుతున్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ శిఖరాగ్ర సమావేశాన్ని బహిష్కరించడంతో ప్రధాని మోదీ సేఫ్ అయ్యారు. కొన్ని రోజుల క్రితం ఇండియా-ఆసియాన్ శిఖరాగ్ర సమావేశం కోసం మోదీ కౌలాలంపూర్?కు వెళ్లలేదని మర్చిపోకండి. ఎందుకంటే ఆ సమ్మిట్?కు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హాజరయ్యారు. ట్రంప్ నుంచి తప్పించుకునేందుకు ఆసియాన్ సమ్మిట్?కు మోదీ హాజరుకాలేదు. దక్షిణాఫ్రికాలో జరగబోయే జీ20 థీమ్? సంఘీభావం, సమానత్వం, స్థిరత్వం. అయితే అమెరికా ఈ జీ20 సమావేశాన్ని వ్యతిరేకిస్తుందని యూఎస్ విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో చెప్పడం అసాధారణం. యాదృచ్ఛికంగా మే 10వ తేదీ సాయంత్రం 5.37 గంటలకు ఆపరేషన్ సిందూర్‌ను అకస్మాత్తుగా నిలిపివేస్తున్నట్లు ప్రపంచానికి తెలియజేసిన మొట్టమొదటి వ్యక్తి కూడా అదే మార్కో రూబియో."అని జైరాం రమేశ్ పోస్టులో పేర్కొన్నారు.

ఆ సమ్మిట్?లో మోదీ పాల్గొంటారా? : జైరాం రమేశ్

2026లో అమెరికా ఆతిథ్యం ఇవ్వనున్న తదుపరి జీ20 శిఖరాగ్ర సమావేశంలో ప్రధాని మోదీ పాల్గొంటారా? లేదా? అనేది ఆసక్తికరంగా మారిందని జైరాం రమేశ్ ఎద్దేవా చేశారు. "జీ20 అధ్యక్ష పదవి ఏటా రొటేషన్ అవుతుంది. 2023 నవంబరులో ఇండోనేసియా నుంచి భారత్ జీ20 పగ్గాలను స్వీకరించింది. 2024లో భారత్ బ్రెజిల్‌కు జీ20 పగ్గాలు అప్పగించింది. ఈ ఏడాది జీ20 పగ్గాలను అమెరికాకు దక్షిణాఫ్రికా అప్పగిస్తుంది. వచ్చే ఏడాది తదుపరి %+%20 శిఖరాగ్ర సమావేశం అమెరికాలో జరుగుతుంది. అప్పటికి బహుశా అమెరికాతో భారత్ వాణిజ్య ఒప్పందం పూర్తవుతుంది. అయితే గత ఏడు నెలల్లో తానే ఆపరేషన్ సిందూర్?ను నిలిపివేసినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 61సార్లు చెప్పారు. రాబోయే ఏడాదిలో ఆయన ఆ వాదనను ఎన్నిసార్లు పునరావృతం చేస్తారో ఊహించుకోండి. వచ్చే ఏడాది జీ20 సమావేశంలో పాల్గొని తన మంచి స్నేహితుడితో సంబంధాలను మోదీ మెరుగుపర్చుకుంటారా? లేదా కరచాలనాలకే మాత్రమే పరిమితమవుతారా? అని తెలుస్తుంది. అసలు జీ20 సమావేశానికి వెళ్తారో లేదో వెల్లడవుతుంది. కాలమే అన్నింటినీ నిర్ణయిస్తుంది" అని జైరాం రమేశ్ తెలిపారు.

### దక్షిణాఫ్రికాకు మోదీ

దక్షిణాఫ్రికా వేదికగా జరగనున్న జీ-20 దేశాల శిఖరాగ్ర సమావేశానికి హాజరు కావడానికి ప్రధాని మోదీ శుక్రవారం జోహన్నెస్ బర్గ్‌కు బయలుదేరారు. ఈ క్రమంలో ఆయన కీలక ప్రకటన చేశారు. ఆఫ్రికాలో జరుగుతున్న జీ20 సమ్మిట్?ను ప్రత్యేక శిఖరాగ్ర సమావేశంగా అభివర్ణించారు. అలాగే దక్షిణాఫ్రికాలోని ప్రవాస భారతీయులను కలిసేందుకు ఉత్సాహంగా ఉన్నానని అన్నారు. ప్రవాసులతో తన రాబోయే సంభాషణను వ్యక్తిగత ఆప్యాయత, సాంస్కృతిక అనుసంధాన క్షణంగా అభివర్ణించారు. "దక్షిణాఫ్రికాలోని జోహన్నెస్ బర్గ్‌లో జరిగే జీ20 శిఖరాగ్ర సమావేశానికి హాజరవుతాను. ఈ జీ20 సమ్మిట్ ఆఫ్రికాలో జరుగుతున్నందున ఇది చాలా ప్రత్యేకమైన శిఖరాగ్ర సమావేశం. అక్కడ ప్రపంచంలోని పలు అంశాలు, సమస్యల గురించి చర్చిస్తాం. శిఖరాగ్ర సమావేశంలో వివిధ ప్రపంచ నాయకులను కలుస్తాను. ఈ ఏడాది జీ20 థీమ్ సంఘీభావం, సమానత్వం, స్థిరత్వం. వసుధైవ కుటుంబం, ఒకే భూమి- ఒకే కుటుంబం- ఒకే భవిష్యత్తు అనే భారత్ దార్శనికతకు అనుగుణంగా నేను ఈ సమ్మిట్‌లో దేశం వాణిని వినిపించడానికి ప్రయత్నిస్తాను." అని మోదీ ప్రకటన విడుదల చేశారు.

### అమెరికా బాయ్ కాట్

దక్షిణాఫ్రికాలో జరిగే జీ20 సమ్మిట్?లో జరిగే అధికారిక చర్చల్లో అమెరికా పాల్గొనడం లేదని వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ తెలిపారు. దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రామఫోసా అమెరికా గురించి ప్రతికూలంగా మాట్లాడుతున్నారని, అలాంటి భాషను యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఆయన బృందం అభినందించదని అన్నారు. జీ20కి అమెరికా ఆతిథ్యమిస్తుందని గుర్తించడానికి మాత్రమే దక్షిణాఫ్రికాలో అమెరికా రాయబారి ఉన్నారని పేర్కొన్నారు. సౌతాఫ్రికా అధ్యక్షుడు చెబుతున్నట్లు, అధికారిక చర్చల్లో పాల్గొనడానికి కాదన్నారు. కాగా, ఈ జీ20 సదస్సుకు అమెరికా నుంచి ఎవరూ హాజరు కాబోరని ఇటీవల యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. దక్షిణాఫ్రికాలో మైనారిటీలైన శ్వేతజాతి రైతులను చూస్తున్న తీరుపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. అలాగే దక్షిణాఫ్రికాను జీ20 గ్రూప్ నుంచి తొలగించాలని కోరారు.

## దుబాయ్ ఎయిర్ షోలో కూలిన భారత యుద్ధ విమానం 'తేజస్

మొదటి పేజి తరువాయి

మంటలు చెలరేగి ఫైటర్ జెట్ పూర్తిగా దగ్ధమైంది. ఘటనాస్థలంలో భారీగా పొగలు అలుముకున్నాయి. తీవ్ర గాయాలతో పైలట్ ప్రాణాలు కోల్పోయారు. పైలట్ మృతిని భారత వైమానిక దళం ధ్రువీకరించింది. భారత వాయుసేనలో వినియోగిస్తున్న తేలికపాటి యుద్ధ విమానం తేజస్ భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 3 గంటల 40 నిమిషాల సమయంలో ప్రదర్శన చేస్తూ కూలిపోయింది. ఈ ప్రమాదంలో పైలట్ మృతి చెందారు. ఈ ఘటనపై భారత వైమానక దళం తీవ్ర విచారం వ్యక్తం చేసింది. పైలట్ కుటుంబానికి సానుభూతి ప్రకటించింది. ఈ ప్రమాదానికి గల కారణంపై విచారణకు ఆదేశిస్తున్నట్లు తెలిపింది. "దుబాయ్ ఎయిర్‌షోలో తేజస్ ఎయిర్‌క్రాఫ్ట్ ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో పైలట్‌కు తీవ్ర గాయాలై మృతిచెందడం దిగ్భ్రాంతికరం. మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాం. ఈ కష్ట సమయంలో పైలట్ కుటుంబానికి అండగా ఉంటాం. ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేపడుతాం."

భారత వాయుసేన



### ఆకాశాన్ని అలుముకున్న నల్లటి పొగ

ఫైటర్ జెట్ కూలిన నేపథ్యంలో విన్యాసాలు జరుగుతున్న దుబాయ్ వరల్డ్ సెంట్రల్?లోని అల్ మక్తూమ్ అంతర్జాతీయ విమానాశ్రయం వద్ద నల్లటి పొగ ఆకాశాన్ని అలుముకుంది. ఈ క్రమంలో ఒక్కసారిగా సైరన్లు మోగాయి. యుద్ధ విమానం ఒక్కసారిగా కూలి మంటలు చెలరేగిన దృశ్యాలు సోషల్? మీడియాలో వైరల్‌గా మారాయి. నెగెటివ్ జీ-ఫోర్స్ టర్న్ నుంచి పైలట్ యుద్ధవిమానాన్ని వెనక్కి మళ్లించే క్రమంలో ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం. ప్రపంచంలోనే అతిపెద్ద వైమానిక ప్రదర్శన అయిన దుబాయ్ ఎయిర్‌షోలో ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలకు చెందిన విమానయాన సంస్థలు ఈ ఎయిర్‌షోలో పాల్గొని సందడి చేస్తాయి.

### భారీగా తేజస్ విమానాల కొనుగోళ్లకు ఆర్డర్లు

తేజస్ యుద్ధ విమానం హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్-లో తయారైంది. ఇది పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన 4.5వ తరం ఫైటర్‌జెట్. భారత్ తయారు చేసిన తొలితరం యుద్ధ విమానం తేజస్ ఎంకే 1భారీగా తేజస్ విమానాల కొనుగోళ్లకు ఇప్పటికే వైమానిక దళం ఆర్డర్లు ఇచ్చింది. 350కి పైగా తేజస్ విమానాలను ఇండక్ట్ చేసుకునేందుకు సిద్ధమైంది. గత అక్టోబర్‌లో 2 విమానాలను వైమానికదళానికి అందించింది.

### తేజస్ ప్రమాదానికి గురవడం ఇది రెండోసారి

కాగా, ఈ యుద్ధ విమానాలు ప్రమాదానికి గురవడం ఇది రెండోసారి. అంతకుముందు ఈ ఏడాది మార్చిలో రాజస్థాన్‌లోని జైసల్మేర్‌లో తేజస్ ఫైటర్ జెట్ శిక్షణ సార్టీలో ఉండగా కూలిపోయింది. ఆ ఘటనలో పైలట్ సురక్షితంగా బయటపడ్డారు.

## ఇండస్ట్రీయల్ పాలసీపై కేటీఆర్ అవాస్తవాలు చెప్పారు..

హైదరాబాద్, నవంబరు21 తెలంగాణలో గత కేసీఆర్ ప్రభుత్వం ఆర్థిక ఆరాచకానికి పాల్పడిందని రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు ఆరోపణలు చేశారు. మాజీ మంత్రి కేటీఆర్ ఆలోచనలో ఇంకా మార్పు రావడం లేదని మండిపడ్డారు. ఇండస్ట్రీయల్ పాలసీపై కాంగ్రెస్ ప్రభుత్వం గురించి కేటీఆర్ అవాస్తవాలు చెప్పారని ఫైర్ అయ్యారు. ఇండస్ట్రీయల్ పాలసీపై కేటీఆర్ దుష్ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఇవాళ(శుక్రవారం) తెలంగాణ సచివాలయంలో మీడియాతో మాట్లాడారు మంత్రి శ్రీధర్ బాబు.



### బీఆర్ఎస్ హయాంలో జీవోలు..

లీజ్ భూములను ఫ్రీ హోల్డ్ చేయాలని గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో జీవోలు తెచ్చారని గుర్తుచేశారు. ఫ్రీ హోల్డ్ భూములకు ఇన్ఫాక్ట్ ఫీజు కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చే ప్రయత్నం చేస్తోందని స్పష్టం చేశారు. కేటీఆర్ చెప్పే 30శాతం భూమి విలువ కాదని... కేవలం కన్వర్శన్ ఫీజు మాత్రమేనని తేల్చిచెప్పారు. ఫ్రీ హోల్డ్‌కు... లీజు భూములకు సంబంధం లేకుండా కేటీఆర్ వ్యాఖ్యలు చేశారని దుయ్యబట్టారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో తెచ్చిన జీవోలను ఇప్పుడు అమలు చేస్తున్నామని వివరించారు. ఇండస్ట్రీయల్ పాలసీపై కేటీఆర్ వ్యాఖ్యలు అడ్డగోలుగా ఉన్నాయని మండిపడ్డారు. తమ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేతలు అవాస్తవాలని ప్రచారం చేయడమే పనిగా పెట్టుకున్నారని ఆగ్రహించారు. కన్వర్శన్‌కు... భూమికి లింక్ పెట్టి రాజకీయం చేస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు మంత్రి శ్రీధర్ బాబు.

### బెదిరింపులకు పాల్పడుతున్నారు..

'గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అనేక భూములు కన్వర్శన్ చేశారు. రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా బీఆర్ఎస్ నాయకులు బెదిరింపులకు పాల్పడుతున్నారు. పరిశ్రమలు కావాలి అనుకునే వాళ్లే దరఖాస్తు చేసుకోవచ్చు. కేటీఆర్ చెప్పిన పేర్ల కలిగిన వాళ్లు ప్రభుత్వంలో లేరని.. వారితో ఎంవోయూ చేసుకున్నట్లు నిరూపిస్తే మా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ఆధారాలు లేకుండా నిరాధారమైన ఆరోపణలు చేయొద్దు. జూబ్లీహిల్స్‌లో ఓడిపోయిన తర్వాత బీఆర్ఎస్ నేతలకు పగలే చుక్కలు కనిపిస్తున్నాయి. హైదరాబాద్‌ను గ్లోబల్ సిటీ అవ్వకుండా బీఆర్ఎస్ అడ్డుపడుతుంది. సొంత భూములు ఉన్న వాళ్లు కన్వర్శన్ చేసుకోవచ్చు. కేటీఆర్ గాలి మాటలు మానుకోవాలి. కన్వర్శన్ వల్ల రూ.4 వేల కోట్ల నుంచి రూ.5వేల కోట్లు వస్తుందని అంచనా వేస్తున్నాం' అని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

### కేటీఆర్ పొంతన లేకుండా మాట్లాడుతున్నారు..

'ఫ్రీ హోల్డ్, లీజ్ ల్యాండ్ మధ్య పొంతన లేకుండా కేటీఆర్ మాట్లాడారు. అర్థవంతమైన చర్చ మొదలు పెడితే సమాధానం చెప్పొచ్చు కానీ అవాస్తవాలు ప్రచారం చేయడంలో మీ తర్వాతే ఎవరైనా... ఇష్టారాజ్యంగా కేటీఆర్ మాట్లాడుతున్నారు. ప్రభుత్వ భూములకు సంబంధించి గత ప్రభుత్వం ఒక గ్రిడ్ పాలసీ తెచ్చింది. వారు అప్పుడు చేసిన పనులన్నీ బయటకు తీయాల్సి ఉంది. అప్పుడు కన్వర్షన్ ఫీజు తీసుకుని పాలసీ తెచ్చారు.. మరి ఇందులో ఎన్ని లక్షల కోట్ల మతలబు ఉందో కేటీఆర్ చెప్పాలి. ఆనాడు ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నా రాష్ట్ర గౌరవం గురించి ఆలోచించి భయాందోళనలు సృష్టించలేదు. రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా ఆదాయ వనరులకు గండి పెట్టాలని బీఆర్ఎస్ చూస్తోంది' అని మంత్రి శ్రీధర్ బాబు ధ్వజమెత్తారు.

### బీఆర్ఎస్‌కు పగలే చుక్కలు..

'పరిశ్రమలు కావాల్సిన వారు ఫీజు కట్టుకుంటారు. ఆధారాలు ఉంటే మాట్లాడండి. కేటీఆర్ చెప్పిన పేర్లు ఉన్న వారు ప్రభుత్వంలో లేరు. ఎవరితో ఒప్పందం చేసుకున్నామో ఆధారాలు బయట పెట్టండి.. మేం ఎలాంటి చర్యలు తీసుకుంటామో చూడండి. జూబ్లీహిల్స్‌లో ఓడిపోయినప్పటి నుంచి బీఆర్ఎస్‌కు పగలే చుక్కలు కనిపిస్తున్నాయి. అందుకే ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారు. మీరు చేస్తే ఏదైనా మంచిది. కానీ మా ప్రభుత్వ ఆలోచన.. పెట్టుబడులు రావాలి, ఉపాధి అవకాశాలు పెంచాలని ఆలోచన చేస్తున్నాం. మా ప్రభుత్వం హైదరాబాద్‌ని గ్లోబల్ సిటీ చేయాలని చేస్తున్న ఆలోచనలని అడ్డుకోవాలని బీఆర్ఎస్ నేతలు చూస్తున్నారు' అని మంత్రి శ్రీధర్ బాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా తూకంలో మోసాలు జరగకుండా చూస్తాము

స్వయంగా నేను రైతు బిడ్డను రైతుల కష్టాలు తెలిసిన వ్యక్తిని

కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అర్ధ సుధాకర్ రెడ్డి చొరవ మరువ లేనిది

మార్కెట్ కమిటీ డైరెక్టర్ పదవి ఇచ్చిన శాసనసభాపతికి ప్రత్యేక ధన్యవాదాలు

మార్కెట్ కమిటీ డైరెక్టర్ బక్క అర్చన యాదగిరి





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మార్కెట్ కమిటీ డైరెక్టర్ బక్క అర్చన యాదగిరి అన్నారు. శుక్రవారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బక్క అర్చన యాదగిరి మీడియాతో మాట్లాడుతూ, నా భర్త ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు బక్క యాదగిరి ప్రోత్సాహంతో రాజకీయాలలో చురుకుగా పాల్గొంటున్నానని అన్నారు.స్వయంగా నేను రైతు బిడ్డనని, రైతుల కష్టాలు తెలిసిన వ్యక్తినని, రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటానని అన్నారు. నేను 2014 నుండి కాంగ్రెస్ పార్టీలో చురుకుగా పాల్గొంటున్నానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అర్ధ సుధాకర్ రెడ్డి చొరవ మరువలేనిదని, నేను రాజకీయాలలో చురుకుగా ఉన్నందున అర్ధ సుధాకర్ రెడ్డి గుర్తించి నాకు కాంగ్రెస్ పార్టీ పట్టణ మహిళా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పదవి ఇవ్వాలని మహిళా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షురాలు పల్లవి శివానంద్ కు సిఫారసు చేశారని అన్నారు. పట్టణ మహిళా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఉంటూ వికారాబాద్ ఎమ్మెల్యే, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గెలుపు కోసం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని ప్రతి వార్డులో మహిళా మణులతో కలసి ప్రచారం నిర్వహించానని అన్నారు. నేను రాజకీయాలలో చురుకుగా ఉన్న విషయాన్ని గుర్తించి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అర్ధ సుధాకర్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ పదవి కోసం అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు సిఫారస్ చేశారని, వెంటనే అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నాకు మార్కెట్ కమిటీ డైరెక్టర్ పదవి ఇవ్వడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. నాకు మార్కెట్ కమిటీ డైరెక్టర్ పదవి ఇచ్చినందుకు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు ప్రత్యేక ధన్యవాదాలు అని అన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ చాపల శ్రీనివాస్ కు ధన్యవాదాలు శుభాకాంక్షలు అన్నారు. రైతులకు ఎలాంటి కష్టాలు ఎదురైన అండగా ఉంటానని అన్నారు. మార్కెట్ లో దళారుల వ్యవస్థను రూపుమాపడానికి కృషి చేస్తానని, తూకంలో మోసం జరగకుండా చూస్తానని అన్నారు.

# బెల్లం చాయ్ హోటల్ ను ప్రారంభించిన వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన బెల్లం చాయ్ హోటల్ ను శుక్రవారం వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు సంజీవులు, భాను ప్రసాద్ కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నిర్వాహకులు రమేష్ కుమార్ ని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పట్లోళ్ల హరి శంకర్, రంగరాజ్, ప్రవీణ్, వసంత్ కుమార్, అనిల్, కుషల్ కుమార్, బాలయ్య, పల్లె శ్రీనివాస్, మురళి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం జెండా ఆవిష్కరణ

ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు బోయిని సాంబయ్య ముదిరాజ్



**అక్షర విజేత ,గణపురం :** గణపురం మండల కేంద్రంలో ప్రపంచ మత్స్యకారులదినోత్సవం, తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గణపురం మండల కేంద్రంలో ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులుబోయినిసాంబయ్యముదిరాజ్ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో రాకముందు ఇచ్చిన బీసీ డీ నుండి బీసీఏకి వాగ్దానాన్ని నెరవేర్చాలన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ముదిరాజులకు అధిక సంఖ్యలో అవకాశాలుకల్పించాలనిప్రభుత్వం కల్పిస్తున్న పథకాలకు కృతజ్ఞతలు తెలిపారు.చేప పిల్లల పంపిణీ 100% సబ్సిడీ తో అందిస్తున్న సందర్భంగా ప్రజా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ 50% మాత్రమే చాప పిల్లల పంపిణీ జరిగిందని ఇంకా మొత్తం 100% పిల్లలు మత్స్యకారులకు అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ జిల్లా డైరెక్టర్ చాడ కృష్ణస్వామి, మత్స్యశాఖ గణపురం డైరెక్టర్ గూళ్ళ రాజకుమార్, ఆకుల తిరుపతి, బోళ్ల బాలకృష్ణ, సోషల్ మీడియా జిల్లా ఇన్చార్జ్ జోడు ప్రదీప్ ముదిరాజ్,,పల్లెబోయిన రవీందర్, బోళ్ళ గణేష్,జనగాం రమేష్,తేలు రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

# మానవసేవే మాధవ సేవా అని నమ్మి ఆచరించినవారు సత్యసాయిబాబా!కట్కం సుదర్శన్



**అక్షరవిజేత మామడ :** భగవాన్ సాయి బాబా జయంత్యుత్సవాల్లో భాగంగా మండలం లోని పొన్కల్ గ్రామ ఉన్నత పాఠశాల విద్యార్థుల మనోవికాసానికి, విద్యాభివృద్ధికి సంబంధించి వివిధ రకాల విలువైన పుస్తకాలను అందించడం జరిగింది.ఈసందర్భంగా సత్యసాయి సేవాసమితి సభ్యుడు కట్కం సుదర్శన్ విజేత న్యూస్ తో మాట్లాడుతూ... ప్రతీ ఏటా సత్యసాయి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా లోని అనాథ వృద్ధాశ్రమాలకు, బాలసదన్ వంటి కేంద్రాలలో నిత్యవసరాలకు ఉపయోగించే వస్తువులను, దుస్తులను అందివ్వడం జరుగుతుందని తెలిపారు.ఈసారి భగవాన్ సత్య సాయి జయంతి ఉత్సవాల్లో జిల్లా వ్యాప్తంగా సామాజిక సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈసందర్భం గా గ్రామస్తులు సుదర్శన్ ను అభినందించి సత్కరించారు. . ఈ కార్యక్రమంలో వీడీసీ చైర్మన్ ఉమేష్ రెడ్డి, క్యాషియర్ నిమ్మతోట గంగారెడ్డి సభ్యులు ముత్యం రెడ్డి రవి, నాయకులు మంగు లింగన్న, రెడ్డి నర్సారెడ్డి, నరేష్ రెడ్డి, భూమేశ్వర్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు యువకుల అరెస్టు




**అక్షరా విజేత బెల్లంపల్లి :** బెల్లంపల్లి పట్టణంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న టూ టౌన్ ఎస్సై కిరణ్, కానిస్టేబుల్ సాయి కిరణ్ వాహన తనిఖీల్లో అనుమానాస్పదంగా వచ్చిన రెడ్ పల్సర్ బైక్‌ను ఆపి పరిశీలించగా ఇద్దరు యువకుల వద్ద సుమారు 1030 గ్రాముల గంజాయి లభించింది. వెంటనే విషయం వన్ టౌన్ సిఐ శ్రీనివాస్‌కు తెలియజేయడంతో కేసు నమోదు చేసి ఇద్దరిని రిమాండ్‌కు తరలించారు. అరెస్టైన వారు ం బెల్లంపల్లి బస్తీకి చెందిన ఎస్.కె. కలీం (29), షంషీర్‌నగర్‌కు చెందిన పెట్టం రాజేష్ (22). కలీం గతంలో కూడా గంజాయి విక్రయిస్తూ పట్టుబడినట్లు పోలీసులు తెలిపారు. మహారాష్ట్రలోని బల్లార్షా ప్రాంతం నుంచి గంజాయి తెచ్చి బెల్లంపల్లి పరిసరాల్లో విక్రయిస్తున్నట్లు దర్యాప్తులో వెల్లడైంది. గంజాయి సాగు, నిల్వ, విక్రయం, కొనుగోలు, సేవనం వంటి వాటిలో పాల్గొన్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ప్రజల సహకారంతో గంజాయి రహిత సమాజాన్ని నిర్మిద్దామని సిఐ శ్రీనివాస్ పిలుపునిచ్చారు.

# పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు వరం లాంటిది

వెంకటాపూర్ తండాలో నూతన ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించిన స్పీకర్







**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు వరం లాంటిదని వికారాబాద్ ఎమ్మెల్యే, శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. శుక్రవారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని వెంకటాపూర్ తండాలో చాందిని భర్త మోహన్ ల నూతన ఇందిరమ్మ ఇల్లును అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరికి ఉండడానికి ఇల్లు అవసరమని, పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశారని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో పేద ప్రజల చిరకాల కోరిక తీరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అర్ధ సుధాకర్ రెడ్డి, ఆర్టిఏ మెంబర్ ఎర్రవల్లి జాఫర్, డిసిసి డైరెక్టర్ ఎన్ కిషన్ నాయక్, మున్సిపల్ మాజీ చైర్మన్ విశ్వనాథం సత్యనారాయణ, మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ చాపల శ్రీనివాస్ ముదిరాజ్, మాజీ జెడ్పిటిసి పట్లోళ్ల మహిపాల్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్ పరశురాం నాయక్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమేష్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు పోలీస్ అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలి

జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి






**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** ప్రజలకు పోలీస్ అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని జిల్లా ఎస్పీ కే నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా పోలీస్ ఉన్నతాధికారి కె. నారాయణ రెడ్డి, జిల్లా పోలీస్ కార్యాలయంలో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలోని అన్ని సబ్-డివిజన్ల పోలీస్ అధికారులు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు,ఇతర ముఖ్య అధికారులు పాల్గొన్నారు. సమావేశం ప్రారంభంలో, ఎస్పీ జిల్లాలో ఇప్పటివరకు నమోదైన కేసుల వివరాలు, దర్యాప్తు పురోగతి, వివిధ పోలీస్ స్టేషన్‌లలో పెండింగ్‌లో ఉన్న కేసుల స్థితి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.కేసుల పరిష్కారంలో జాప్యం జరగకుండా చూడాలని, త్వరితగతిన పూర్తి చేయాల్సిన కేసులను వెంటనే ముగించాలని ఆయన స్పష్టమైన సమాచారం ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా, సామాన్యులకు న్యాయం అందించడంలో ఆలస్యం జరగకూడదని, ప్రతి ఫిర్యాదుపై చట్టపరమైన విచారణ వేగంగా పూర్తి కావాలని ఎస్పీ తెలిపినారు. రాబోయే ఎన్నికల నేపథ్యంలో తమ తమ పోలీస్ స్టేషన్ల పరిధిలలో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ముందుగానే పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు. రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని, ముఖ్యంగా హైవేల ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలలో ట్రాఫిక్ నిబంధనలను కఠినంగా అమలు చేయాలని ఎస్పీ తెలిపారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల విషయంలో సున్నితంగా వ్యవహరించి, దర్యాప్తును వేగవంతం చేయాలని, వారికి తక్షణ న్యాయం అందేలా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు.అధికారులు అందరూ ప్రజలకు పోలీస్ సేవలు అందుబాటులో ఉండేలా, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో మరింత నమ్మకం పెరిగేలా పనిచేయాలని ఆయన కోరారు. ముఖ్యంగా, ప్రతి కేసు దర్యాప్తులో శిక్షా శాతం (కన్విక్షన్ రేటు) పెరిగే విధంగా పకడ్బందీగా ఇన్వెస్టిగేషన్ చేయాలని, ఆన్‌లైన్ మోసాలు (సైబర్ నేరాలు) నేరాలు జరగకుండా ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్పీ కె. నారాయణ రెడ్డి అధికారులకు స్పష్టం చేశారు. ఇట్టి కార్యక్రమం లో జిల్లా అదనపు ఎస్పీ బి రాములు నాయక్ , వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, పరిగి డీఎస్పీ శ్రీనివాస్, తాండూర్ డీఎస్పీ ఎన్. యాదయ్య, డి సి ఆర్ బి డీఎస్పీ జానయ్య జిల్లాలోని ఇన్స్పెక్టర్ లు, సర్కిల్ ఇన్స్పెక్టర్ లు, ఆర్ ఐ లు, ఎస్.ఐ లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

# రైతులకు మౌలిక వసతులను కల్పిస్తాం

కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అర్ధ సుధాకర్ రెడ్డి,డిసిసి డైరెక్టర్ నేనావత్ కిషన్ నాయక్, నేనావత్ పరశురాం నాయక్, నరేందర్ నాయక్ ల చొరవ మరువలేనిది

మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నియమించినందుకు శాసనసభాపతికి ప్రత్యేక ధన్యవాదాలు

ఎడ్ల, మేకల బజార్ ఏర్పాటుకు కృషి చేస్తా

స్వయంగా రైతును రైతుల సమస్యలు తెలిసిన వాడిని

మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేతావత్ రమేష్ నాయక్





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నియమించినందుకు శాసనసభాపతికి ప్రత్యేక ధన్యవాదాలు అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కేతావత్ రమేష్ నాయక్ అన్నారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేతావత్ రమేష్ నాయక్ మీడియాతో మాట్లాడుతూ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నియమించడంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అర్ధ సుధాకర్ రెడ్డి, డిసిసి డైరెక్టర్ ఎన్ కిషన్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పరుశురాం నాయక్, నరేందర్ నాయక్ ల ప్రత్యేక చొరవ ఉందని అన్నారు. వికారాబాద్ ఎమ్మెల్యే, శాసనసభాపతి గెలుపు కోసం కృషి చేశానని అన్నారు. నాకు ఓటు హక్కు వచ్చినప్పటి నుండి కాంగ్రెస్ పార్టీ లోనే కొనసాగుతున్నానని, స్వయంగా నేను రైతునని రైతు సమస్యలను తెలిసినా వ్యక్తినని, రైతులకు ఎలాంటి సమస్యలు వచ్చినా వెంటనే మార్కెట్ కమిటీ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే ప్రయత్నం చేస్తానని అన్నారు. ప్రస్తుతం ఎడ్ల, మేకల బజార్ స్థలం తక్కువగా ఉండడంతో రైతులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, స్పీకర్ సహకారంతో ఎడ్ల, మేకల బజారు ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు. రైతులందరితో సమన్వయంతో ఉండి రైతు సమస్యలు పరిష్కరిస్తానని, కక్ష సాధింపు చర్యలకు పాల్పడనని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. రైతులకు ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తానని అన్నారు. రైతులకు మార్కెట్ కమిటీ ఆవరణలో మౌలిక సదుపాయాలు అయిన త్రాగడానికి త్రాగునీరు, మరుగుదొడ్ల ఏర్పాటు, విశ్రాంతి గదుల ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు. తూకంలో మోసాలు జరగకుండా చూస్తానని, ధాన్యం అమ్మిన వెంటనే రైతుల అకౌంట్లో డబ్బులు జమ అయ్యే విధంగా చూస్తానని అన్నారు.

# వందేమాతర గీతం రచించి 150 సం" పూర్తయిన సందర్భంగా సామూహిక వందేమాతర గీతాలాపన...




**అక్షర విజేత ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో చీఫ్ :** శుక్రవారం రోజున భారతీయ జనతా పార్టీ బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు దార కళ్యాణి ఆధ్వర్యంలో మెయిన్ బజార్ వద్ద సామూహిక వందేమాతరం గీతాలాపన గేయం ఆలపించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల హేమాజీ, సామూహిక వందేమాతరం కార్యక్రమ జిల్లా సహ ఇంచార్జ్ పులగం తిరుపతి పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వందేమాతర గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశమంతట జరుగుతున్న సామూహిక వందేమాతరం గీతలాపన చేయడం జరిగింది. ఆనాడు బ్రిటిష్ వాళ్లని వెళ్లగొట్టడానికి ఈ వందేమాతర గీతం అందరిలో స్ఫూర్తినిచ్చింది. ధైర్యాన్ని నింపింది. ఈ సందర్భంగా బెల్లంపల్లి పట్టణంలోని ప్రముఖ వ్యాపారవేత్తలు పట్టణ ప్రజలు పాల్గొనడం సంతోషకరమని వారు అన్నారు. అలాగే నరేంద్ర మోడీ పరిపాలనలో దేశం సుభిక్షంగా ఉంది. మన దేశం ఆర్థికపరంగా ముందుకెళ్లాలంటే స్వదేశీ వస్తువులనే కొని మన జిడిపి ని పెంపొందించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు జిల్లా కార్యదర్శి రాచర్ల సంతోష్ జిల్లా అధికార ప్రతినిధి చిలుముల శ్రీకృష్ణదేవరాయలు జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి గోమాస కమల జిల్లా కౌన్సిల్ సభ్యులు శనిగారపు శ్రావణ్ మాజీ కౌన్సిలర్ రాజు లాల్ యాదవ్ సీనియర్ నాయకులు మద్దర్ల శ్రీనివాస్ కోయల్కర్ గోవర్ధన్ జిదుల రాములు పట్టణ ఉపాధ్యక్షులు సల్లం సుమలత పట్టణ కోశాధికారి సంతోష అగర్వాల్ షేక్ గౌస్ బాబా ఎర్రోజు శ్రీనివాస్ కోదాటి కళావతి గర్రెపల్లీ రాకేష్ గంపల చంద్ర మొగిలి మరియు వ్యాపారవేత్తలు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# కన్నులపండువగా రాచకొండ శ్రీనివాస్ స్వామి ఇరుముడి మహోత్సవం



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** సూర్యాపేట పబ్లిక్ క్లబ్ ఈసీ మెంబర్ రాచకొండ శ్రీనివాస్ స్వామి ఇరుముడి మహోత్సవం కన్నులపండువగా నిర్వహించారు. విద్యానగర్ లోని రామలింగేశ్వర స్వామి ఆలయం నందు శుక్రవారం ఉదయం ఆలయ ప్రధాన అర్చకులు సతీష్ శర్మ ఆధ్వర్యంలో రాచకొండ శ్రీనివాస్ స్వామి ఇరుముడి కార్యక్రమాన్ని భక్తుల సమక్షంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా కోశాధికారి చల్లా లక్ష్మీకాంత్, చల్లా లక్ష్మీప్రసాద్, బెలిదె శ్రీనివాస్, మిట్టపల్లి రమేష్, మంచాల శ్రీనివాస్ గుప్త,వంగవీటి రమేష్, యామా సంతోష్, తేరేటపల్లి సతీష్ జూలకంటి నాగరాజు, శ్రీరంగం రాము, సోమ సుమన్ తదితరులు పాల్గొన్నారు

# వ్యవసాయ కార్మికులకు కేంద్ర ప్రభుత్వం సమగ్ర శాసన చట్టం చేయాలి






కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ కార్మికులకు ఇస్తామన్న ఏడాదికి 12,000 వెంటనే అమలు చేయాలి.

వ్యవసాయ కార్మికులకు విద్య, వైద్యం ఉచితంగా అందించాలి.

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి. నాగయ్య డిమాండ్

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** సూర్యాపేట: సంపదను సృష్టిస్తూ దేశానికి అన్నం పెట్టే వ్యవసాయ కార్మికులకు కేంద్ర ప్రభుత్వం సమగ్ర శాసన చట్టం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి. నాగయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారంసూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా స్థాయి శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించి మాట్లాడుతూ రెక్కల కష్టం చేసి సంపదను సృష్టిస్తున్న వ్యవసాయ కార్మికుల జీవనం దుర్భరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు దాటిన వ్యవసాయ కార్మికులకుతినటానికి తిండి, ఉండటానికి ఇల్లు, కట్టుకోవటానికి బట్ట కరువైందన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం భూమిలేని వ్యవసాయ కార్మికులకు ఏడాదికి 12000 ఇస్తామని వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చి 23 నెలలు అవుతున్న ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేయలేదని ఆరోపించారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాల్సిన ప్రభుత్వం కేవలం కాంగ్రెస్ కార్యకర్తలకే ఇండ్లు మంజూరు చేయటం సిగ్గుచేటు అన్నారు. వ్యవసాయ కార్మికులకు ఉచితంగా విద్య, వైద్యం అందించాలన్నారు. వ్యవసాయ కార్మికులు సంపాదించే సంపాదనలో 90 శాతం విద్య, వైద్యానికి ఖర్చు చేస్తున్నారని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సౌకర్యాలు మెరుగుపరచాలన్నారు. 50 సంవత్సరాలు నిండిన వ్యవసాయ కార్మికులకు నెలకు 7500 పింఛన్ మంజూరు చేయాలన్నారు. వ్యవసాయ రంగంలో యాంత్రికరణ వచ్చిన వ్యవసాయతర కార్మికుల సంఖ్య రోజురోజుకు పెరుగుతున్నందున వారికి ఉపాధి కల్పించాలన్నారు. అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రోజురోజుకు చట్టాన్ని నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు. పెండింగ్ లో ఉన్న ఉపాధి కూలీల వేతనాలు వెంటనే విడుదల చేయాలన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ లకు పెండింగ్లో ఉన్న వేతనాలు విడుదల చేయాలని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా సిబ్బంది వేతనాలు పెంచాలన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వ్యవసాయ కార్మికులకు వేతనాలు పెంచాలన్నారు. అధిక ధరలను నియంత్రించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా వైఫల్యం చెందాయి అన్నారు. అసైన్మెంట్ భూములను సాగు చేసుకుంటున్న పేదలకు వెంటనే పట్టాలు ఇవ్వాలన్నారు. పేదల ఆధీనంలో ఉన్న ఇండ్ల స్థలాలకు పట్టా హక్కులుకల్పించి వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు. శిక్షణ తరగతుల ప్రారంభానికి ముందు వ్యవసాయ కార్మిక సంఘం జెండాను సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు ఆవిష్కరించారు. అనంతరం వ్యవసాయ కార్మిక ఉద్యమ నాయకులు పుచ్చలపల్లి సుందరయ్య, మల్లు వెంకట నరసింహారెడ్డి, వర్ధిల్లి బుచ్చి రాములు చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు ప్రిన్సిపల్ గా వ్యవహరించిన ఈ శిక్షణ తరగతుల్లో జిల్లా ఆఫీస్ బేరర్స్ సోమపంగా జానయ్య, నల్ల మేకల అంజయ్య, జంపాల స్వరాజ్యం, వెంకటేశ్వర్లు గుంజ వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు ఆరే రామకృష్ణారెడ్డి, అంజపల్లి లక్ష్మయ్య, బచ్చల కూర రామ్ చరణ్, వనం సోమయ్య, ఉయ్యాల పారిజాత, ఎడమ పద్మ, మేకల ఉపేందర్, బచ్చల కూర రామదాసు, కొల్లూరి బాబు, పులసరి వెంకట ముత్యం, చర్లపల్లి మల్లయ్య, కల్లేపల్లి భాస్కర్, గాజుల జానయ్య, సిగ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి చేస్తా

రైతులకు అవసరమయ్యే మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తా

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బిల్లపాటి రాజశేఖర్ రెడ్డి, ఆర్టిఏ మెంబర్ జాఫర్ ప్రత్యేక చొరవ మరువ లేనిది

మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నియమించినందుకు శాసన సభాపతికి ప్రత్యేక ధన్యవాదాలు

మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుదగళ్ల భీమయ్య




**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి చేస్తానని మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుదగళ్ల భీమయ్య అన్నారు.వికారాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నియమించినందుకు శాసన సభాపతికి ప్రత్యేక ధన్యవాదాలు అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సుదగళ్ళ భీమయ్య అన్నారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుదగళ్ల భీమయ్య మీడియాతో మాట్లాడుతూ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నియమించడంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బిల్లపాటి రాజశేఖర్ రెడ్డి, ఆర్ టి ఏ మెంబర్ ఎర్రవల్లి జాఫర్ లది ప్రత్యేక చొరవ ఉందని అన్నారు.మాది రాజకీయ వారసత్వం ఉన్న కుటుంబం అని, మా అమ్మ శివమ్మ ఎంపీటీసీగా ఉండి గ్రామ ప్రజలకు సేవలు అందించిందని అన్నారు.14 సంవత్సరాలనుండి కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతున్నానని స్పష్టం చేశారు. స్వయంగా నేను రైతునని రైతు సమస్యలను తెలిసినా వ్యక్తినని, రైతులకు ఎలాంటి సమస్యలు వచ్చినా వెంటనే మార్కెట్ కమిటీ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే ప్రయత్నం చేస్తానని అన్నారు. రైతులందరితో సమన్వయంతో ఉండి రైతు సమస్యలు పరిష్కరిస్తానని, కక్ష సాధింపు చర్యలకు పాల్పడనని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. రైతులకు ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తానని అన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు కృషి చేస్తానని, సబ్సిడీలు అందేలా చూస్తానని అన్నారు. రైతుల పంటలు పాడైతే నష్టపరిహారం ఇప్పించేందుకు కృషి చేస్తానని, వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి పాటు పడతానని, దళారీ వ్యవస్థను రూపుమాపేందుకు కృషి చేస్తానని అన్నారు. రైతులు పంట మార్పిడి చేయాలని, దళారులను ఆశ్రయించి మోసపోవద్దని, రైతులకు అవగాహన కల్పించి ప్రభుత్వం నిర్దేశించిన దగ్గర ధాన్యం అమ్మే విధంగా చూస్తానని అన్నారు. రైతులకు మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తానని అన్నారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నియమించినందుకు సంతోషంగా ఉందని, నాకు మార్కెట్ కమిటీ డైరెక్టర్ పదవి ఇప్పించేందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు అని అన్నారు.

# వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

జిల్లా అడిషనల్ కలెక్టరు కు వినతి పత్రం ఇచ్చిన టీడబ్ల్యూజేఎఫ్ నేతలు

ఇండ్లు, ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, అక్రిడియేషన్ కార్డులు వెంటనే ఇవ్వాలి

జర్నలిస్టులపై దాడుల నియంత్రణకై జిల్లా స్థాయి కమిటీని నియమించాలి



**అక్షర విజేత: హనుమకొండ :** వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్, హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు టి .వి. రాజు గౌడ్, అంతడపుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. టి టి బ్ల్యూ జె ఎఫ్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు శుక్రవారం రోజున హనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి కి టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం ప్రజా సమస్యలను వెలికి తీసి ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చే వర్కింగ్ జర్నలిస్టులు వృత్తిలో అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చాలా మంది జర్నలిస్టులు దాదాపు దారిద్ర్యరేఖకు దిగువన ఉండి ఈ వృత్తిని కొనసాగిస్తున్నారని అన్నారు. ప్రజా సమస్యలు, ప్రభుత్వ పథకాలు, వివిధ అభివృద్ధి పనులను కథనాల రూపంలో ప్రజల్లోకి తీసుకెళ్తూ జర్నలిస్టులు తమ వృత్తి ధర్మాన్ని నెరవేరుస్తున్నారని గుర్తుచేశారు. ఈ క్రమంలో తమ సమస్యలు, హక్కులను ప్రభుత్వ దృష్టికి, ముఖ్యంగా జిల్లా కలెక్టర్ స్థాయిలో పరిష్కరించాలని కోరారు. జిల్లాలో గత 20 ఏళ్ళు గా జర్నలిస్టులకు నివేషణ స్థలాలు ఇవ్వలేదని కేవలం రెండు జర్నలిస్టు సొసైటీలకు ప్రభుత్వం భూమి కేటాయించిందని అది కూడా అన్యాక్రాంతం అవుతుందని దాన్ని కాపాడాలని కలెక్టర్ ను కోరారు. అలాగే గత 20 ఏళ్లుగా ఏ సొసైటీలో లేని జర్నలిస్టులకు కూడా నివేశన స్థలాలు అందజేయాలని, ఈ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలైనా ఇంతవరకు వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వకపోవడం శోచనీయమని ఇప్పటికైనా అర్హులైన జర్నలిస్టులందరికి ఇళ్లు, ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని జర్నలిస్టులపై దాడుల నియంత్రణకై జిల్లా స్థాయి కమిటీని నియమించి జర్నలిస్టులపై దాడులకు పాల్పడుతున్న వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు దామర రాజేందర్, కోశాధికారి ఈసంపెల్లి రమేష్, సంయుక్త కార్యదర్శి ఈర్ల తిలక్, పశ్చిమ నియోజకవర్గం అధ్యక్షులు గిరెడ్డి అనిల్ రెడ్డి, కార్యదర్శి దామెర వెంకటేష్, సంపత్ రెడ్డి, అంకేశ్వరపు రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వినోద్ క్యాంపు గేటుకు వినతిపత్రం ఇచ్చిన ఏమాజి ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ ఎదుట రోడ్డు బాధితులతో ధర్నా



హైదరాబాద్ కే పరిమితమైన వినోద్

ప్రజలకు అందుబాటులో లేని ఎమ్మెల్యే

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి విమర్శ



**అక్షర విజేత బెల్లంపల్లి :** బెల్లంపల్లి పట్టణంలోనీ శిశుమందిర్ రోడ్డు విస్తరణలో ఇండ్లు, వ్యాపారాలు కోల్పోతున్న బాధితులకు న్యాయం చేయాలని, బాధితులకు నష్ట పరిహారం చెల్లించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి డిమాండ్ చేశారు. ఈ రోజు స్థానిక ఎంఎల్ఏ గడ్డం వినోద్ క్యాంపు కార్యాలయం ముందు, మున్సిపల్ కార్యాలయం ముందు బాధితులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఎమ్మెల్యే గడ్డం వినోద్ కు వినతిపత్రం ఇవ్వడానికి వెళ్లిన ఆందోళన కారులకు ఎమ్మెల్యే లేకపోవడంతో ఆయన క్యాంపు కార్యాలయం గేట్ కు వినతిపత్రం తాడుతో కట్టి వెనుదిరిగారు. అంతకుముందు మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్, టి. పి. ఓ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ జడ్పీటిసి సభ్యులు కొయ్యల ఏమాజి మాట్లాడుతూ రోడ్డు వెడల్పు పేరుతో పేదలను రోడ్డున పడేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. శిశుమందిర్ రోడ్డు అవసరానికి మించి 60 ఫీట్లు వెడల్పు చేస్తామని భయభ్రాంతులకు గురి చేస్తూ ప్రోక్లైన్లతో ఇండ్లను కూల్చి ఆస్తులను ధ్వంసం చేయడం తగదని అన్నారు. ప్రభుత్వ ప్రతిపాదన ప్రకారం 60 ఫీట్ల నుండి 40 ఫీట్లకు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఆస్తులు పోతున్న వారికి నష్ట పరిహారం చెల్లించాలని అన్నారు. చిరు వ్యాపారుల కు ఉపాధి అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఇండ్లు పూర్తిగా పోతున్న వారికి డబుల్ బెడ్రూమ్ ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి సంతోష్ కుమార్, సీనియర్ నాయకులు పులగం తిరుపతి, గోవర్ధన్, జిల్లా కౌన్సిల్ సభ్యులు శ్రవణ్ కుమార్, ఎస్సీ మోరచ జిల్లా కార్యదర్శి కల్లేపల్లి నవీన్ కుమార్, వ్యాపారులు శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు రామ్మోహన్, గౌస్, బేని గోపాల్, సంతోష్, వ్యాపారులు, బాధితులు, మహిళలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణంతో పేద ప్రజల కల సహకారం

10మందికి ప్రొసీడింగ్ ఆర్డర్లు

6 గురు చేపట్టిన ఇండ్ల నిర్మాణం, ఇద్దరు రూఫ్ లెవెల్, ఒక్కరు ఫ్లింత్ బీముల నిర్మాణం పూర్తి, ముగ్గురు బేస్మెంట్ నిర్మాణాలు

గోధంగూడ కార్యదర్శి పగిడాల స్వాతి



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగం పుంజుకున్నాయని గోధంగూడ గ్రామ పంచాయతీ కార్యదర్శి పగిడాల స్వాతి అన్నారు. పదిమంది లబ్ధిదారులకు ప్రొసీడింగ్ ఆర్డర్లు వచ్చినవని స్పష్టం చేశారు. శుక్రవారం గోధంగూడ కార్యదర్శి అక్షర విజేత వికారాబాద్ ప్రతినిధితో మాట్లాడారు. పదిమంది లబ్ధిదారులలో ఆరుగురు మాత్రమే ఇండ్ల నిర్మాణాలు చేపట్టారని చెప్పారు. ఇద్దరూ రూఫ్ లెవెల్ నిర్మాణం పూర్తి చేశారని తెలిపారు. ఒక్కరు ఫ్లింత్ భీముల నిర్మాణం పూర్తయిందని అన్నారు. ముగ్గురు లబ్ధిదారులు బేస్మెంట్ నిర్మాణాలు కొనసాగిస్తున్నారని స్పష్టం చేశారు. కోటపల్లి జ్యోతి భర్త రాఘవేందర్ ప్రభుత్వం నిర్దేశించిన 60 గజాల కంటే ఎక్కువగా 130 గజాల కొలతలతో ఇంటి నిర్మాణం చేపట్టడం వలన తిరస్కరింపబడినదని ఆమె తెలిపారు. మిగిలిన నలుగురు లబ్ధిదారులు ఇందిరమ్మ ఇంటి నిర్మాణం చేసుకొనుటకు ఆసక్తి చూపడం లేదని స్పష్టం చేశారు. ఏనుగు వైశాలి భర్త రాఘవేందర్ రెడ్డి, జంగని పల్లవి భర్త శ్రీనివాస్ లకు ఫ్లింత్ బీముల నిర్మాణం పూర్తి అయినందున వారికి లక్ష రూపాయల చొప్పున బిల్లు వచ్చింది అన్నారు. గోధంగూడ గ్రామం మొత్తం ఆస్తి పన్ను 1,11,767 రూపాయలు వసూలు చేయవలసి ఉన్నది అన్నారు. ఇప్పటివరకు 14300 ఆస్తి పన్నును వసూలు చేశామని స్పష్టం చేశారు. పేట అమృత భర్త వెంకట్ రాములు ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని పరిశీలించి తగు సూచనలు సలహాలు ఇచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్షేత్రపాలకుడు కొండెల్లి నర్సింలు, గ్రామ కార్మికుడు బసిరెడ్డిపల్లి సుభాని ఉన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన మల్లి బాబు యాదవ్, పుచ్చకాయల వీరభద్రం




**అక్షర విజేత కామేపల్లి :-** మండలం లోని గోవింద్రాల గ్రామానికి చెందిన తాజా మాజీ ఎంపీటీసీ బొడ్డు సునీత లక్ష్మీనారాయణ అత్తయ్య బొడ్డు సక్కుబాయిపండితాపురం కాంగ్రెస్ నాయకులు ధరావత్ లాకు సతీమణి ధరావత్ మీరి లు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో మరణించడంతో శుక్రవారం నాడు జరిగిన దశదినకర్మ కార్యక్రమాలలో మాజీ జెడ్పిటిసి మేకల మల్లిబాబు యాదవ్, కామేపల్లి పిఎసిఎస్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం పాల్గొని వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. , కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న కొంతమంది పార్టీ కార్యకర్తలుతో మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ ఎంత తొందరగా ఇండ్లు నిర్మించుకుంటే ఇండ్ల బిల్లులు అంత త్వరగా మంజూరు అవుతాయని,ఎవరికి డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదని,రాబోయే గ్రామ పంచాయతీల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతోని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫతే మహమ్మద్, బానోతు నరసింహ నాయక్, నల్లమోతు మల్లికార్జున్ తోటకూరి శివయ్య నల్లమోతు రవి బొడ్డు లక్ష్మీనారాయణ, శీలం పుల్లయ్య గబ్రు నాయక్, కేలోత్ భాస్కర్ పుచ్చకాయల సత్యనారాయణ భూక్య నాగేంద్రబాబు, పాటిబండ్ల ప్రసాదు, జక్కంపూడి వెంకటేశ్వర్లు, దారావతలాలు, లాకు ప్రేమ్ కుమార్ భూక్య రవి, సోమన బోయిన మల్లికార్జున్, బాదావత్ నాగరాజు, బానోత్ మంగీలాల్, బానోత్ రాము, నాగేశ్వరరావు మరియు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి పరకాల ఎమ్మెల్యే రేవూరి..!






**అక్షర విజేత: హణమకొంద/పరకాల :** శుక్రవారం పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు...పరకాల పట్టణం, పరకాల %డ% నడికూడా మండలాలకు చెందిన 55 మంది లబ్ధిదారులకు 55 లక్షల 64వేల 80రూ విలువగల కళ్యాణ లక్ష్మి %డ% షాది ముబారక్ చెక్కులు మరియు 27 మంది లబ్ధిదారులకు 6 లక్షల 78500రూ విలువగల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...పేద ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం నిలుస్తుంది అని,కళ్యాణ లక్ష్మి %డ% షాదీ ముబారక్ పథకం పేదింటి ఆడబిడ్డల పెళ్ళికి వరంగా మారిందన్నారు.పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని తెలిపారు. కళ్యాణ లక్ష్మి %డ% షాదీ ముబారక్ పథకంతో రాష్ట్రంలోని ఎంతోమంది నిరుపేద కుటుంబాలకు ఆడపిల్లల పెళ్లి భారం తగ్గిందని పేర్కొన్నారు.గత ప్రభుత్వా నిర్లక్ష్యం వైఖరి వల్ల కళ్యాణ లక్ష్మి చెక్కులు ఆలస్యం అయ్యాయని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో సకాలంలో లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను అందేలా కృషి చేస్తామని తెలిపారు.పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని, ఇది ప్రజల ప్రభుత్వం అని అన్నారు.పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు.నిరుపేదలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తుందని అన్నారు.ఇచ్చిన మాట ప్రకారం మహిళలకు ఉచిత బస్ సౌకర్యం,200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 కే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇండ్లు,ఏకకాలంలో రైతు రుణమాఫీ, పేద ప్రజలకు ఇంద్రమ్మ ఆత్మీయ భరోసా, సన్న వడ్లకు రూ 500 బోనస్, ఇందిరమ్మ ఇల్లు, ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని అంచలంచలుగా అమలు చేస్తున్నామని తెలిపారు.

# జనవిజ్ఞాన వేదిక చెకుముకి సైన్స్ సంబరాలు మండల స్థాయి టాలెంట్ టెస్ట్








**అక్షర విజేత, గణపురం :** గణపురం మండల కేంద్రంలో మూఢనమ్మకాలు నిర్మూలించాలి శాస్త్రీయ పరిజ్ఞానాన్ని పెంపొందించాలి అనే ముఖ్య నినాదంతో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి మండల స్థాయి టాలెంట్ టెస్ట్ 2025 ను పీఎం శ్రీ ఆదర్శ పాఠశాల కళాశాలలో నిర్వహించడం జరిగింది. మొత్తం మూడు విభాగాల్లో పరీక్ష నిర్వహించగా రెసిడెన్షియల్ విభాగంలో మోడల్ స్కూల్ ప్రథమ,మహాత్మా జ్యోతిబాపూలే పాఠశాల ద్వితీయ, జిల్లాపరిషత్ విభాగంలో జెడ్ పి హెచ్ ఎస్ చెల్పూర్ ప్రథమ, జెడ్ పి హెచ్ ఎస్ మైలారం ద్వితీయ, ప్రైవేట్ విభాగం లో డి ఏ వి స్కూల్ చెల్పూర్ ప్రథమ,నేతాజీ స్కూల్ బస్వరాజపల్లి ద్వితీయ స్థానంలో నిలవడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పీఎం శ్రీ మోడల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిరుపతి ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ మూఢ నమ్మకాలను విడనాడాలని, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకుని భవిష్యత్తు ను స్పష్టమైన లక్ష్యం తో నిర్దేశించుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో జన విజ్ఞాన వేదిక మండల కన్వీనర్ బోడ నర్సింగ్,చెకుముకి మండల కన్వీనర్ శివశంకర్,వాలంటీర్లు పున్నాంచందర్,శ్రీనివాస్,రామ్,వేణు ,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికెట్లను ప్రదానం చేయడం జరిగింది. ఈ మండల స్థాయిలో గెలుపొందిన విజేతలు 28 నవంబర్ 2025 భూపాలపల్లి లో జరిగే జిల్లా స్థాయి పోటీలో పాల్గొంటారని తెలిపారు.

# ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం

### ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్







**అక్షర విజేత, గణపురం :** ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని అన్ని గ్రామాల నుండిమత్స్య కార్మికులు వచ్చి ఈ కార్యక్రమాన్ని పాల్గొని విజయవంతం చేయడం జరిగిందని ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం ప్రభుత్వం అధికారికంగా చేయాలని, ప్రతి జిల్లా కేంద్రంలో ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయాలని, ప్రతి మండలానికి చాపల మార్కెట్ స్థలం కేటాయించి వసతులు కల్పించాలని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ముదిరాజ్ యువకుడికి సభ్యత్వం ఇవ్వాలని, ప్రతి సభ్యుడికి ద్విచక్ర వాహనాలు ఆటోలు చాపల విక్రయానికి 90% శాతం సబ్సిడీ తో ఇవ్వాలని సున్నా శాతం వడ్డీకి ఒక సభ్యుడికి 5 లక్షల రూపాయలు వారి జీవనోపాధికి కల్పించాలని,ప్రమాదవశత్తు మరణించిన సభ్యుడికి 10 లక్షల రూపాయలు భీమా అందించాలని, ఉచిత చేప పిల్లల బదులు మత్స్య సహకార సంఘాల అకౌంట్లో నేరుగా డబ్బులు ఇస్తే వారు నాణ్యమైన చేప పిల్లలుతెచ్చి సరైన సమయలో చెరువులలో, కుంటలలో చేప పిల్లలను పోసుకుంటారని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల అధ్యక్షులు, నాయకులు జోరుక సదయ్య, భూపాలపల్లి ముదిరాజ్ పరస్పర సంఘం అధ్యక్షులు కొలిపాక మల్లయ్య, వెంగళ అంజన్న, వేముల రాజమౌళి, మారబోయిన ధనుంజయ్, చాడ క్రిష్ణ స్వామి, తదితర ముదిరాజ్ నాయకులు పాల్గొనడం జరిగింది.

# సాంఘిక సంక్షేమ గురుకులాల సమన్వయ అధికారి(డి సి ఓ)గా చావా జ్యోతి

### జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన డిసిఓ



**అక్షర విజేత ఖమ్మం:** ఖమ్మం జిల్లా సాంఘిక సంక్షేమ గురుకులాల సమన్వయ అధికారి డి సి ఓ గా ఎర్రుపాలెం సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల ప్రిన్సిపల్ చావా జ్యోతిని సంస్థ కార్యదర్శి కృష్ణ ఆదిత్య ఐఏఎస్ నియమించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ని నూతన డిసిఓ చావా జ్యోతి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలోని 14 గురుకులాల్లో గల ఖాళీల వివరాలను, విద్యాసంబంధ కార్యక్రమాల గురించి వివరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కామన్ మెనూ పై రాజీపడకుండా ప్రిన్సిపల్స్ పనిచేసేలా పర్యవేక్షించాలని సూచించారు . అదేవిధంగా నాణ్యమైన విద్య పేద పిల్లలకు అందించేలా పర్యవేక్షించాలా ప్రత్యేక ప్రణాళికను ఏర్పాటు చేసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించినట్లు డిసిఓ డిస్టిక్ కో ఆర్డినేటర్ చావా జ్యోతి తెలిపారు.

# స్థానికుల సంక్షేమం, భద్రత కోసం పోలీసులు ఎల్లప్పుడూ ముందుంటారు

### మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్





**అక్షర విజేత బెల్లంపల్లి :** బెల్లంపల్లి రూరల్ పోలీస్ ఆధ్వర్యంలో మారుమూల అటవీ ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజన వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. నెన్నెల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఖర్జీ గ్రామంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అమెరికాలో ఉన్న గుడిమల్ల మమత సహకారంతో మొత్తం 150 రగ్గు దుప్పట్లు అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్, బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ దుప్పట్లు పంపిణీ చేశారు. డీసీపీ మాట్లాడుతూ, చలి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో గిరిజన వృద్ధులకు రక్షణ కల్పించేందుకు పోలీసులు స్వయంగా గ్రామాలకు చేరుకుంటున్నట్లు పేర్కొన్నారు. స్థానిక ప్రజల సంక్షేమం, భద్రత కోసం పోలీసులు ఎల్లప్పుడూ ముందుంటారని, ఇటువంటి సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో మరింతగా విస్తరించనున్నట్లు తెలిపారు. ప్రజల అండతో పోలీసు వ్యవస్థ మరింత బలపడుతుందని డీసీపీ అభిప్రాయపడ్డారు. దుప్పట్లు డొనేట్ చేసిన అమెరికాకు చెందిన గుడిమల్ల మమతకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బెల్లంపల్లి రూరల్ సీఐ సిహెచ్. హనోక్, నెన్నెల్ ఎస్ఐ ప్రసాద్, నెన్నెల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు విస్తరణ పనులను త్వరలో పూర్తి చేస్తాం









### బస్సు ప్రమాదంలో గాయపడిన వారికి నష్టపరిహారాన్ని అందించిన శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు రోడ్డు విస్తరణ పనులను వేగవంతంగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు.శుక్రవారం దారూర్ మండలంలో చేవెళ్ల సమీపాన జరిగిన బస్సు ప్రమాదంలో క్షతగాత్రులైన కేరెల్లి గ్రామానికి చెందిన బేగరి జయసుధ, కొండాపూర్ కుర్దుకు చెందిన యశ్వంత్ రెడ్డి, దారూర్ కు చెందిన బేగరీ నాగలక్ష్మి, చెంగోల్ నందిని లకు సభాపతి స్వయాన వారి ఇళ్ల వద్దకు వెళ్లి 2 లక్షల రూపాయల చొప్పున నష్టపరిహారాన్ని అందజేసి మనోధైర్యంగా ఉండాలని సూచించారు.అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో సభాపతి గడ్డ ప్రసాద్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభాపతి మాట్లాడుతూ, పండుగలకు, మన ఇళ్ళలో జరిగే శుభ కార్యక్రమాలకు ఇంటి ఆడబిడ్డకు చీర పెట్టడం మన ఆచారమన్నారు. రాష్ట్ర మహిళలందరికి అన్నగా మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీకు ఇందిరమ్మ చీరలను పెడుతున్నారని ఆయన తెలిపారు. గత ప్రభుత్వంలో బతుకమ్మ పేరుతో నాసిరకం చీరలు ఇచ్చారని, ఇంటి ఆడబిడ్డకు ఇచ్చే చీరలలో కూడా కక్కుర్తితో అవకతవకలకు పాల్పడి పనికిరాని చీరలను ఇచ్చారని కానీ మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం అలా కాకుండా కట్టుకునేవి, మంచి నాణ్యమైన చీరలనే ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటేనే పేదల రాజ్యమని, ప్రధానమంత్రిగా ఇందిరమ్మ పేదల కోసం సంక్షేమ పథకాలను అమలు చేయడం జరిగిందని, ఇందిరమ్మను ఆదర్శంగా తీసుకొని ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో మహిళల కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నారని ఆయన తెలిపారు. సమాజంలో సగ భాగంగా ఉన్న మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితే కుటుంబాలతో పాటుగా, రాష్ట్రం, దేశం కూడా అభివృద్ధి చెందుతుందని ఆయన పేర్కొన్నారు.మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, పేదలకు 200 యూనిట్ల వరకు విద్యుత్తు ఉచితంగా అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లను కూడా మహిళల పేరు మీదనే మంజూరు చేస్తున్నామని, రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలన్నదే ప్రభుత్వం లక్ష్యమని అందుకే అనేక పథకాలు మహిళలకు అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు.మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు, ఆర్టీసీ సంస్థకు అద్దె బస్సులు ఇప్పించడం, పెట్రోల్ పంపుల నిర్వాహణ, ధాన్యం కొనుగోలు, రైస్ మిల్లుల ఏర్పాటు వంటి అనేక వ్యాపారాలను ఏర్పాటు చేయిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఇందిరా శక్తి క్యాంటీన్ల ఏర్పాటు, పాఠశాలలకు ఏకరూప దుస్తులు కుట్టడం వంటివి మహిళలకు ఇవ్వడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.కోటీ మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని ఉద్దేశంతో సంవత్సరానికి 20 వేల కోట్ల రూపాయలు మహిళలకు వడ్డీ లేకుండా రుణాలను అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. స్వర్గీయ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి కన్న కలలను రేవంత్ రెడ్డి నిజం చేస్తున్నారని సభాపతి పేర్కొన్నారు.మహిళలు చిన్న చిన్న వ్యాపారాలు చేసి ఆర్థికంగా ఎదగడంతో పాటుగా పది మందికి ఉపాధి కల్పించాలని ఆయన ఆకాంక్షించారు.మహిళా సంఘాల్లో ఉన్న సభ్యులు ప్రమాదవశాత్తు మరణిస్తే 10 లక్షల రూపాయల భీమా అందుతుందని అదే మహిళ సభ్యులు సాధారణంగా మరణిస్తే 2 లక్షల రూపాయల వరకు ఉన్న లోన్ బీమా మాఫీ అమలు అవుతుందని ఆయన అన్నారు.మహిళా స్వయం సహాయక సంఘాలకు రుణమాఫీలో భాగంగా వికారాబాద్ జిల్లాలో మొత్తం 32.70 కోట్లు రుణమాఫీ చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. వికారాబాద్ నియోజకవర్గానికి చెందిన 2987 సంఘాల లోని 30 వేల మంది మహిళా సభ్యులకు 9 కోట్ల 12 లక్షల రూపాయల వడ్డీ రుణమాఫీ జరిగిందని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంచి మనసుతో అర్హులైన వారందరికి తెల్ల రేషన్ కార్డులు ఇస్తున్నారని, అందరూ కడుపు నిండా తృప్తిగా అన్నం తినాలని సన్న బియ్యాన్ని ఇస్తున్నారని ఆయన తెలిపారు. పేదలకు మంచి చేయాలంటే పదవులే కాదు మంచి మనసు కూడా ఉండాలని ఆయన అన్నారు. గత ప్రభుత్వ అక్షరాల ఎనిమిది లక్షల కోట్లకు పైగా అప్పులు చేసి రాష్ట్ర ప్రజల నెత్తిమీద వేయడం వలన నెలకు 6 వేల 500 కోట్లు వడ్డీ చెల్లిస్తున్నట్లు అని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ ప్రభుత్వం కచ్చితంగా నెరవేరుస్తుందని సభాపతి ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్ .ఎం.సుధీర్, డి ఆర్ డి ఓ శ్రీనివాస్, ఆర్డిఓ వాసు చంద్ర, తహసిల్దార్ సాజిదా బేగం, ఎంపీడీవో నర్సింలు,కాంగ్రెస్ పార్టీ ధరూర్ మండల అధ్యక్షుడు మాన్ సింగ్,మాజీ జెడ్పిటిసి పట్లోళ్ల మహిపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లారెడ్డి, బల్వంత్ రెడ్డి,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# చెకుముకి టాలెంట్ టెస్ట్ లో జలగం నగర్ హై స్కూల్ బిబిఎంఐ స్కూల్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రథమ స్థానం










**అక్షర విజేత ఖమ్మం రూరల్ :** కమ్మ రూరల్ మండల్ స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ శుక్రవారం మై స్కూల్లో నిర్వహించారు మండల స్థాయి నుండి 18 పాఠశాలల నుండి విద్యార్థులు ఈ టెస్టులో పాల్గొన్నారు జలగం నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బిబిఎం స్కూల్, తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్ ప్రథమ స్థానం పొందారు. గొల్లపాడు హై స్కూల్ ద్వితీయ స్థానం ఏ వి పాలెం తృతీయ స్థానం పొందారు. స్ప్రింగ్ లీఫ్ ద్వితీయ స్థానం కేజీబీవీ ద్వితీయ స్థానం పొందింది ప్రథమ స్థానం సాధించిన గ్రూపు విద్యార్థులు ఈనెల 28న జరిగే జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ లో పాల్గొంటారు విజేతలకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జ్ పంజాల ఐలయ్య, నాయకులు కోమకుల సీతారాములు నరేష్ కుమార్ వీరన్న శ్రీనివాస్ కవిత తదిత రులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం బలమైన సమరశీల పోరాటాలు చేద్దాం




పిడిఎస్ యు ఖమ్మం జిల్లా మహాసభ విజయవంతం.







**అక్షర విజేత ఖమ్మం:-** ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎసు యు ఖమ్మం జిల్లా 23వ మహాసభ సందర్భంగా ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ నుండి జెడ్పీ సెంటర్ వరకు వందలాదిమంది విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎంపికైన ప్రతినిధులతో ఖమ్మం జిల్లా మహాసభ ఎస్ ఆర్ అండ్ బిజినార్ డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. ఈ మహాసభకు ముఖ్యవక్తులుగా ఆహ్వాన సంఘం గౌరవ అధ్యక్షులు ఐవి రమణారావు, ఆహ్వాన సంఘం అధ్యక్షులు తాళ్లూరి వేణు, ప్రముఖ రచయిత ఎన్.తిరుమల్ లు మాట్లాడుతూ పిడిఎసు యు కి సుదీర్ఘమైన పోరాట వారసత్వం విప్లవ విద్యార్థి సంఘం పిడిఎసు యు కి ఉందన్నారు. జార్జి రెడ్డి జంపాల చంద్రశేఖర ప్రసాద్ శ్రీపాద శ్రీహరి కోలాశంకర్ రంగవల్లి లాంటి విద్యార్థి రత్నాలు త్యాగాలతో, గొప్ప ఆశయాలతో పిడిఎసు యు ఏర్పాటయింది అన్నారు. మతోన్మాద, ప్రతిఘాతక శక్తులు పిడిఎసు యు నీ ఆదిలోనే అంతం అందించాలనుకున్నా అంతకంత రెట్టింపు అయ్యి నేడు విద్యార్థుల గొంతుకగా నిలుస్తుంది అన్నారు. పేద విద్యార్థుల పక్షాన విద్యా ఉద్యోగ అవకాశాలు దక్కాలని అనేక పోరాటాలు నిర్వహించింది అన్నారు. నేటికీ విద్య పేదవారికి అందకుండా పోతుందని ప్రభుత్వ విధానాల వల్ల విద్యా కార్పొరేటీకరణ అంతకంత పెరిగిపోయి పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు చదువులకు దూరమవుతున్నారన్నారు. పాలకులు మారుతున్న వారి విధానాలు మారకపోవడం వల్ల పేద విద్యార్థులు ఉన్నత చదువులకు దూరం అవుతున్నారన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం 2020 ను తీసుకొని వచ్చి పేద విద్యార్థులకు ఉన్నత విద్యలు దూరం చేస్తుందన్నారు. యూజీసీ నిబంధనలను మార్చి ప్రభుత్వ యూనివర్సిటీలను నాశనం చేస్తుందన్నారు. 12 ఏండ్లుగా అధికారాన్ని చలాయిస్తున్న బిజెపి ప్రభుత్వం విద్యార్థులకు ఇవ్వాల్సిన స్కాలర్షిప్స్ ఫెలోషిప్స్ ను పెంచకపోగా వాటిలో కోతలను విధిస్తుందన్నారు. దేశభక్తి, జాతీయత మాటున పచ్చి అవకాశవాద కార్పొరేట్ విధానాలను అవలంబిస్తున్నారు. బిజెపి విధానాలను ప్రశ్నిస్తున్న వారిని జైలలో నిర్బంధిస్తుందన్నారు. లేకుంటే భౌతికంగా హత మారుస్తుందన్నారు. పోరాడి సాధించుకున్న అనేక హక్కులను, చట్టాలను కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా మార్చి రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తుంది అన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా విద్యార్థులు బలమైన సమస్యల పోరాటాలకు సిద్ధం కావలసిన అవసరం ఉందన్నారు. పిడిఎసు యు జాతీయ నాయకులు పి.మహేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు లు మాట్లాడుతూ 50 ఏళ్లుగా విద్యార్థి ఉద్యమాలకు గొంతుకుగా పిడిఎసు యు పోరాటం చేస్తుందన్నారు. కేవలం విద్యారంగా సమస్యల పరిష్కారానికి మాత్రమే పరిమితం కాకుండా అనేక సామాజిక ఉద్యమాల్లో రైతాంగ,మహిళ, కార్మిక, హక్కుల ఉద్యమాల్లో పిడిఎసు యు పాల్గొంటుందన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం విదేశీ యూనివర్సిటీలకు అనుమతులు ఇచ్చి దేశంలో ఉన్న ప్రతిష్టాత్మక ప్రభుత్వ యూనివర్సిటీలను పట్టించుకోవడం లేదన్నారు. విద్యకు నిధులు పెంచకపోవడం వల్ల ప్రభుత్వ విద్యాసంస్థలు మూసివేతకు గురవుతున్నాయన్నారు. దేశవ్యాప్తంగా లక్షకు పైగా ప్రభుత్వ పాఠశాలలు మూసివేతకు గురి కావడం దీనికి నిదర్శనం అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం రెండు సంవత్సరాలు తన అధికారాన్ని చలాయించిన నేటికీ విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందన్నారు. ప్రజా పాలన ఉత్సవాలను వేలకోట్ల రూపాయలతో నిర్వహించడం ప్రజా ధనం దుర్వినియోగమే అన్నారు. విద్యార్థులకు స్కాలర్షిప్ల రియంబర్స్మెంట్ ఇవ్వడానికి ప్రభుత్వానికి చేతులు రావడం లేదు కానీ ఉత్సవాలను వేల కోట్ల రూపాయలతో నిర్వహించడం చేటన్నారు. ఖమ్మం జిల్లాకు యూనివర్సిటీని కేటాయించాలని, జేఎన్టీయూ కాలేజ్ నీ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. పేద విద్యార్థులందరికీ ఉచితంగా బస్సు పాసులు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ విద్యాసంస్థలకు కావాల్సినన్ని నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. నేడు జరుగుతున్న పిడిఎసు యు ఖమ్మం జిల్లా మహాసభల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విద్యా రంగ వ్యతిరేక విధానాలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణను రూపొందించుకుంటామని పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడిఎసు యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జీ మస్తాన్, పి వై ఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ, పౌర హక్కుల సంఘం నాయకులు విప్లవ కుమార్, దేవి శెట్టి విజయ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఉమాశంకర్ గొర్రెపాటి రమేష్ పి వో డబ్లు జిల్లా ప్రధాన కార్యదర్శి పి లక్ష్మి, పిడిఎస్యు నాయకులు భాను అజయ్ వెంకటేష్ గాంధీ రాము విశ్వంత్ రాకేష్ ఈశ్వరి పింకీ భాగ్య సౌజన్య వేణు సంజయ్ చందు మణికంఠ చందు. పాల్గొన్నారు.

# చిగురుమామిడి మండలంలో రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదలలో ఇద్దరు మృతి



**అక్షర విజేత: చిగురుమామిడి :** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల పరిధిలోనీ రెండు వేర్వేరు ప్రదేశాలలో జరిగిన రోడ్డు ప్రమాదాలలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. కొండాపూర్ గ్రామ శివారులో గురువారం అర్ధరాత్రి జరిగిన ప్రమాదంలో సుందరగిరి నుండి హుస్నాబాద్ వైపు వెళు తున్న టూ-వీలర్ %యూ15జు౯%4957 (పల్సర్) నియంత్రణ కోల్పోవడంతో రోడ్డు పక్కనున్న పొదల్లోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ తీవ్ర తల గాయాలతో గాగిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన దొంతరవేణి విజయ్ కుమార్(22) మృతిచెందాడు. అదే విధంగా శుక్రవారం ఉదయం సుందరగిరి నుండి గాగిరెడ్డిపల్లె వెళ్ళే గ్రామ శివారులో పొలాల దారి నుండి మెయిన్ రోడ్డులోకి వస్తున్న ట్రాక్టర్ అకస్మాత్తుగా ముందుకు రావడంతో, ట్రాక్టర్ టీవీఎస్ ఎక్సెల్ బండి వెనుక భాగాన్ని ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో బైక్ డ్రైవర్ సుందరగిరి గ్రామానికి చెందిన గందె రాజయ్య (69) నేలకుపడి తీవ్ర గాయాలు పొందాడు. అంబులెన్స్‌లో హుస్నాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించగా వైద్యులు మృతి చెందినట్లుగా తెలిపారు.ఈ రెండు ప్రమాదాలపై కేసులు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నట్లు ఎస్.ఐ సాయికృష్ణ తెలిపారు.ఎస్.ఐ మాట్లాడుతూ వాహనదారు లు జాగ్రత్తగా బండి నీ జాగ్రత్తగా హెల్మెట్ ధరించి నడపాలన్నారు మద్యం సేవించి వాహనాలు నడప వద్దన్నారు



# ఆటో ప్రయాణికుల భద్రత కోసం అభయ యాప్




**అక్షరవిజేత మహబూబాబాద్ :** జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆధ్వర్యంలో ఆటో ప్రయాణికుల భద్రతను బలపరిచే కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని 1281ఆటో వాహనాలకు మై టాక్సీ సేఫ్ అనే అభయ యాప్‌కు సంబంధించిన క్యూ ఆర్ కోడ్ అమర్చడం పూర్తయింది.అలాగే ఆటో నడిపే వ్యక్తులను ఒక సంస్థతో అనుసంధానం చేసి, ప్రతి సంవత్సరం 350 రూపాయల ప్రీమియంతో ప్రమాదంలో మరణానికి ఒక లక్ష రూపాయల భీమా అందే విధంగా ఏర్పాటు చేశారు.ఈ భీమా పత్రాలు డ్రైవర్లకు అందజేశారు.ప్రయాణికులకు తక్షణ భద్రతా సమాచారం ఆటోలో అసురక్షిత పరిస్థితి ఎదురైనప్పుడు,ప్రయాణికులు ఆటోపై ఉన్న క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేయగానే%-%డ్రైవర్ ఫోటో,వ్యక్తిగత వివరాలు,వాహన సమాచారము తక్షణమే మొబైల్‌లో కనిపిస్తాయి.ఫోన్ నంబర్‌ని యాప్‌లో నమోదు చేసి ప్రదేశాన్ని తెలుసుకోండి అనే ఎంపికను ఎంచుకుంటే,అత్యవసర కాల్,అత్యవసర ఫిర్యాదు అనే రెండు ఎంపికలు కనిపిస్తాయి.లైవ్ స్థానం కమాండ్ కేంద్రానికి ప్రయాణికుడు అత్యవసర కాల్ లేదా ఫిర్యాదు పంపిన వెంటనే,వారి లైవ్ స్థానం కమాండ్ కేంద్రానికి చేరుతుంది.ఆటోలో ఎక్కిన క్షణం నుండి దిగే వరకు కమాండ్ కేంద్రం ద్వారా గమనిక కొనసాగుతుంది.సమీపంలోని పోలీసు సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకుని రక్షణ చర్యలు తీసుకుంటారు.అభయ యాప్ ముఖ్య ప్రయోజనాలు మహిళా ప్రయాణికులు ఆటో ఎక్కే ముందు క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేసి డ్రైవర్ వివరాలు చూసుకోవచ్చు.ప్రయాణ సమయంలో ఏదైనా వస్తువులు మరిచిపోయినా,యాప్ ద్వారా ఆటోను గుర్తించి తిరిగి పొందవచ్చు.ఆ ఆటో డ్రైవర్ గతంలో ఏదైనా నేరంలో పాలుపంచుకున్నట్లైతే,స్కాన్ చేసిన వెంటనే ఈ ఆటో సురక్షితం కాదు అనే ఎరుపు సూచన కనిపిస్తుంది.అసభ్య ప్రవర్తన,ర్యాష్ డ్రైవింగ్,మద్యం సేవించి నడపడం,ఢీకొట్టి పారిపోవడం వంటి ఘటనలను కూడా ఈ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు.ప్రయాణం పూర్తయ్యాక డ్రైవర్‌కు రేటింగ్ ఇవ్వడానికి కూడా అవకాశం ఉంది.పోలీసులు ఆటో నడిపే వ్యక్తులు నియమాలు పాటిస్తూ,పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించకుండా బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. కార్యక్రమంలో డిఎస్పీ తిరుపతి రావు,పట్టణ ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి,బయ్యారం సీఐ రవికుమార్,డోర్నకల్ సీఐ చంద్రమౌళి,ట్రాఫిక్ ఎస్ఐ అరుణ్ కుమార్,ట్రాఫిక్ సిబ్బంది,అభయ యాప్ రూపకర్త అభిచరన్,ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం జెండా ఆవిష్కరణ

తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవం సదస్సు.

**అక్షర విజేత ఖమ్మం :** తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బండా ప్రకాష్ ముదిరాజ్ మరియు రాష్ట్ర ఉపాధ్యక్షులు పిట్టల వెంకట నరసయ్య ముదిరాజ్ ఆదేశాల మేరకు ఈరోజు శుక్రవారం ఖమ్మం నగరం 14,15 డివిజన్లో కొత్తగూడెంలో ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం మరియు తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ సదస్సు పెద్ద చెరువు మత్స్య పారిశ్రామిక సొసైటీ అధ్యక్షులు ముద్రబోయిన అప్పారావు అధ్యక్షతన జరిగింది. తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవ జెండా ఆవిష్కరణ సీనియర్ నాయకులు చింతకాయల వెంకటేశ్వర్లు ముదిరాజ్ జెండా ఎగురవేసి అభినందనలు తెలియజేసినారు, అనంతరం మత్స్యకారుల దినోత్సవం సమావేశానికి కొత్తగూడెం పెద్ద చెరువు పారిశ్రామిక శాఖ ఆధ్వర్యంలో సదస్సు జరిగింది. ఈ సదస్సులో తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు రావుల హనుమంతరావు ముదిరాజ్, ఖమ్మం జిల్లా మత్స్య పరిశ్రమకు హడక్ కమిటీ చైర్మన్ మామిడి వెంకటేశ్వర్లు, ముదిరాజ్ మహాసభ ఖమ్మం జిల్లా గౌరవ సలహాదారులు పగడాల మల్లేష్ ముదిరాజ్ మాట్లాడుతూ. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు సముచిత స్థానం కల్పించాలని అదేవిధంగా చట్టసభల్లో మేమెంతో మాకంత వాట ఇచ్చి పాలకులుగా అవకాశాలు కలిపించాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా మత్స్యకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి వారిని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఉద్యోగ సంఘాల జిల్లా అధ్యక్షులు అక్కి కోటయ్య ముదిరాజ్, జిల్లా ఉపాధ్యక్షులు లింగన్న బోయిన లక్ష్మణ్ ముదిరాజ్, బి సి ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ములకలపల్లి సంగమేశ్వర రావు ముదిరాజ్, తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి గాదె రాంబాబు ముదిరాజ్, కార్యదర్శి నర్ల శేషయ్య ముదిరాజ్, బీసీ జేఏసీ ఖమ్మం జిల్లా కన్వీనర్ రాంబాబు,మత్స్య పారిశ్రామిక జిల్లా డైరెక్టర్ తిప్పట్ల నరసింహారావు ముదిరాజ్, ప్రకాష్ నగర్ మత్స్య పారిశ్రామిక అధ్యక్షులు చెన్నబోయిన వెంకటేశ్వర్లు ముదిరాజ్, జిల్ల చెరువు మత్స్య పారిశ్రామిక అధ్యక్షులు ముద్రబోయిన రాంబాబు ముదిరాజ్, కొత్తగూడెం ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బుడిగ వెంకన్న ముదిరాజ్, రావుల సంజీవరావు ముదిరాజ్, పోతురాజు వెంకటేశ్వర్లు ముదిరాజ్ బోయిన వెంకన్న ముదిరాజ్ మాకనబోయిన నాగేశ్వరరావు ముదిరాజ్, చింతకాయల లక్ష్మీనారాయణ ముదిరాజ్, బుడిగ ఉపేందర్ ముదిరాజ్, తదితర ముదిరాజ్ పెద్దలు పాల్గొన్నారు.





# బూటకపు ఎన్కౌంటర్లు, ఆపరేషన్ కగార్,కు వ్యతిరేకంగా సూర్యాపేటలో వామపక్షాలు, ప్రజా సంఘాల నిరసన కార్యక్రమము

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** సిపిఐ(మావోయిస్టు) పార్టీ నాయకులు, కార్యకర్తలను ఎన్కౌంటర్ల పేరిట చంపడాన్ని వామపక్షాలు, ప్రజా సంఘాల ఐక్యవేదిక తీవ్రంగా ఖండిస్తోందని సామాజిక ప్రజా సామాజిక ప్రజా సంఘాల కన్వీనర్ ఎల్ భద్రయ్య, న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి మందారి డేవిడ్ కుమార్, సిపిఎం జిల్లా నాయకులు మట్టిపల్లి సైదులు, సిపిఐ పట్టణ కార్యదర్శి భూర వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఎన్కౌంటర్లను వ్యతిరేకిస్తూ కొత్త బస్టాండ్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ పేరిట సిపిఐ(మావోయిస్టు) నాయకులు, కార్యకర్తలను, ఆదివాసులతో సహా లక్ష్యంగా చేసుకొని, చంపడాన్ని ఒక విధానంగా కొనసాగిస్తుందని అన్నారు. ఈ విధంగా చేపట్టే కార్యక్రమాల్లో రాజ్యాంగ పరమైన, చట్టపరమైన నియమాలను బుట్టదాకలు ప్రభుత్వం చేస్తుందన్నారు.ఈ విధంగా 2025 నవంబర్ 18న సిపిఐ(మావోయిస్టు) నాయకుడు మడావి హిడ్మాతో సహా ఆరుగురిని ఎన్కౌంటర్ పేరిట ఆంధ్ర ప్రదేశ్ లోని మారేడుమిల్లి ప్రాంతంలో చంపి వేశారని అన్నారు.. నవంబర్ 19న మావోయిస్టు పార్టీకి చెందిన మరో ఏడుగురిని రంపచోడవరం ప్రాంతంలో చంపివేశారని, ఈ ఎన్కౌంటర్ లన్నీ బూటకమని, పౌర హక్కులు, ప్రజాస్వామిక హక్కుల సంఘాలు ప్రకటించాయిఅని చెప్పారు. ఎన్కౌంటర్లను ఆపి ఆపరేషన్ కగారును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఐ(మావోయిస్టు) పార్టీకి చెందిన వారుగా పేర్కొంటున్న అనేక మందిని ఆంధ్రప్రదేశ్లో అరెస్టు చేసినట్లుగా వార్తలు వస్తున్నాయని, వీరిలో మావోయిస్టు పార్టీ నాయకుడు తిప్పని తిరుపతి / దేవ్జీ కూడా ఉన్నట్లుగా తెలుస్తుందన్నారు. అరెస్టు చేసిన వారందరినీ ఆలస్యం చేయకుండా కోర్టుకు అప్పగించాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా ఎన్కౌంటర్ పేరున జరిగే హత్యలను తక్షణమే ఆపాలని, శాంతి చర్చలు జరపాలని కోరారు. ఆదివాసులు నివసిస్తున్న ప్రాంతాల్లోని ఖనిజ వనరులను దేశ,విదేశీ కార్పొరేట్లకు స్వాధీనం చేసే ప్రభుత్వ విధానం అమలు చేయడానికి తీసుకుంటున్న చర్యలో భాగంగానే ఆపరేషన్ కగార్ ఉందన్నారు. ఈ వనరులను కొల్లగొట్టడానికి ప్రభుత్వం అనేక ఒప్పందాలు కార్పొరేట్లతో చేసుకుందని ఆరోపించారు.ఆ విధమైన ఒప్పందాలన్నింటినీ రద్దు చేయాలనీ, ఆదివాసులను తమ నివాసాల నుండి బలవంతంగా నిర్వాసితులను చేయరాదని అన్నారు. ఆదివాసుల హక్కులకు సంబంధించిన అటవీ హక్కుల చట్టం, పీసా నిబంధనలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు గంట నాగయ్య, కునుకుంట్ల సైదులు, గుంజలూరి కోటయ్య, ఎస్.కె కరీం, నల్లెడ మాధవరెడ్డి, దేసోజు మధు, నారా బోయిన వెంకట యాదవ్, ఆవుల నాగరాజు, దేసోజు మధు, కిరణ్, ఆదివాసి పోరాట సంఘీభావ వేదిక నల్లగొండ జిల్లా కోక్ కన్వీనర్ రామయ్య, బండి రవి, పిడమర్తి భరత్, దూదిపాల ప్రవీణ్, వెంకట్ రెడ్డి, అశోక్ రెడ్డి, బొడ్డు శంకర్, రాజారామ్ అమృ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# షాద్ నగర్ లో కార్డన్ సర్చ్ భారీగా మోహరించిన పోలీసులు

శంషాబాద్ డీసీపీ రాజేష్ ఆధ్వర్యంలో తనిఖీలు



**అక్షర విజేత షాద్నగర్ :** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని ఫరూక్ నగర్ ప్రాంతంలో పోలీసులు కార్డన్ సెర్చ్ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు. స్థానిక ఏసిపి ఎస్ లక్ష్మీనారాయణ నేతృత్వంలో పట్టణ సీఐ విజయకుమార్ ఆధ్వర్యంలో జరుగుతున్న పోలీసుల తనిఖీలలో శంషాబాద్ డిసిపి రాజేష్ అడిషనల్ డిసిపి పూర్ణచందర్ తదితరులు సెర్చ్ లో పాల్గొన్నారు. ఫరూక్ నగర్ ప్రాంతాల్లో పలుచోట్ల తిరుగుతూ వాహనాలను తనిఖీ చేశారు అదేవిధంగా సోదాలు జరిపారు. ప్రస్తుతం తనిఖీలు ముమ్మరంగా జరుగుతున్నాయి..

# శ్రీ సంతోషిమాత దేవాలయంలో ముగిసిన కార్తీక మాస పూజలు



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషి మాత దేవాలయంలో కార్తీకమాసాన్ని పురస్కరించుకొని గత నెల రోజులుగా జరుగుతున్న పూజలు శుక్రవారం శుక్రవారం పోలీ స్వర్గంతో ముగిశాయి. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు బట్టారం వంశీకృష్ణ శ్రీ సంతోషిమాతకు ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. గత 30 రోజులుగా పూజలు అందుకున్న ఆకాశ దీపానికి ప్రత్యేక పూజలు నిర్వహించి పరిసమాప్తి చేశారు. శుక్రవారం కావడంతో భక్తులు తెల్లవారుజాము నుండి పోటెత్తారు. ఈ కార్యక్రమంలో దేవాలయ గౌరవ అధ్యక్షులు నూక వెంకటేశం గుప్త అధ్యక్షులు బ్రాహ్మణపల్లి మురళీధర్ ప్రధాన కార్యదర్శి పబ్బా ప్రకాశరావు కోశాధికారి కొత్త మల్లికార్జున్ కన్వీనర్ నరేంద్రని విద్యాసాగర్ రావు, మహంకాళి ఉపేందర్, మనసాని రామమూర్తి, దోగుపర్తి ప్రవీణ్, తంతెనపల్లి వెంకన్న, ఉప్పలంచు కృష్ణ,లక్ష్మీ,రేణుక,తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 25 న నాల్గవ సీఐటీయూ జిల్లా మహా సభలను జయప్రదం చేయండి

నెమ్మాది వెంకటేశ్వర్లు

సీఐటీయూ జిల్లా కార్యదర్శి




**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** జిల్లా సీఐటీయూ జిల్లా నాల్గవ మహా సభలు నవంబర్ 25 న సూర్యాపేటలోనీ స్టార్ బ్యాంకెట్ హాల్ నందు అమర వీరుల ప్రాంగణం లో ఉదయం 10 గంటలకు ప్రారంభం అవుతున్నాయని , ఈ మహా సభకు ముఖ్య అతిథిగా మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే, ఉమ్మడి నల్లగొండ జిల్లా సీఐటీయూ ప్రధాన కార్యదర్శి జూలకంటి రంగన్న లతో పాటు సీఐటీయూ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె వెంకటేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కె ఈశ్వరరావు లతో పాటు జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేసిన 500 మంది ప్రతీ నిధులు 23 మండలాలు, ఐదు మున్సిపాలిటీల నుండి 26 యూనియన్ల నుండి వస్తున్నారని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు తెలిపారు..గత మూడవ మహా సభ కోదాడ పట్టణంలో నవంబర్ 22,23 లో జరిగాయని, ఈ మూడేళ్ల కాలంలో జరిగిన అనేక పోరాటాలను, ఉద్యమ నిర్మాణాన్ని సమీక్ష చేసుకొని మరో మూడేళ్ల ఉద్యమానికి భవిష్యత్ కార్తవ్యాలను రూపొందించుకోవడం జరుగుతుందన్నారు.. ముఖ్యంగా జిల్లాలో రోజు రోజుకు పెరుగుతున్న పారిశ్రామీకరణ,వ్యవసాయేతర కార్మిక వర్గం, పడిపోతున్న పని దినాలు, పది గంటల పని దినాలు, కేంద్ర ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్లు లపై భవిష్య కర్తవ్యాలను తీసుకుంటామని నెమ్మాది తెలిపారు.. ఈ సమావేశం లో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎం రాంబాబు అధ్యక్ష వహించగా నాయకులు కె వెంకట నారాయణ, యల్క సోమయ్య గౌడ్, రాధాక్రిష్ణ, బుర్ర శ్రీనివాస్, రణపంగి కృష్ణ, అనంత ప్రకాష్, వటేపు సైదులు, ఎం.ముత్యాలు యాతకుల వెంకన్న, బి.స్వరాజ్యం, సాయి కుమార్, ఎం శేఖర్, యాకుబ్, తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధి చేసిన నాయకుడిపై అక్రమ కేసులా ఇది రాజకీయ కక్ష సాధింపు చర్యే

బిఆర్ ఎస్ పార్టీ చేవెళ్ళ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్



**అక్షర విజేత, చేవెళ్ల :** తెలంగాణ గర్వించదగ్గ నాయకుడు,కేటీఆర్ పై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని బిఆర్ఎస్ పార్టీ చేవెళ్ళ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ అన్నారు.పరిపాలన చేతకాక, ఇచ్చిన హామీలు నెరవేర్చలేక, కేవలం కేటీఆర్ మీద బురదజల్లడమే పనిగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం పెట్టుకుందని హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ని ఆకాశమంత ఎత్తుకు తీసుకెళ్లిన కేటీఆర్ మీద, లేనిపోని కేసులు పెట్టి జైలుకు పంపాలని చూస్తే తెలంగాణ సమాజం తిరగబడుతుందని తెలిపారు. ఫార్ములా ఈ రేస్ అనేది హైదరాబాద్ ఖ్యాతి కోసమే తప్ప, అందులో నయా పైసా అవినీతి లేదని అందరికీ తెలుసు. గవర్నర్ వ్యవస్థను వాడుకొని కక్ష తీర్చుకోవడం సిగ్గుచేటు.అన్నారు

# ఖమ్మం జిల్లా టెలి కమ్యూనికేషన్ డైరెక్టర్ ఉమ్మినేని కృష్ణ జన్మదిన వేడుకలు

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్.







**అక్షర విజేత ఖమ్మం:-** రెవిన్యూ, గృహనిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం క్యాంప్ కార్యాలయం లో క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉమ్మినేని కృష్ణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ పాల్గొని వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి కేక్ తినిపించారు. ఈ కార్యక్రమం లో వారితో పాటు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు మరియు పాలేరు ఆత్మ కమిటీ డైరెక్టర్ ఎన్. పి. చారీ,ఎదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు వెంపటి వెంకన్న, కళ్లెం శేషి రెడ్డి, భద్ర చారి పాల్గొన్నారు.

# వీఆర్ఏ వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలి

చనిపోయిన కుటుంబాలకు ప్రమాద బీమా చెల్లించాలి

కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాకు దిగిన వీఆర్ఏలు

వీఆర్ఏలకు మద్దతు తెలిపిన సిఐటియు నాయకులు




**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** గతంలో ప్రభుత్వం వీఆర్ఏలకు ఇచ్చిన హామీలు జీవోలు అమలు చేయాలని వీఆర్ఏ వారసులకు చనిపోయిన వీఆర్ఏ కుటుంబాలకు ఉద్యోగాలు ఇన్సూరెన్స్ ప్రమాద బీమా వెంటనే ఇవ్వాలని పెండింగ్లో ఉన్న డి ఏ లు వెంటనే ఇవ్వాలని ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం కలెక్టర్ కార్యాలయం లో మెమొరండం అందజేశారు. వీఆర్ఏల సమస్యలు పరిష్కరించని ఎడల ముఖ్యమంత్రి ఇల్లు ముట్టడిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ మహిపాల్, కోశాధికారి చంద్రయ్య విఆర్ఏల సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్, జిల్లా కార్యదర్శి జనార్ధన్, ఉపాధ్యక్షులు మండల నాయకులు రాజు సంగమేష్ శ్రీనివాస్ రమేష్ గోపాల్ నర్సింలు అనంతయ్య సంగమేష్ మోహన్ సూర్యనారాయ శ్రీనివాస్ హనుమంతు అశోక్ శివ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ముల్కనూర్ మోడల్ స్కూల్లో స్టూడెంట్స్ ఎన్నికలు

బయో టాయిలెట్ల ప్రారంభ కార్యక్రమం నిర్వహణ




**అక్షర విజేత: చిగురుమామిడి :** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని చిన్న ముల్కనూర్ మోడల్ స్కూల్లో విద్యార్థులను నాలుగు హౌస్లుగా విభజించి ఎన్నికల నిర్వహణ చేశారు. హెడ్ బాయ్ హెడ్ గర్ల్ డిప్యూటీ హెడ్ బాయ్ డిప్యూటీ హెడ్ గర్ల్ హౌస్ కెప్టెన్,హౌస్ వైస్ కెప్టెన్ ల చేత ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు.అదే విధంగా నెస్లే కంపెనీవారు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ లో భాగంగా నిర్మించిన బయో మాడ్యులర్ టాయిలెట్లను జిల్లా విద్యాధికారి శ్రీ రామ్ మొండయ్య ప్రారంభించారు.ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ బలాలను బలహీనతలను తెలుసుకొని అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ క్రమశిక్షణ తో లక్ష్య సాధనకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ హర్జిత్ కౌర్,స్టేట్ ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ అంకిత్, సెక్టోరియల్ అధికారి శ్రీనివాస్, సిడబ్ల్యుడి అధికారిని కృపా రాణి, నెస్లే కంపెనీ బాధ్యులు వసీం, జాకీర్, సి.అర్.పి ఆంజనేయులు,సోషల్ డిపార్ట్మెంట్,రాములు, సురేందర్,ఆసిఫ్ అలీ, పరశురాములు,ఇంగ్లీష్ డిపార్ట్మెంట్ ఇర్షాద్ అలీ, నవీన్ కుమార్ పిడి రమ్యా యాదవ్ పాల్గొన్నారు.

# చేవెళ్ల నుంచి గచ్చిబౌలి నూతన బస్సు సర్వీస్ ప్రారంభం.

రీజినల్ మేనేజర్ సుధా పరిమళ

మెహిదీపట్నం డి ఎం బివికె మూర్తి




**అక్షర విజేత, చేవెళ్ల :** చేవెళ్ల మొయినాబాద్ ప్రాంత ప్రయాణికులకు టిజిఎస్ఆర్టిసి శుభవార్త తెలిపింది ప్రయాణికుల కోరిక మేరకు మరియు ఎప్పట్నుంచో ఎదురు చూస్తున్న సాఫ్ట్వేర్ ఉద్యోగస్తులకు టిజిఎస్ఆర్టిసి హైదరాబాద్ సిటీ రీజినల్ మేనేజర్ సుధా పరిమళ ఆదేశాలతో చేవెళ్ల నుంచి గచ్చిబౌలి వరకు శుక్రవారం నుంచి మెహదీపట్నం డిపో మేనేజర్ బివికె మూర్తి మెట్రో డీలక్స్ సర్వీసులు ప్రారంభించినారు రూటు నెం.593/316 చేవెళ్ల మొయినాబాద్ అప్ప జంక్షన్ నార్సింగి జంక్షన్ ద్వారా ఓ ఆర్ ఆర్ సర్వీస్ రోడ్డులో నేరుగా గచ్చిబౌలి వరకు ఉదయం ఒక్క ట్రిప్పు సాయంత్రం ఒక్క ట్రిప్పు బస్సు సౌకర్యం ఏర్పాటు చేయడం జరుగుతుందనితెలిపారు ప్రస్తుతం చేవెళ్ల నుంచి ఉదయం 7-45 సాయంత్రం 16-05 గచ్చిబౌలి నుంచి ఉదయం 9-05 సాయంత్రం 17-25 ప్రయాణికుల తాకిడి ఎక్కువగా ఉంటే ట్రిప్పుల సంఖ్య కూడా పెంచుతామని చెప్పడం జరిగింది ఇట్టి అవకాశాన్ని ప్రయాణికులందరూ సద్వినిగం చేసుకోగలరని తెలియజేసారు

# సర్వీస్ టీచర్లకు టెట్ రద్దు చేయాలి

టీఎస్ యూటీఎఫ్ డిమాండ్

సీపీఎస్ రద్దు, పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి: జిల్లా అధ్యక్షులు మురళీ కృష్ణ



**అక్షర విజేత మరిపెడ:-** సర్వీస్ టీచర్లకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని, సీపీఎస్ రద్దు సహా ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని టీఎస్ యూటీఎఫ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. శుక్రవారం మరిపెడ మండలంలో జరిగిన 12వ మహాసభలో ఈ మేరకు తీర్మానాలు చేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు మురళీ కృష్ణ మాట్లాడుతూ, ప్రభుత్వం 2011 వరకు టెట్ అవసరం లేదని చెప్పి, ఇప్పుడు ఉపాధ్యాయులందరికీ టెట్ తప్పనిసరి చేయడం శోచనీయమన్నారు. ప్రభుత్వం పునరాలోచించి, సర్వీస్ టీచర్లకు టెట్‌ను రద్దు చేయాలని ఆయన కోరారు.ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సీపీఎస్‌ను వెంటనే రద్దు చేయాలని మురళీ కృష్ణ డిమాండ్ చేశారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడిచినా, ఉపాధ్యాయులకు రావాల్సిన పెండింగ్ బిల్లులు చెల్లించడంలో తీవ్ర జాప్యం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే ఈ బిల్లులను చెల్లించాలని ఆయన కోరారు. అదేవిధంగా, రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని, కేజీబీవీ , మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి వెంటనే ప్రకటన చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉపాధ్యాయ సమస్యల కోసం టీఎస్ యూటీఎఫ్ నిరంతరం పోరాటాలు చేస్తుందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో , జిల్లా ఉపాధ్యక్షులు నామా వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి నందిగామ జనార్ధనా చారి జిల్లా కమిటీ సభ్యులు ఎండి అబ్దుల్ అజీజ్, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి.లింగా నాయక్, సిహెచ్ ప్రభాకర్ లు మోడల్ స్కూల్ రాష్ట్ర బాధ్యులు నాగరాజు, రంజిత్ లు మండల ప్రతినిధులు నెహ్రూ, కళ్యాణి, దేవ్లా, మురళీకృష్ణ,గోవర్ధన్, మంగు, యాకయ్య,వెంకన్న లు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి

**అక్షర విజేత/పరకాల ప్రతినిధి :** శుక్రవారం పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు...పరకాల పట్టణం, పరకాల %డ% నడికూడా మండలాలకు చెందిన 55 మంది లబ్ధిదారులకు 55 లక్షల 64వేల 80రూ విలువగల కళ్యాణ లక్ష్మి %డ% షాది ముబారక్ చెక్కులు మరియు 27 మంది లబ్ధిదారులకు 6 లక్షల 78500రూ విలువగల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...పేద ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం నిలుస్తుంది అని,కళ్యాణ లక్ష్మి %డ% షాదీ ముబారక్ పథకం పేదింటి ఆడబిడ్డల పెళ్ళికి వరంగా మారిందన్నారు. పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని తెలిపారు. కళ్యాణ లక్ష్మి %డ% షాదీ ముబారక్ పథకంతో రాష్ట్రంలోని ఎంతోమంది నిరుపేద కుటుంబాలకు ఆడపిల్లల పెళ్లి భారం తగ్గిందని పేర్కొన్నారు. గత ప్రభుత్వా నిర్లక్ష్యం వైఖరి వల్ల కళ్యాణ లక్ష్మి చెక్కులు ఆలస్యం అయ్యాయని, కాంగ్రెస్



ప్రజా ప్రభుత్వంలో సకాలంలో లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను అందేలా కృషి చేస్తామని తెలిపారు. పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని, ఇది ప్రజల ప్రభుత్వం అని అన్నారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. నిరుపేదలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని, ప్రజా



సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తుందని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం మహిళలకు ఉచిత బస్ సౌకర్యం,200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 కే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇండ్లు, ఏకకాలంలో రైతు రుణమాఫీ, పేద ప్రజలకు ఇంద్రమ్మ ఆత్మీయ భరోసా, సన్న వడ్లకు రూ 500 బోనస్, ఇందిరమ్మ ఇల్లు, ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని అంచలంచలుగా అమలు చేస్తున్నామని తెలిపారు.

# "జై శ్రీరామ్" నినాదాలపై పెట్టిన కేసులో.. 18 ఏళ్ల తర్వాత తీర్పు

షాద్ నగర్ కోర్టులో హాజరైన బీజేపీ నాయకులు.

దేశభక్తి నినాదాలపై పెట్టిన కేసును కొట్టివేసిన న్యాయమూర్తి.

**అక్షర విజేత షాద్నగర్ :** 2008 డిసెంబర్ 6 సంఘటన సందర్భంగా "భారత్ మాతాకీ జై, జై శ్రీరామ్" అని నినాదాలు చేసినందుకే బీజేపీ నాయకులపై ఆనాడు పోలీసులు పెట్టిన కేసు సరిగ్గా 18 ఏళ్ల తర్వాత కొట్టివేశారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ కోర్టులో న్యాయ విచారణలో భాగంగా శుక్రవారం సంబంధిత న్యాయమూర్తి ఇచ్చిన తీర్పుతో బిజెపి నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. షాద్ నగర్ కోర్టులో మొత్తం 16 మందిలో 14 మంది కోర్టుకు హాజరై, 18 ఏళ్లుగా తప్పుడు ఆరోపణలతో నడిపిన కేసుపై తమ నిర్దోషిత్వాన్ని ధైర్యంగా నిరూపించుకున్నారు. వారిలో స్థానిక బిజెపి నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, పి. కృష్ణారెడ్డి, నందిగాం వెంకటేష్, అశోక్ గౌడ్, వెంకటేష్ గుప్త, నరసింహ గౌడ్, బాల్వాన్త రెడ్డి, వెంకటేష్ దివిటీ, రాఘవులు, వెంకటేష్ యాదవ్, కుమారు, శ్రీరామ్ యాదవ్, కొండల్ రెడ్డి, వీర ఆంజనేయులు రెడ్డి తదితరులు ఉన్నారు. ఈ దీర్ఘ న్యాయ ప్రయాణంలో పరమపదించిన అనాటి మహిళా నాయకురాలు వనంఝాన్సీ, ఖాజాన్న గౌడ్ ని నాయకులు భావపూర్వకంగా స్మరించారు. కేసుకు సంబంధించిన న్యాయ ప్రక్రియలను అడ్వకేట్ మహేందర్ రెడ్డి, మనోహర్ రెడ్డి, మురళి నిబద్ధతతో పర్యవేక్షించారు.

**"మా గొంతులను నొక్కలేరు!"**
**నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి ఘాటైన వ్యాఖ్య**

జైశ్రీరామ్ నినాదంపై నమోదైన కేసుకు సంబంధించి కోర్టు



కేసును అధికారికంగా కొట్టివేయడంతో, నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి ధృడంగా స్పందిస్తూ "దేశభక్తిపై పెట్టిన తప్పుడు కేసులు ప్రజల మనసుల్లోని జాతీయ భావాన్ని ఎప్పటికీ అణగదొక్కలేవనీ పేర్కొన్నారు. ప్రభుత్వాలు మారవచ్చు కానీ భారత్ మాత పట్ల ఉన్న మా నిబద్ధతను ఎవరూ ఆపలేరు" అని పేర్కొన్నారు..

# పరిహారం కాదు పరివర్తన రావాలి

సమాజంలోని కుల, మత, ఆర్థిక అంతరాలు నశించాలి.

ప్రజల మధ్య సహజీవనం పెంచాలి.

షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే "బక్కని నర్సింలు".

ఎల్లంపల్లి గ్రామ ఘటనపై"బక్కని" విచారం.

కులాంతర వివాహాలకు హత్యలు పరిష్కారం కాదు.

సామాజిక అవగాహన, సాంస్కృతిక మార్పులు రావాలి.

**అక్షర విజేత షాద్నగర్ :** ఆధునిక ప్రపంచంలో టెక్నాలజీతో పరుగులు పెడుతున్నా సమాజంలోని కుల, మత, ఆర్థిక అంతరాలు మాత్రం తొలగడం లేదు.. యువతీ యువకుల మధ్య చిగురిస్తున్న ప్రేమలకు ఇవి అడ్డుగోడగా నిలుస్తున్నాయి.. పరువు పేరుతో ప్రేమ వివాహాలను పెద్దలు అంగీకరించడం లేదు. అంతేగాక ప్రేమ పేరుతో కూతురిని దూరం చేశారని, సమాజంలో పరువు తీశారని తల్లిదండ్రులు కక్ష పెంచుకుంటున్నారు. ఫలితంగా పరువు హత్యలు చోటు చేసుకుంటుండటం ఆందోళన కలిగిస్తోందనీ సంఘటనలు జరిగినప్పుడు బాధ్యత కుటుంబాలకు పరిహారం చెల్లించి చేతులు దులుపుకోవడం కాదు సమాజంలో పరివర్తన వచ్చే విధంగా ప్రభుత్వ కార్యక్రమాలు సామాజిక కార్యక్రమాలు ఉధృతం చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింలు తెలిపారు. శుక్రవారం షాద్ నగర్ పట్టణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో

**బక్కని నర్సింలు మాట్లాడుతూ..**

తాజాగా ఫరూక్ నగర్ మండలం ఎల్లంపల్లిలో జరిగిన ఓ దళిత యువకుడు ఎర్ర రాజశేఖర్ పరువు హత్య సభ్య సమాజానికి సిగ్గుచేటుగా మారిందని పేర్కొన్నారు. కూతురు కులం తక్కువ వాడిని ప్రేమించిందని దళిత యువకుడు ఎర్ర రాజశేఖర్ ను చంపడమే కాకుండా అంతటితో పగ తీరక శవాన్ని కాల్చడం లాంటి దారుణమైన ఘటనను సభ్య సమాజం ఖండిస్తుందని అన్నారు. సమాజంలో కులాంతర మతాంతర వివాహాలు తప్పుకానే కావని పేర్కొన్నారు. ఆ మాటకొస్తే కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి మతంత్ర వివాహం చేసుకోలేదా అని వివరించారు. బీబీ నాంచారమ్మను ఆయన వివాహం ఆడారని, ఇంకా చరిత్రలో గాంధర్వ వివాహాలు, ప్రేమ స్వయం వరాలు ఎంతోమంది ప్రేమ వివాహాలు చేసుకున్నారని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కాకినాడ గాంధీ నగర్ లో గల బ్రహ్మోపాసన మందిరం సమైక్యత వాదానికి నిదర్శనమని పేర్కొన్నారు. దీనిని రాజా రామ్మోహన్ రాయ్ ఏర్పాటు చేశారని గుర్తు చేశారు.

**సాటి మనిషిని చంపే హక్కు లేదు.**

సమాజంలో నానాటికి పెరుగుతున్న కక్షకార్పణ్యాల కారణంగా సాటి మనుషులను తమ స్వార్థం కోసం చంపుతున్నారని ఇలా చంపే హక్కు సృష్టిలో ఎవరికీ లేదని అన్నారు. చంపే అధికారం లేదని ప్రతి ఒక్కరికి సమాజంలో బ్రతికే స్వేచ్ఛ ఉందని పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగిన చర్యలు చేపడాల్సిన అవసరం ఉందన్నారు. సంఘటన జరిగినప్పుడు ఓదార్పులు పరిహారాలు ముఖ్యం కావని సమాజంలో సాటి మనుషుల మధ్య పరిహారం కంటే పరివర్తన రావాల్సిన అవసరం ఎక్కువగా ఉందన్నారు. అత్యాచారాలు చేసి డబ్బులు ఇస్తే సరిపోతుందనుకోవడం అవివేకం అన్నారు. ఇలాంటి సంఘటనలు చోటుచేసుకున్నప్పుడు ప్రభుత్వం ఖచ్చితంగా ఇలాంటి కేసులు నిందితులకు శిక్ష పడే విధంగా పూనుకోవాలని సూచించారు. సంఘటన జరిగినప్పుడు ఉన్న అధికారులు ఆ తర్వాత బదిలీ జరిగాక విచారణ సమయంలో లేకపోవడం ఇంకా ఇతర కారణాల చేత కేసులు నీరుకారిపోకూడదని పేర్కొన్నారు. సాధ్యమైనంత తొందరలోనే కేసులు పరిష్కరించే విధంగా వేగవంతం చేయాల్సిన అవసరం ఉంటుందన్నారు. యువతీ యువకులు చదువులు వదిలిపెట్టి ప్రేమలు పెళ్లిళ్లు అంటూ తమ విలువైన జీవితాలు కూడా నాశనం చేసుకోవాల్సిన అవసరం లేదన్నారు. సామాజిక అసమానతలు కూడా పరువు హత్యలకు దారితీస్తున్నాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. విద్యాసంస్థలపై దుష్టని సాధించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు వీలైతే అసమానతలను తొలగించేందుకు డ్రెస్ కోడ్ పెట్టిన ఏ అభ్యంతరం ఉండదని అన్నారు.

**పరువు హత్యల పరిష్కారానికి..**

పరువు హత్యలను పరిష్కరించడానికి చట్టపరమైన రక్షణలు,



సామాజిక అవగాహన మరియు సంస్కృతిలో మార్పు తీసుకురావడం అవసరం అని మాజీ ఎమ్మెల్యే బక్కని అన్నారు. దీనికి చట్టాల పటిష్టత, సమాజంలో లింగ సమానత్వం, విద్య మరియు కుల, మత భేదాలు లేకుండా ప్రజల మధ్య సహజీవనం వంటివి ముఖ్యమైన ప్రణాళికలు అమలు చేయాలని సూచించారు. పరువు హత్యలను ప్రత్యేకంగా నేరంగా పరిగణించే బలమైన చట్టాలు తీసుకురావాలి. కేసులను త్వరగా పరిష్కరించడానికి, బాధితులకు న్యాయం చేయడానికి న్యాయ వ్యవస్థను బలోపేతం చేయాలి. సమానత్వం కోసం రాజ్యాంగ సూత్రాలను అమలు చేయడం, రాజ్యాంగం అందించిన సమానత్వం, వ్యక్తిగత స్వేచ్ఛ, లింగ వివక్ష లేని సౌభ్రాతృత్వం వంటి హక్కులను పౌరులందరికీ అందేలా చూడాలనీ సామాజిక మరియు సాంస్కృతిక మార్పులు తీసుకురావాలని, స్త్రీలు, పురుషులు సమానమే అనే భావనను పెంపొందించాలనీ సమాజంలో విద్యను ప్రోత్సహించడం ద్వారా పాతకాలపు ఆలోచనలు, అంధ విశ్వాసాలను తొలగించాలనీ కులాలు, మతాల ఆధారంగా వివక్ష చూపకుండా, అందరూ కలిసి జీవించేలా ప్రోత్సహించాలనీ పరువు హత్యలు నేరాలని, ఇవి మానవత్వానికి అవమానమని ప్రజలకు అవగాహన కల్పించాలనీ సంఘటనలు జరిగినప్పుడు పరిహారం ఇచ్చి చేతులు దులుపుపోకుండా సమాజంలో పరిపారుతున్న తెచ్చే విధంగా ప్రభుత్వాలు ఆలోచించాలని పేర్కొన్నారు..

# విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి..

ఉపాధ్యాయులు విధుల పట్ల నిర్లక్ష్యం వహించరాదు..

వెంకటాపూర్ తహసీల్దార్ గిరిబాబు..





**అక్షర విజేత,వెంకటాపూర్ (రామప్ప) :** విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని వెంకటాపూర్ తహసీల్దార్ గిరిబాబు అన్నారు. ఈ మేరకు ఆయన శుక్రవారం రోజున ములుగు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని రామాంజాపూర్ గ్రామ శివారులోని చెంచు కాలనీలో గల బాలికల ఆశ్రమ పాఠశాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా తహసీల్దార్ గిరిబాబు ముందుగా పాఠశాల పరిసరాలను పరిశీలించడంతోపాటు విద్యార్థుల తరగతి గదులను సందర్శించి ఉపాధ్యాయుల పనితీరును పరిశీలించారు. అనంతరం వంట చేస్తున్న ప్రదేశానికి వెళ్లి వండిన ఆహార పదార్థాలను పరిశీలించారు. తదనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుని గది వద్దకు వెళ్లి విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు పట్టికలను పరిశీలించారు. ఉపాధ్యాయులు విధుల పట్ల నిర్లక్ష్యం చేయవద్దని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు. తహసీల్దార్ వెంట ఆర్. ఐ బొమ్మల రమేష్, ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నారు.

# బతుకును గానం చేసిన ఆశు కవితాఝరి అందెశ్రీ

సిటిజన్స్ జిల్లా సభ్యులు, విశ్రాంత అధ్యాపకులు హమీద్ ఖాన్

రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత గుండా రమేష్



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** (సాంస్కృతికం) [redacted] భానుపురి సాంస్కృతిక కళావేదిక ఆధ్వర్యంలో పట్టణంలోని కార్యాలయంలో ప్రజాకవి డాక్టర్ అందెశ్రీ సంస్మరణ సభ నిర్వహించారు. కళావేదిక అధ్యక్షులు, విశ్రాంత రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత గుండా రమేష్ స్వర్గీయ అందెశ్రీ చిత్రపటానికి పుష్ప మాలలు అర్పించి అందెశ్రీ సేవలను స్మరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీనియర్ సిటిజన్స్ జిల్లా సభ్యులు, విశ్రాంత అధ్యాపకులు హమీద్ ఖాన్ ప్రసంగిస్తూ అందెశ్రీ తన ఉద్వేగ భరిత గీతాల ద్వారా సమాజాన్ని చైతన్యపరచి, ఉద్యమాలకు ప్రేరణగా నిలిచారని, తెలుగు జాతి గర్వించదగిన అక్షర శిల్పి పాటలకు అద్భుత సాహిత్యాన్ని అందించి, నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయారని తెలిపారు. నిర్వాహకులు రమేష్ మాట్లాడుతూ సామాజిక సమస్యలపై, పల్లె ప్రజల జీవనంపై, సంస్కృతి సాంప్రదాయాలు, మానవ సంబంధాలపై ప్రకృతి ప్రేమికుడుగా ధిక్కారస్వరంతో స్పందించి ధర్మం కొరకు ఉద్యమ చైతన్య ప్రజాకవిగా ఖ్యాతి గడించారని వివరించారు. దీనజనుల వెతలకు అక్షరాలు అల్లిన రూపశిల్పి అందెశ్రీ అని కొనియాడారు. ఇంకా ఈ సంస్మరణ సభలో నూనె యుగంధర్, మిట్ట కోళ్ల కోటయ్య, నాగవెల్లి ప్రభాకర్, దశరథ పలువురు కవులు, కళాకారులు, సాహితీ ప్రియులు పాల్గొన్నారు

# టేక్మాల్ సొసైటీ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన యశ్వంత్ రెడ్డి



**అక్షరవిజేత,టేక్మాల్ :** టేక్మాల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గా యశ్వంత్ రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గత కొంతకాలంగా మండలంలో ప్రధాన రాజకీయ పార్టీలో నెలకొన్న వివాదం కారణంగా చైర్మన్ పదవి తమదంటే తమదంటూ అనుకొని రెండు వర్గాలు రెండు చైర్మన్ లుగా ఎన్నుకున్నారు. తప్పుడు నివేదికలను సమర్పించి తమను దోషిగా పరిగణిస్తున్నారంటూ హైకోర్టులో యశ్వంత్ రెడ్డి వేసిన పిటిషన్ ను స్వీకరించి చైర్మన్ యశ్వంత్ రెడ్డి యే చైర్మన్గా కొనసాగుతారని తీర్పునిచ్చింది. ఈ మేరకు తిరిగి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రైతు సహకార సంఘాన్ని రాజకీయ రంగుతో ముక్కలు చేయకుండా అభివృద్ధి పథంలో తీసుకెళ్తామని అందుకు రైతులందరి సహకారం,కృషి అవసరమని ఆయన అన్నారు. రెండు పార్టీల వివాదం కారణంగా సొసైటీ నష్టాల ఊబిలో చిక్కుకుందని దాన్ని తిరిగి లాభాల బాటలోకి తెచ్చేందుకు కృషి చేస్తామని అన్నారు. తనపై నమ్మకం ఉంచి రైతులందరూ సహకరించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా యశ్వంత్ రెడ్డిని బారాస నాయకులు, రైతులు పూలమాలలు వేసి శాలువాలతో సన్మానించారు. ఇందులో మండల రైతులు, మండల పార్టీ అధ్యక్షుడు వీరప్ప, నాయకులు సిద్దయ్య, సలీం,భాస్కర్, గోవిందా చారి,ముక్తార్, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వందేమాతరం 150 సంవత్సరాల మహోత్సవం.

హాజరైన బిజెపి రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి.



**అక్షర విజేత షాద్నగర్ :** కేశంపేట మండలం కొండారెడ్డిపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మన తల్లి భూమి గౌరవాన్ని ప్రతిధ్వనించే వందేమాతరం జాతీయ గీతం 150 వ సంవత్సరం సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ ఆదేశాల మేరకు స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో పసుల నరసింహ యాదవ్,పల్లె అంజయ్య, కుమ్మరి మహేష్, కానం ఉదయ్ కుమార్ గౌడ్,మున్నూరు యుగేందర్,, కరెడ్ల నరేందర్ రెడ్డి,కంచుకోట నర్సింలు, పల్లె అశోక్,పవన్ కుమార్ రెడ్డి ,కొక్కల్ల కుమార్ వెంకటేశ్వర్ జీ,కనుగుల మహేష్ కానం సందీప్ గౌడ్,ఉడిత్యాల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు..

# ప్రపంచ మత్స్య దినోత్సవ జెండా ఆవిష్కరణ



**అక్షర విజేత నర్సింహులపేట :** ప్రపంచ మత్స్య దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రంలో తెలంగాణ మత్స్యకార కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు మత్స్యకార సంఘం జెండా ఆవిష్కరణగావించారు, అనంతరం మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నవంబర్ 21న మత్స్యకారులకు గుర్తింపును అందించడం కోసం మత్స్య పరిశ్రమల ఉజ్వల భవిష్యత్తు ఉండాలనే ఆకాంక్షతో ఆరోగ్యకరమైన నీటి పర్యావరణ వ్యవస్థల ప్రాముఖ్యతను తెలియజేయడానికి ఈ మత్స్యకార దినోత్సవం జరపబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్యకారులు మంద రామ నర్సయ్య, సుంకరి కృష్ణ, మంద యాకయ్య, సుంకరి సాంబయ్య,మంద రాజు, కట్ల బిక్షం, మంద సత్యం, మంద నర్సయ్య, మంద వీరన్న, నీలం వీరన్న, సుంకరి చంద్రం,చెన్నబోయిన యాకమ్మ, చెన్న బోయిన పూలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహ ముక్త్ భారత్ పై అవగాహన సదస్సు నిర్వహించారు





**అక్షర విజేత, ఆదిలాబాద్ జిల్లా బ్యూరో :** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలంలో,మహిళా శిశు సంక్షేమ శాఖ మిషన్ శక్తి మహిళా సాధికారత కేంద్ర ఆధ్వర్యంలో, చైల్డ్ మ్యారేజ్ 30 రోజుల క్యాంపెన్లో భాగంగా, బజార్ హత్నూర్ మండల, మోడల్ స్కూల్లో బాల్య వివాహ ముక్త్ భారత్ పై కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మాట్లాడుతూ, బాల్య వివాహాల వలన కలిగే అన్ని రకాల అవరోధాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించి, ఒకవేళ మన చుట్టుపక్కల బాల్య వివాహాలు జరిగితే వాటి గురించి సమాచారం చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కి అందించాలని చెప్పడం జరిగింది. అదేవిధంగా బాలలందరూ వారికి రాజ్యాంగం కల్పించినటువంటి హక్కులు వినియోగించుకుంటూ, హక్కులకు ఎటువంటి భంగం కలిగిన వెంటనే నెంబర్ కి కాల్ చేసి, సమస్యను చెప్పాలని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిహెచ్ఈడబ్ల్యూ ఆర్థిక అక్షరాస్యత నిపుణుడు నిఖిలేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, పిల్లలందరూ క్రమశిక్షణతో మెలిగి వారి జీవితంలో అభివృద్ధి చెంది, తద్వారా వారి సమాజానికి దేశానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూర్ ఎన్జీవో మండల కోఆర్డినేటర్ నారాయణ, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్, మరియు టీచర్స్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు..

# ఎస్సీ ఉపకులాలకు రిజర్వేషన్లు కల్పించాలి

ఎస్సీ ఉప కులాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు శాఖమూరి యాదగిరి



**అక్షర విజేత, నర్సాపూర్ ప్రతినిధి :** ఎస్సీ 57 ఉపకులాలకు కూడా రిజర్వేషన్లు కల్పించాలని ఎస్సీ వర్గీకరణ అయినందున జనాభా దామాషా ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో వారికి కూడా రిజర్వేషన్లు అమలు చేయాలని ఎస్సీ ఉప కులాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు శాఖమూరి యాదగిరి హొాళియదాసరి డిమాండ్ చేశారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించినట్లు ఎస్సీ ఉపకులాలలో కూడా జనాభా దామాషా ప్రకారం ఎన్నికల్లో రిజర్వేషన్లు కల్పించినట్లయితే ఎస్సీ ఉప కులాల జనాభా కూడా అభివృద్ధి చెందుతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అత్యంత వెనుకంజలో ఉన్న షెడ్యూల్డ్ కులాల వారికి కూడా మొదటి ప్రాధాన్యత ను కల్పించాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయమై ప్రతిష్టాత్మకంగా ఆలోచించి ఎస్సీ ఉపకులాలలో కూడా రిజర్వేషన్లు కల్పించి అమలు చేయాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు.

# పరిపాలనను ప్రజల చెంతకు తెచ్చిన ఘనత మాజీ సీఎం కెసిఆర్ దే



కేసీఆర్ ముందు చూపుతో

ఉత్పత్తులు,జీవనోపాధి పెరిగి ప్రజల జీవన ప్రమాణాలు మెరుగైనాయి

హామీలు అమలు చేయలేని సీఎంకు ఓట్లు అడిగే నైతికత లేదు

మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి





**అక్షర విజేత గోపాల్పేట, రేవల్లిబీ :** వనపర్తి జిల్లా రేవల్లి మండల స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం శుక్రవారం ఉదయం నాగపూర్ గ్రామంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ మాట్లాడుతూ ఆరు గ్యారంటీలు 420హామీలు ఇచ్చి ఒక్కటంటే ఒక్కటి అమలు చేయని కాంగ్రెస్ పార్టీకి ఓట్లు అడిగే నైతికత లేదని గ్రామాలకు వచ్చే కాంగ్రెస్ పార్టీ నాయకులను నిలదీయాలని మాజీ మంత్రి పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ తెలంగాణ సాధించిన తర్వాత ప్రణాళిక బద్ధంగా రాష్ట్ర అభివృద్ధి సాధించారని రైతాంగానికి సాగునీళ్లు,ఉచిత కరెంట్,పెట్టుబడి సాయం చేస్తూ కోటి ఎకరాలకు సాగు నీరు అందించారని కొనియాడారు ఉత్పత్తులు పెరిగి జీవనోపాధి కలిగి రైతులు రాజులా బ్రతికారని ఆయన అన్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతు భరోసా రైతు రుణ మాఫీ రైతు బీమా అందకు సాగునీళ్ళు,కరెంట్ అందక 700మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం ఆయన చేశారు. దేశంలో రైతు బంధు,రైతు రుణ మాఫీ,రైతు బీమా అందించిన గొప్ప ఏకైక నాయకుడు తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని 1000గురుకులాలు స్థాపించి ఎస్.సి,ఎస్.టి,బి.సి,మైనార్టీలకు ఉన్నత విద్యావంతులను చేశారని ప్రజలకు పాలన అందుబాటులోకి రావాలి అని జిల్లా కలెక్టరేట్ లు అందుబాటులోకి తెచ్చారని మాజీ మంత్రి అన్నారు. 32వేల కోట్లు ఖర్చు పెట్టి పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 90శాతం పూర్తి చేశారని కేవలం 1000కోట్లు ఖర్చు పెడితే ప్రాజెక్ట్ పూర్తి అయి 12లక్షల ఎకరాలకు నీళ్లు అందించవచ్చని కానీ కాంగ్రెస్ పార్టీకి పాలమూరు పచ్చబడడం ఇష్టం లేక పడావు పెట్టారని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విమర్శించారు. ఉమ్మడి గోపాల్ పేట మండలంలో పరిపాలన ప్రజల చెంతకు రావాలని రేవల్లి,ఎద్దుల మండలాలు ఏర్పాటు చేశానని,ఆంజనేయుని గుడిలోని గ్రామము లేనట్లుగానే మన అభివృద్ధి పథకం తెలీని గ్రామము కూడా లేదని పునరుద్ఘాటించారు. పంచాయతీ ఎన్నికలకోసం మహిళలకు చీరలు అని కాంగ్రెస్ కపట నాటకం ఆడుతోందని ప్రజలు అప్రమత్తంగా ఉండి బీఆర్ఎస్ పార్టీకి అండగా ఉండి స్థానిక సంస్థలలో గెలిపించాలని మాజీ మంత్రి అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యల పట్ల స్పందించే నాయకులకు పార్టీ ప్రాధాన్యత ఇస్తుందని అందుకే ప్రజల సమస్యలు తెలుసుకొని అందుబాటులో ఉండాలని మాజీ మంత్రి కార్యకర్తలకు సూచించారు. ప్రభుత్వ వ్యతిరేకతతో పాటు కష్టపడి పనిచేస్తే బీఆర్ఎస్ పార్టీ విజయం సాధిస్తుందని ఆయన అన్నారు. ఈ సమావేశంలో వనపర్తి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గట్టు యాదవ్, నాగం,తిరుపతి రెడ్డి,మాజీ జడ్పీటీసీ భీమన్న,మాజీ ఎంపీపీ సేనాపతి,మాజీ వైస్ ఎంపీపీ మధుసూదన్ రెడ్డి,శివరామి రెడ్డి,ఖాజా,శ్రీనివాస్ రెడ్డి,పాపులు,జగదీష్,మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రధాన రోడ్లలో పుట్ పాత్ ఏర్పాటుకు చర్యలు







జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

పుట్ పాత్ పై ప్లాంటేషన్, స్ట్రీట్ లైటింగ్, బెల్స్, సైకిల్ ట్రాక్ వంటి అంశాలను దృష్టిలో ఉంచుకొని ప్రణాళిక రూపొందించాలి.

రాంగ్ రూట్ డ్రైవింగ్ అరికట్టేందుకు పటిష్ట చర్యలు.

నగరంలోని ప్రధాన రోడ్లలో పుట్ పాత్ ఏర్పాటు, రోడ్డు ప్రమాదాల నియంత్రణ చర్యలపై సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్.

**అక్షర విజేత ఖమ్మం :** నగరంలోని ప్రధాన రోడ్లలో ఫుట్ పాత్ ఏర్పాటుకు ప్రణాళికలు తయారు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. కలెక్టరేట్ లోని, తన ఛాంబర్ లో జిల్లా కలెక్టర్, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి ఖమ్మం నగరంలో ప్రధాన రోడ్లలో ఫుట్ పాత్ ల ఏర్పాటు, రోడ్డు ప్రమాదాల నియంత్రణ చర్యల గురించి సంబంధిత అధికారులతో సమీక్షించారు.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ** ఖమ్మం నగరంలో వైరా రోడ్డు, బైపాస్, ఇల్లందు రోడ్డు వంటి 8 ప్రధాన రోడ్లకు సంబంధించి ఫుట్ పాత్ ఏర్పాటుకు కార్యాచరణ సిద్ధం చేయాలని ఆదేశించారు. ఫుట్ పాత్ పై ఏర్పాటు చేయాల్సిన ప్లాంటేషన్, స్ట్రీట్ లైటింగ్, బెల్స్, సైకిల్ ట్రాక్ ఏర్పాటు వంటి అంశాలను దృష్టిలో ఉంచుకొని ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. నగరంలో అవసరమైన చోట ఫుట్ పాత్ వద్ద బస్ బే సైతం ఉండేలా ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. దేశంలోని ఇతర నగరాలలో ఉన్న డిజైన్లను పరిశీలించి, ఖమ్మం నగర అవసరాలను దృష్టిలో పెట్టుకుని మంచి డిజైన్ తయారు చేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. సెంట్రల్ డివైడర్ తో పాటు ఫుట్ పాత్ వే అధికంగా ఉండేలా చూడాలని అన్నారు. దాంతో పాటు పోల్స్, లైటింగ్ ప్రత్యేకంగా ఉండాలని అన్నారు. నగరంలో రాంగ్ సైడ్ డ్రైవింగ్ అరికట్టడానికి ఏఐ సాంకేతిక సహాయంతో దీనిని గుర్తించేలా ఏర్పాట్లు చేసి, రోడ్డ ప్రమాదాల నియంత్రణకు నగరంలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు.ఖమ్మం నగరంలో పలు చోట్ల గుంతలను పూడ్చి రోడ్లను మరమ్మత్తు చేశామని, ప్రస్తుతం లేన్ మార్కింగ్ పనులు కూడా జరుగుతున్నాయని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు వాహనదారులు పాటించేలా పకడ్బందీ పర్యవేక్షణ ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో మునిసిపల్ డిఇ ధరణి కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెక్కు ముకి టాలెంట్ టెస్ట్!

విద్యార్థులకు బహుమతులు అందజేసిన ఎంఈఓ బుచ్చ నాయక్!!





**అక్షర విజేత ,శివంపేట :** శివంపేట మండల కేంద్రంలో జన విజ్ఞాన వేదిక తెలంగాణ వారి ఆధ్వర్యంలో శివంపేట మండలం లోని ఉన్నత పాఠశాల లో మండల స్థాయి చెకుముకి పోటీలు నిర్వహించారు. చెకుముకి పోటీలకు ఇన్చార్జిగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గోమారం సైన్సు ఉపాధ్యాయులు బొజ్జ చంద్రశేఖర్ ఇన్చార్జిగా వ్యవహరించారు.చెకుముకి పోటీలో తెలుగు మీడియం విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రత్నాపూర్ విద్యార్థులు అనుష, పల్లవి, రిషిక ,ప్రథమ స్థానంలో నిలిచారు. ద్వితీయ స్థానంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెంది విద్యార్థులు శ్రీనివాస్, శ్రీవాణి, నిలిచారు. ఆంగ్లం మీడియం విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిన్న గొట్టుముక్ల విద్యార్థులు శ్రీనిధి, సంయుక్త, వివేక్, ప్రథమస్థానంలో నిలిచారు. ద్వితీయ స్థానంలో గోమారం విద్యార్థులు దీపక్, జ్యోత్స్న, హారిక లు ద్వితీయ స్థానంలో నిలిచారు. మండల స్థాయి చెక్కు ముకి పోటీలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు మండల విద్యాధికారి బుచ్చ నాయక్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి బుచ్చా నాయక్ మాట్లాడుతూ జిల్లా స్థాయిలో కూడా గెలుపొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# వనజీవి కీర్తిని విశ్వావ్యాప్తం చేసేందుకే బయోపిక్







సినీ నటుడు బ్రహ్మాజీ, దర్శకుడు వేముగంటి

ఖమ్మంలో వనజీవిరామయ్య సినిమా షూటింగ్ ప్రారంభం.



**అక్షర విజేత ఖమ్మం :** చెట్టే సమస్త జీవకోటి మనుగడకు ప్రాణాధారం అంటూ, తన తుది శ్వాస వరకు మొక్కలు నాటుతూ జీవితాన్ని గడిపిన పద్మశ్రీ వనజీవి రామయ్య ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేయాలనే ఉద్దేశంతో వనజీవిరామయ్య పేరుతో ఆయన జీవిత చరిత్రను చిత్రంగా రూపొందిస్తున్నట్లు సినీ ధర్శకుడు వేముగంటి, నటుడు బ్రహ్మజీ పేర్కొన్నారు. శుక్రవారం నగర శివారు ఖిల్లెందుకోట్టలో గల వేదర్ వ్యాలీ వెంచర్లో వనజీవిరామయ్య చిత్ర షూటింగ్ ప్రారంభమైంది. దీనికి నగర మేయర్ పునుకొల్లు నీరజ ముఖ్య అతిథిగా పాల్గొని క్లాప్ కొట్టి షూటింగ్ ప్రారంభించారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో డైరెక్టర్ వేముగంటి, నటుడు బ్రహ్మాజీలు మాట్లాడారు. కుటుంబాన్ని కంటే మొక్కలను పెంచడం కోసం తన జీవితాన్ని ధారపోసిన మహానుభావుడు వనజీవి రామయ్య అన్నారు. అటువంటి గొప్పవ్యక్తి ఆదర్శలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. ప్రకృతి పరిరక్షణ ఫిల్మ్ ఈ బాధ్యతను తీసుకుంటున్నాం. ఇన్నాళ్లు చేసిన కార్యక్రమాలు అన్నింటికీ భిన్నంగా ప్రస్తుతం వనజీవిరామయ్య పాత్ర ఉంటుందని నటుడు బ్రహ్మాజీ పేర్కొన్నారు. సొసైటీకి ఏమైనా చేయాలనే ఉద్దేశంతో ఏమీ ఆశించకుండా స్టోరీ వినగానే ఉచితంగా గొప్పవ్యక్తి జీవిత వ్యక్తి పాత్రను సినిమాగా చేసేందుకు ఒప్పుకున్నట్లు తెలిపారు. ఈ సినిమాను ఆస్కార్ స్థాయికి తీసుకెళ్లేలా తీస్తున్నట్లు డైరెక్టర్ వేముగంటి పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో వనజీవి రామయ్య సతీమణి పాత్రలో చేసే మహిళా నటి నాగరాణి, వనజీవి రామయ్య సతీమణి జానకమ్మ, నిర్మాతలు చంద్రశేఖర్, రమణ, మ్యూజిక్ డైరెక్టర్ బల్లేపల్లి మోహన్, గేయ రచయిత గుబ్బాయి,ఖమ్మం బార్ ప్రెసిడెంట్ తొండపు వెంకటేశ్వర్లు, పి. చైతన్య, సరిపూడి సతీష్, మట్ట సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

# యువతకు ఉపాధి కోసం పర్మినెంట్ ఎంప్లాయిమెంట్ సెంటర్

నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి



**అక్షర విజేత, నర్సాపూర్ ప్రతినిధి:** నర్సాపూర్ నియోజకవర్గ నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేటు రంగంలో పదివేల ఉద్యోగాలు కల్పించేందుకు పర్మనెంట్ ఎంప్లాయిమెంట్ సెంటర్ ద్వారా ఒప్పందం కుదుర్చుకున్నట్లు నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ పదివేల ఉద్యోగాలు కల్పించేందుకు ప్రత్యేకంగా పర్మనెంట్ ఎంప్లాయిమెంట్ సెంటర్ ప్రారంభించేందుకు సౌత్ ఇండియాలో ప్రముఖ హెచ్ఆర్ సంస్థతోఒప్పందంకుదుర్చుకున్నట్లు చెప్పారు. నవంబర్ నెలాఖరులోగా రిజిస్ట్రేషన్ పేజీ %u% టోల్ఫ్రీ నెంబర్ విడుదల చేసి, డిసెంబర్ నుండి రిజిస్ట్రేషన్ %u% ఉద్యోగాల ప్రక్రియ ప్రారంభం అవుతుందని తెలిపారు. 70 కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు అందుబాటులోకి,అంతేకాక రాబోయే రోజుల్లో ఐ టి రంగంలో కూడా ఉద్యోగాలు కల్పించేందుకు చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. ఉచిత స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సౌకర్యం, కంపెనీ ప్రతినిధులు ప్రత్యక్షంగా గ్రామాల్లోకి వెళ్లి నిరుద్యోగుల అప్లికేషన్లు సేకరించి వారి నైపుణ్యాలను అర్హతలను బట్టి ఉపాధి కల్పించేందుకు ఈ ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిపారు.

# శ్రీ శివ గంగ రాజరాజేశ్వరి దేవినే దర్శించుకున జాగృతి అధ్యక్షురాలు కవిత

కవితను గజమాలతో సత్కరించిన కర్నాటి చంద్రకాంత్

కవితకు ఘన స్వాగతం పలికిన కర్నాటి చంద్రకాంత్





**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత చేపట్టిన జనం బాట కార్యక్రమానికి మహేశ్వరం గ్రామానికి చెందిన కర్నాటి చంద్రకాంత్ గురువారం రాత్రి ఘన స్వాగతం పలికారు.అనంతరం భారీ గజమాలతో జాగృతి అధ్యక్షురాలు కవితను సన్మానించారు.శివగంగ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జాగృతి అధ్యక్షురాలు కవిత మాట్లాడుతూ. ప్రజలకు శాంతి, ఆరోగ్యం, అభివృద్ధి కలగాలని ఆమె భగవంతుని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో జాగృతి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగారెడ్డి,అందుగుల సత్యనారాయణ నియోజకవర్గం ఇంచార్జ్, నరేష్ ,కోళ్ల శ్రీనివాస్, అర్జున సేనాపతి, లావణ్య ,వేధభవని, భగిరి యాదవ్,శివ రెడ్డి, రాము యాదవ్, కటికల కోటేష్ నేత తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరం ఆర్టీసీ బస్సులోఉచిత బస్సు ప్రయాణంపై మహిళలతో ముచ్చటించిన కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి

మహేశ్వరం ఆర్టిసి బస్సులో కె.ఎల్.ఆర్, రోజూ 36వేల మంది ఆడపడుచుల ప్రయాణం

కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి









**అక్షర విజేత మహేశ్వరం :** ప్రతీ పేద కుటుంబాన్ని ఆదుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, అన్నారు. ఆడపడుచులకు ఉచిత బస్సు ప్రయాణం వల్ల నెలకు దాదాపు రూ.3000 నుంచి రూ.4వేలు ఆదా అవుతుందని కిచ్చెన్న చెప్పారు. ఇవాళ మహేశ్వరం పట్టణంలో ఆర్టీసీ బస్సు ఎక్కి పలువురు మహిళా ప్రయాణికులతో లక్ష్మారెడ్డి ముచ్చటించారు. మహేశ్వరం డిపో ద్వారా ఉచితంగా 36 వేల మంది మహిళా ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరవేస్తున్నట్లు కెఎల్ఆర్, స్పష్టం చేశారు. రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,తో మాట్లాడి త్వరలోనే మహేశ్వరం, కందుకూరు మండలాలకు ప్రతీ ఊరికి బస్సు సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ పర్సన్ ఈగల అనితారెడ్డి సహా మార్కెట్ కమిటీ, దేవాలయ కమిటీ సభ్యులు, ఇందిరమ్మ కమిటీలు, గ్రామ, బూత్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పేరులో పాకిస్తాన్ రుచిలో హిందూస్తాన్ కరాచీ హల్వా మన దేశంలో ఎలా అడుగు పెట్టిందో తెలుసా



భారతదేశంలో స్వీట్లకు ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. ఇక్కడ ప్రతి సంతోషకరమైన సందర్భంలోనూ స్వీట్లు తింటారు. పాకిస్తాన్, భారతదేశం మధ్య యుద్ధం లాంటి పరిస్థితి ఉన్న ఈ సమయంలో ఒక స్వీట్ చాలా వైరల్ అవుతోంది. ఈ స్వీట్ పేరు కరాచీ హల్వా. కరాచీ హల్వాకు భారతదేశంతో ఎలాంటి సంబంధం ఉందో తెలుసుకుందాం. భారతదేశంలో స్వీట్లకు ప్రత్యేక స్థానం ఉంది. రకరకాల స్వీట్స్ ఉన్నాయి. ఎటువంటి సందర్భంలోనైనా స్వీట్స్ కు ప్రత్యేక స్థానం ఉంది. కొంతమందికి ఆహారం తిన్న తర్వాత కూడా స్వీట్లు తినాలని కోరుకుంటారు. పండగలు, పెళ్ళిళ్ళు, ఫంక్షన్లు వాటి సందర్భాల్లో ఇళ్లలో స్వీట్లు తప్పనిసరి. మన దేశంలో ప్రతి రాష్ట్రం, ప్రతి నగరం దాని సొంత ప్రత్యేకమైన స్వీట్లను కలిగి ఉంది. ఈ స్వీట్స్ భిన్నమైన రుచితో పాటు వాటి వెనుక కొన్ని ఆసక్తికరమైన కథలు కూడా ఉన్నాయి. అలాంటి ఒక తీపి వంటకం కరాచీ హల్వా.

ఆ పేరు వినగానే ప్రజల మనసులో మెదిలే మొదటి ప్రశ్న ఏమిటంటే.. ఈ స్వీట్ పాకిస్తాన్‌లోని కరాచీ నుంచి వచ్చిందా అని అవును.. ఈ స్వీట్ పాకిస్తాన్ నుంచి భారతదేశానికి వచ్చింది. కరాచీ హల్వా చరిత్ర ఎంత ఆసక్తికరంగా ఉంటుందో.. భారతదేశంతో దాని సంబంధం కూడా అంతే ప్రత్యేకమైనది. ఈ స్వీట్ రంగు రంగులుగా జెల్లీలా ఉంటుంది. అంతేకాదు ఇది చాలా రుచికరంగా ఉంటుంది. ఈ రోజు మనం కరాచీ హల్వా అంటే ఏమిటి? దాని చరిత్ర ఏమిటి? భారతదేశంతో దీని ప్రత్యేక సంబంధం ఏమిటి అనే విషయాలను తెలుసుకుందాం. దీనితో పాటు.. ఈ కరాచీ హల్వాకు సంబంధించిన కొన్ని ఆసక్తికరమైన విషయాలు తెలిస్తే ఎవరైనా సరే 'వావ్' అని అంటారు.

### కరాచీ హల్వా అంటే ఏమిటి?

కరాచీ హల్వాను మొక్కజొన్న పిండి, చక్కెర, నెయ్యి, డ్రై ఫ్రూట్స్ తో తయారు చేస్తారు. దీని ఆకృతి జెల్లీ లా ఉంటుంది. ఇది ఎరుపు, పసుపు , ఆకుపచ్చ రంగులలో తయారవుతుంది. ఈ హల్వా జీవిత కాలం సుదీర్ఘం అని చెప్పవచ్చు. ఈ స్వీట్‌ను 6 నెలల వరకు కూడా నిల్వ చేసుకోవచ్చు.

**దక్షిణ భారత దేశంలోని ఈ హిల్స్ స్టేషన్స్ ను ఒక్కసారైనా చూడాల్సిందే**

భారతదేశంతో కరాచీ హల్వాకు ఎటువంటి సంబంధం అంటే కరాచీ హల్వా పాకిస్తాన్ సంప్రదాయ తీపి పదార్థం. అయితే భారతదేశంలో కూడా దీనికి ప్రముఖ స్థానం ఉంది. కరాచీ హల్వాను భారతదేశంలో బాంబే హల్వా అని పిలుస్తారు. దీని పేరు వెనుక ఒక ఆసక్తికరమైన కథ ఉంది. నిజానికి ఈ హల్వాను కరాచీ నగరానికి చెందిన ఆయ కా హల్వాయ్ కుటుంబం భారతదేశానికి తీసుకువచ్చింది. దీనిని నేడు చందు హల్వాయ్ కరాచీ హల్వా అని పిలుస్తారు. దేశ విభజన తర్వాత చందు హల్వాయ్ ఈ హల్వాను ముంబైలో అమ్మడం ప్రారంభించాడు. క్రమంగా ఈ స్వీట్ ముంబై ద్వారా దేశంలోని ఇతర రాష్ట్రాలకు వ్యాపించింది. నేడు స్వీట్ స్టాల్స్ లో హల్వా అమ్మకాలు సర్వ సాధారణం.

### కరాచీ హల్వా గురించి ఆసక్తికరమైన విషయాలు

పేరులో పాకిస్తాన్.. కానీ రుచిలో హిందూస్తాన్: ఈ మిఠాయికి కరాచీ పేరు పెట్టి ఉండవచ్చు, కానీ నేడు ఈ స్వీట్ భారతదేశంలోనే అధికంగా తయారు అవుతుంది. ఎక్కువ మంది దీనిని ఇష్టపడుతున్నారు. ఎక్కువ కాలం నిల్వ ఉంటుంది: ఈ స్వీట్ కి మరింత ప్రత్యేకమైన విషయం ఏమిటంటే దీనిని దాదాపు 6 నెలల పాటు నిల్వ చేసి తినవచ్చు. అందుకే ప్రయాణా సమయంలో దీన్ని తీసుకెళ్లడం చాలా సాధారణం. కార్న్‌ఫ్లోర్ మ్యాజిక్: హల్వాను సుజీ రవ్వ, శనగ పిండి లేదా గోధుమ పిండి, మైదా పిండితో తయారు చేస్తారు. అయితే ఈ కరాచీ హల్వా తయారీకి కార్న్‌ఫ్లోర్‌ను ఉపయోగిస్తారు. కరాచీ హల్వా ఆకృతి: కరాచీ హల్వా ఇతర హల్వాల కంటే చాలా భిన్నంగా ఉంటుంది. ఈ హల్వా ఆకృతి జెల్లీ లాంటిది. పారదర్శకంగా ఉంటుంది. అదే సమయంలో దీనిని చదరపు ఆకారంలో కట్ చేస్తారు.


# పరీక్షల్లో ఎప్పుడూ అమ్మాయిలే టాపర్స్‌గా ఎందుకు ఉంటారో తెలుసా? అసలు సీక్రెట్ ఇదే





ప్రశ్నపత్రం, పరీక్షకు కేటాయించిన సమయం అందరు విద్యార్థులకు ఒకేలా ఉన్నప్పటికీ, పరీక్ష ఫలితాల్లో అమ్మాయిలు.. అబ్బాయిల కంటే ఎందుకు ముందంజలో ఉంటున్నారనే సందేహం చాలా మందికి వచ్చే ఉంటుంది. అమ్మాయిలు పరీక్షల్లో మంచి మార్కులు సాధించడానికి, ఫలితాల్లో అబ్బాయిల కంటే మెరుగ్గా రాణించడానికి కొన్ని కారణాలు ఉన్నాయి. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం.. పరీక్ష.. ఈ పేరు వినగానే విద్యార్థులకు ఆకలి, నిద్ర వెంటనే దూరమైపోతాయి. %బూాజ,ాఖజ% పరీక్షలు రాసిన చాలా మంది విద్యార్థుల అనుభవం ఇలాగే ఉంటుంది. ఈ ఏడాది పదవ తరగతి ఫలితాల్లో రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ బాలికలు అత్యధికంగా ఉత్తీర్ణులయ్యారు. ఇందులో ఉత్తీర్ణత సాధించిన బాలుర శాతం కంటే బాలికల శాతం అధికంగా ఉంది.నిజానికి, ఈ ఒక్క ఏడాదే కాదు.. ప్రతి సంవత్సరం ఇలాగే అమ్మాయిలు మంచి ఫలితాలతో అబ్బాయిలను అధిగమించడం గమనార్హం. దీనిని బట్టి చూస్తుంటే.. అబ్బాయిల కంటే అమ్మాయిలే ఎక్కువ ప్రిపేర్ అయి మెరుగైన మార్కులు సాధించడంలో విజయం సాధిస్తున్నారనేది కాదనలేని సత్యం. ప్రశ్నపత్రం, పరీక్షకు కేటాయించిన సమయం అందరు విద్యార్థులకు ఒకేలా ఉన్నప్పటికీ, పరీక్ష ఫలితాల్లో అమ్మాయిలు.. అబ్బాయిల కంటే ఎందుకు ముందంజలో ఉంటున్నారనే సందేహం చాలా మందికి వచ్చే ఉంటుంది. అమ్మాయిలు పరీక్షల్లో మంచి మార్కులు సాధించడానికి, ఫలితాల్లో అబ్బాయిల కంటే మెరుగ్గా రాణించడానికి కొన్ని కారణాలు ఉన్నాయి. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం.. అమ్మాయిలు అబ్బాయిల కంటే బాగా చదువుతారు. వారు ఎక్కువ సమయం చదువుకే కేటాయిస్తారు. ముఖ్యంగా పరీక్షల సమయం సమీపిస్తున్న కొద్దీ వారి పూర్తి దృష్టి చదువుపైనే ఉంటుంది. అమ్మాయిలు తక్కువ మార్కులు వస్తే లేదా ఫెయిల్ అయితే ఇతరులు తమ గురించి ఏమనుకుంటారో అని ఆందోళన చెందుతారు. బాగా చదువుకుని, తల్లిదండ్రులను బాగా చూసుకోవాలని ప్రతి అమ్మాయి కోరుకుంటుంది. అందుకే అమ్మాయిలు ఎంత కష్టం వచ్చినా కష్టపడి చదివి, మంచి మార్కులు తెచ్చుకుని పరీక్షల్లో రాణిస్తారు. మరోవైపు తల్లిదండ్రులు తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకూడదని అబ్బాయిల కంటే అమ్మాయిలే ఎక్కువగా భావిస్తారట. స్కోరు తక్కువగా ఉంటే, తమ తల్లిదండ్రులు కూడా అందరూ అడిగే ప్రశ్నకు సమాధానం చెప్పాల్సి ఉంటుంది. ఈ కారణాలన్నింటి వల్ల చదువులో అబ్బాయిల కంటే అమ్మాయిలే ముందుంటున్నారు. దీనిని బట్టి చూస్తే అమ్మాయిల ఆలోచన ధోరణి కారణంగానే వారు పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించడానికి దోహదం చేస్తుందని చెప్పవచ్చు.

# మీకూ రాత్రిళ్లు పదేపదే మెలకువ వస్తుందా ఈ అలవాటు ఎంత డేంజరో తెలుసా



ఇటీవలి కాలంలో చాలా మంది నిద్రలేమితో బాధపడుతున్నారు. రాత్రిపూట తగినంత నిద్ర లేకపోవడం వల్ల ఎన్నో ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. కొంతమంది ఉదయం వరకు హాయిగా నిద్రపోతుంటారు. కానీ మరికొందరు రాత్రి నిద్రలో పదే పదే మేల్కొంటారు. అంతే కాకుండా నిద్రలో విశ్రాంతి లేకపోవడం వల్ల.. మన ఆరోగ్యానికి రాత్రి నిద్ర చాలా ముఖ్యం. మంచి నిద్ర మనల్ని రోజంతా ఉత్సాహంగా ఉంచుతుంది. కానీ ఇటీవలి కాలంలో చాలా మంది నిద్రలేమితో బాధపడుతున్నారు. రాత్రిపూట తగినంత నిద్ర లేకపోవడం వల్ల ఎన్నో ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. కొంతమంది ఉదయం వరకు హాయిగా నిద్రపోతుంటారు. కానీ మరికొందరు రాత్రి నిద్రలో పదే పదే మేల్కొంటారు. అంతే కాకుండా నిద్రలో విశ్రాంతి లేకపోవడం కూడా ఒక సాధారణ సమస్యగా మారింది. ఇలాంటి కారణాల వల్ల శరీరానికి అవసరమైన నిద్ర లభించదు. ఇవన్నీ మన ఆరోగ్యంపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతాయి. రాత్రి సరిగ్గా నిద్రపోకపోవడానికి ఈ కింది అలవాట్లే కారణమని నిపుణులు అంటున్నారు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం.. మన శరీరానికి మంచి ఆహారం, వ్యాయామంతో పాటు, మంచి నిద్ర కూడా చాలా ముఖ్యం. సరైన నిద్ర కారణంగానే మంచి ఆరోగ్యం సాధ్యమవుతుంది. మన మెదడు సరిగ్గా పనిచేయడానికి నిద్ర కూడా అవసరం. మీరు సరిగ్గా నిద్రపోకపోతే అది మీ శరీరం, మనస్సుపై ప్రభావం చూపుతుంది. ఈ రకమైన అభ్యాసం అనేక రకాల వ్యాధులకు దారితీస్తుంది. వీటిలో గుండె జబ్బులు, ఊబకాయం, మధుమేహం, మూత్రపిండాల వ్యాధి, మెదడు సంబంధిత వ్యాధులు, అలాగే అల్జీమర్స్, చిత్తవైకల్యం, ఆందోళన, నిరాశ వంటి తీవ్రమైన సమస్యలు ఉన్నాయి. వీటన్నింటినీ నివారించడానికి రాత్రిపూట నిద్రపోవడం చాలా అవసరం.

### సరిగ్గా నిద్రపోకపోవడానికి ప్రధాన కారణాలు

రాత్రిపూట సరిగ్గా నిద్రపోకపోవడానికి నాలుగు ప్రధాన కారణాలు ఉన్నాయి. మొదటి కారణం టీవీ, మొబైల్ లేదా ల్యాప్‌టాప్ ఎక్కువగా చూడటం, రెండవది మొబైల్ వాడటం లేదా రాత్రి పొద్దుపోయే వరకు ల్యాప్‌టాప్‌లలో పనిచేయడం. మూడవది పడుకునే ముందు నీరు లేదా ఇతర ద్రవాలు తాగడం వల్ల కూడా నిద్రకు అంతరాయం కలుగుతుంది. ఈ రకమైన అలవాట్ల వల్ల, మీరు రాత్రిపూట తరచుగా మూత్ర విసర్జనకు వెళ్ళవలసి వస్తుంది. ఇలాంటి సదర్భంలో బాగా నిద్ర పట్టదు. అదనంగా రాత్రిపూట ఎక్కువగా తినడం కూడా మంచి నిద్రకు ఆటంకం కలిగిస్తుంది. నాల్గవది శరీరంలో విటమిన్ డి లేకపోవడం. ప్రతిరోజూ ఒకే సమయానికి పడుకోకపోవడం కూడా మంచి నిద్రకు ఆటంకం కలిగిస్తుంది. ఇంకా నిద్రలేమి, స్లీప్ అప్నియా, రెస్ట్‌లెస్ లెగ్ సిండ్రోమ్ వంటి నిద్ర సంబంధిత పరిస్థితులు కూడా నిద్రలేమికి ముఖ్యమైన కారణాలు.

**ఇంటర్ పాఠ్యపుస్తకాలు మారుతున్నాయ్.. కొత్త సిలబస్ ఇదే!**

### రాత్రి బాగా నిద్రపోవాలంటే ఏం చేయాలి?

మీకు ఏవైనా నిద్ర సంబంధిత రుగ్మతలు ఉంటే కొన్ని విషయాలపై శ్రద్ధ వహించాలి. పడుకునే గంట ముందు మీ మొబైల్, ల్యాప్‌టాప్‌ను దూరంగా ఉంచాలి. రాత్రిపూట ఎక్కువగా తినడం మానుకోవాలి. పడుకునే ముందు నీరు లేదా ద్రవ ఆహారం తీసుకోవడం మానుకోవాలి. ప్రతిరోజూ ఒకే సమయానికి పడుకోవడం, మేల్కొనే అలవాటును పొందడానికి ప్రయత్నించాలి. మీ దినచర్యలో వ్యాయామాన్ని చేర్చుకోవడం మర్చిపోకూడదు. సాయంత్రం 4 గంటల తర్వాత టీ, కాఫీలకు వీడ్కోలు చెప్పాలి. ఈ చిట్కాలను సరిగ్గా పాటిస్తే బాగా నిద్ర వస్తుంది.

**గమనిక:** ఈ కంటెంట్ సాధారణ సమాచారం కోసం మాత్రమే. మరింత సమాచారం కోసం ఎల్లప్పుడూ వైద్యుడిని సంప్రదించడం మర్చిపోవద్దు.

# ఈ టీ అందరికీ మంచిది కాదట ఎవరికి పడదో ఎందుకు తాగకూడదో ఇప్పుడే తెలుసుకోండి



పుల్లటి వాటితో పడని వాళ్లు జాగ్రత్తగా ఉండాలి. కొందరికి నిమ్మకాయ, పుల్లటి రుచులు పడవు. తిన్న వెంటనే చర్మం ఎర్రగా అవ్వడం, పొడిబారడం, ఊపిరి తీసుకోవడంలో కష్టం కలగడం లాంటివి జరగవచ్చు. ఇది అలెర్జీ అని గుర్తుపెట్టుకోవాలి. అలాంటి వాళ్లు నిమ్మకాయ టీ తాగితే ఒంట్లో సమస్యలు ఎక్కువ అవుతాయి. ఎసిడిటీతో బాధపడుతున్నవారు.. పొట్టలో మంట ఎక్కువగా ఉండేవాళ్లు నిమ్మకాయ టీ తాగితే ఆ మంట ఇంకా ఎక్కువయ్యే ఛాన్స్ ఉంది. దానివల్ల జిడ్డుగా అనిపించడం, బాగోలేనట్టు ఉండటం లాంటి ఇబ్బందులు ఎక్కువ అవుతాయి. నిమ్మకాయలో ఉండే పులుపు పొట్టలో మంటను పెంచుతుంది. పళ్లు బలహీనంగా ఉన్నవాళ్లు ఈ టీ తాగకూడదు. నిమ్మరసంలో ఉండే పులుపు నిమ్మకాయ టీలో కూడా ఉంటుంది. దాని ఎఫెక్ట్ నేరుగా పళ్ల మీద ఉండే పొర (ఎనామిల్) మీద పడుతుంది. దీనివల్ల పళ్లు బలహీనంగా అవ్వడం, తియ్యటివి, చల్లటివి తింటే నొప్పి రావడం లాంటి సమస్యలు వస్తాయి. ముందే పళ్లు బాగోలేకపోతే ఈ టీ తాగడం వల్ల ఈ సమస్యలు ఇంకా ఎక్కువయ్యే అవకాశం ఉంది. మైగ్రేన్ తలనొప్పి ఉన్నవాళ్లు ఇది తాగితే మంచిది కాదు. నిమ్మకాయ టీలో ఉండే టైరమైన్ అనే పదార్థం కొందరికి మైగ్రేన్ తలనొప్పి వచ్చేలా చేస్తుంది. మైగ్రేన్ ఉన్నవాళ్లు ఇది తాగితే తలనొప్పి ఎక్కువ అవుతుంది. దానివల్ల రోజు చేసే పనుల్లో కూడా ఇబ్బంది వస్తుంది. పేగులో పుండ్లు (అల్సర్లు) ఉన్నవాళ్లు నిమ్మకాయ టీ తాగితే మంట, నొప్పి ఎక్కువ అవుతాయి. నిమ్మకాయలో ఉండే పులుపు ఆ పుండ్లను బాగా ఇబ్బంది పెడుతుంది. దీని వల్ల మరింత అసౌకర్యం కలగవచ్చు. కిడ్నీలో రాళ్లు ఉన్నవాళ్లు జాగ్రత్తగా ఉండాలి. నిమ్మకాయ టీలో ఉండే ఆక్సలేట్ అనే పదార్థం కిడ్నీలో మళ్లీ రాళ్లు వచ్చేలా చేయొచ్చు. ఇప్పటికే రాళ్ల సమస్య ఉన్నవారికి ఇది తీవ్రమైన సమస్యలకూ దారితీయవచ్చు. వ్యర్థాల ఉత్పత్తి శరీరంలో పెరిగి అవి బయటికి వెళ్ళకుండా నిలిచిపోవచ్చు. గర్భిణీ స్త్రీలకు అంత మంచిది కాదు. గర్భంతో ఉన్నప్పుడు ఒంట్లో చాలా మార్పులు వస్తాయి. అప్పుడు కొన్ని తింటే బాగోదు. నిమ్మకాయ టీ అలాంటి వాటిలో ఒకటి. ఇది అజీర్ణం, కీళ్ల నొప్పులు, వాంతులు లాంటి సమస్యలు తెస్తుంది. అందుకే గర్భిణులు డాక్టర్ సలహా తీసుకోకుండా ఈ టీని తాగకూడదు. నిద్ర పట్టని వాళ్లకు ఇది అంత మంచిది కాదు. నిమ్మకాయ టీ తాగిన తర్వాత నిద్ర సరిగ్గా రాకపోవచ్చు. దానిలో ఉండే కొన్ని పదార్థాలు నిద్రకు ఇబ్బంది కలిగిస్తాయి. ముఖ్యంగా రాత్రిపూట తాగితే మంచి నిద్ర రాదు. దీర్ఘకాలంగా చూస్తే ఇది మానసిక అలసటకు దారి తీస్తుంది. ఆరోగ్యం కోసం తాగే నిమ్మకాయ టీ కొన్నిసార్లు మంచిది కాదు. పైన చెప్పిన సమస్యలు ఉన్నవాళ్లు తప్పకుండా డాక్టర్ ను సంప్రదించి ఈ టీని తాగాలి.

# రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఎంనిధులతో ఏర్పాటు చేసిన బోర్ మోటార్ ప్రారంభం

## బండి సంజయ్ కు ధన్యవాదాలు తెలిపిన గౌడ సంఘం నాయకులు



**అక్షర విజేత: చిగురుమామిడి :** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని ముదిమాణిక్యం గ్రామంలో రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఎంపీ నిధుల ద్వారా వేసిన బోర్ కి శుక్రవారం మోటార్ బిగించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ రేణుక ఎల్లమ్మ గుడికి అడగగానే బోర్, మోటార్ మంజూరు చేసిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు పోలో సంతోష్ మాజీ మండల అధ్యక్షులు అచ్చ రవీందర్, ఓబీసీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు ముంజ చంద్రయ్య,గ్రామగౌడ సంఘం అధ్యక్షులు ముంజ వెంకన్న,బొంగొని శ్రీనివాస్,పచ్చిమట్ల మధుసూదన్,బొంగోని రమేష్,పచ్చిమట్ల రాజ్ కుమార్,పైడిపల్లి తిరుపతి మిడిదొడ్డి ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు

# కాప్రా డివిజన్‌లో స్పోర్ట్స్ స్టేడియంల నిర్మాణానికి నిధుల మంజూరు

## రూ.9.20 కోట్లతో స్పోర్ట్స్ స్టేడియంల నిర్మాణం..

## పరమేశ్వర్ రెడ్డి అన్నా గరుకి ధన్యవాదాలు..

## కాప్రా మున్సిపల్ పరిధిలోని ఇచ్చిన మాట నిలుపుకున్న మహానేత..

## ఉప్పల్ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన విట్టల్ నాయక్..







**అక్షర విజేత, మేడ్చల్ కాప్రా :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాప్రా మండలం కాప్రా మున్సిపల్ పరిధిలోని మాట ఇచ్చారంటే మడిమ తిప్పని మహానేత మన సీఎం రేవంత్‌రెడ్డి . కాప్రా డివిజన్ లో స్పోర్ట్స్ స్టేడియాలను నిర్మిస్తామని మాట ఇచ్చారు. ఆ మాట ప్రకారం కాప్రా డివిజన్‌లోని వల్యార్‌నగర్‌లో రూ. 3.20 కోట్లతో స్పోర్ట్స్ స్టేడియం, గెలీలియోనగర్‌లో రూ.6 కోట్లతో స్పోర్ట్స్ స్టేడియంల నిర్మాణానికి నిధులను మంజూరు చేయించారు.సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి కృషి ఫలితంగానే ఈరోజు కాప్రా సర్కిల్‌లో రూ. 9.20 కోట్లతో స్పోర్ట్స్ స్టేడియంల నిర్మాణానికి నిధుల మంజూరు కావడం చాలా గొప్ప విషయం.నిధులను మంజూరు చేసిన సీఎం రేవంత్‌రెడ్డి గారికి, వచ్చేలా కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి గారికి, డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తున్న కాప్రా, కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి, స్టేడియం అభివృద్ధి సహకరించిన స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బొంతు శ్రీదేవికీ ప్రత్యేక ధన్యవాదాలు.కాప్రా డివిజన్ ప్రజలు కాప్రా డివిజన్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉప్పల్ నియోజకవర్గం.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి ఇండ్లస్థలాలు,అక్రిడిటేషన్లు, హెల్త్ కార్డులివ్వాలి

## టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు





**అక్షర విజేత, గణపురం :** జిల్లాలోని జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) జిల్లా అధ్యక్షులు ఎర్రం సతీష్ కుమార్, కార్యదర్శి గుజ్జ సారేశ్వరరావు అన్నారు. శుక్రవారం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ టీడబ్ల్యూజేఎఫ్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎర్రం సతీష్ కుమార్, గుజ్జ సారేశ్వరరావు లు మాట్లాడుతూ. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి దీర్ఘకాలికంగా పనిచేస్తుందన్నారు. పాత్రికేయుల అభివృద్ధి, సంక్షేమమే ఏజెండాగా కృషి చేస్తుందన్నారు. జీవో 239 ద్వారా ప్రభుత్వ గుర్తింపు పొందింది. వేలాది మంది సభ్యత్వం కలిగిన ఫెడరేషన్, సుదీర్ఘంగా పెండింగ్ లో ఉన్న ఇండ్లస్థలాలు, అక్రిడిటేషన్లు, హెల్త్ కార్డులు, రిటైర్డ్ జర్నలిస్టులకు పింఛన్లు, మహిళా జర్నలిస్టులకు రాత్రి పూట రవాణా సౌకర్యం తదితర సమస్యలపై ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు చేస్తూ వినతిపత్రాలు, దరఖాస్తులు ఇస్తూ ముఖ్యమంత్రి, మంత్రులు, కలెక్టర్ల దృష్టికి తెస్తుందన్నారు.

**జయశంకర్ భూపాలపల్లి**

**జిల్లా వ్యాప్తంగా సుమారు 500మంది వర్కింగ్ జర్నలిస్ట్స్ ఉన్నారనీ, ఇందులో కేవలం 274 మందికి మాత్రమే అక్రిడిటేషన్ కార్డులున్నాయన్నారు.**

**అక్రిడిటేషన్లు గత ఏడాదిన్నర కాలంగా స్టిక్కర్లతో నడుస్తున్నాయనీ,**

పర్మినెంట్ కార్డులు లేకపోవడంతో ప్రభుత్వ కార్యాలయాలు, కార్యక్రమాల్లో విధుల నిర్వహణకు ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. రాష్ట్ర, జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కమిటీలు వెంటనే ఏర్పాటు చేసి వర్కింగ్ జర్నలిస్టులందరికీ కొత్త కార్డులు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు.అదేవిధంగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలో గతంలో 37 మందికి ఇంటి స్థలాల పట్టాలి ఇచ్చారని, కావున వీరితోపాటు అర్హులైన జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలు కేటాయించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు. రేగొండ మండల కేంద్రానికి చెందిన 12 మంది జర్నలిస్టులకు ఇంటి స్థలాల పట్టాలు ఇచ్చారని, వీరికి కూడా స్థలం కేటాయించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు. అదేవిధంగా టేకుమట్ల మండలంలోని జర్నలిస్టులకు సైతం పట్టాలు ఇచ్చారు కానీ స్థలం కేటాయింపులో జాప్యం జరుగుతుందన్నారు. అంతేకాకుండా జిల్లాలోని ఆయా మండలాల్లో ఉన్న జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించడంతోపాటు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. అదేవిధంగా భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టుల పిల్లలకు కొన్ని ప్రైవేటు పాఠశాలలు ఫీజు రాయితీ కల్పించడం లేదనీ, కావున అట్టి పాఠశాలలపై చర్యలు తీసుకోవాలన్నారు . కావున పై సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా చర్యలు గైకొనగలరని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ సభ్యులు కొలుగూరి సంజీవరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చింతల కుమార్ యాదవ్, గాదె రమేష్, రోంటా ల శంకర్,జిల్లా ఉపాధ్యక్షులు ములకల లక్ష్మారెడ్డి,కోశాధికారి మండల రాంబాబు, జాయింట్ సెక్రెటరీ టి. దుర్గయ్య, తెలంగాణ బ్రాడ్ కాస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ప్రవీణ్ కుమార్, కోశాధికారి భాస్కర్, మీడియా కన్వీనర్ పుల్ల సృజన్, జిల్లా కమిటీ సభ్యులు రమేష్, రహీం పాషా, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ పండు చిన్నగా ఉన్నా చేసే మేలు మాత్రం చాలా పెద్దది వైరస్‌లు కూడా దగ్గరికి రావు



ఈ పండ్లలో విటమిన్ సి స్థాయి ఎక్కువగా ఉంటుంది. ఈ విటమిన్ వల్ల తెల్లరక్త కణాలు పెరుగుతాయి. రోగనిరోధక శక్తి బాగా పని చేస్తుంది. దీని వల్ల వైరస్, బ్యాక్టీరియా వల్ల వచ్చే ఇన్ఫెక్షన్ల నుంచి దూరంగా ఉండవచ్చు. లీచీలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలో కణాలను రక్షిస్తాయి. ఫ్రీ రాడికల్స్ దాడికి గురైన కణాలు బలహీనపడకుండా చూస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీని వల్ల వృద్ధాప్యం ఆలస్యం అవుతుంది. లీచీ తినడం వల్ల జీర్ణక్రియ మెరుగవుతుంది. అజీర్తి, మలబద్ధకం వంటి సమస్యలు తగ్గుతాయి. కడుపు హాయిగా ఉంటుంది. కడుపు నుంచి వెలువడే జ్యూసులు సమతుల్యంగా పని చేస్తాయి. ఫలితంగా జీవక్రియ సరిగా సాగుతుంది. లీచీ పండ్లు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఇవి రక్తంలో ఉండే చెడు కొలెస్ట్రాల్‌ను కరిగిస్తాయి. బీపీ స్థాయిని నియంత్రణలో ఉంచుతాయి. గుండెపై ఒత్తిడి తగ్గుతుంది. దీని వల్ల గుండె జబ్బులు వచ్చే అవకాశాలు తగ్గుతాయి. ఈ పండ్లలో కేలరీలు తక్కువగా ఉంటాయి. పోషకాలు మాత్రం ఎక్కువగా ఉంటాయి. ఇది బరువు తగ్గే వారు తినేందుకు మంచి ఆప్షన్. ఆకలి అదుపులో ఉంటుంది. శక్తి తగ్గకుండా ఉండేలా చేస్తుంది. లీచీ తినడం వల్ల రక్తప్రసరణ బాగా జరుగుతుంది. ఇందులో కాపర్, ఐరన్ ఎక్కువగా ఉంటాయి. ఈ ఖనిజాలు రక్తం ద్వారా ఆక్సిజన్ సరఫరా చక్కగా జరిగేలా చేస్తాయి. శరీర భాగాలన్నిటికీ రక్తం సరిగ్గా చేరుతుంది. వేసవిలో డీహైడ్రేషన్ సమస్యకు లీచీ మంచి పరిష్కారం. ఇందులో నీరు, ఎలక్ట్రోలైట్స్ ఎక్కువగా ఉంటాయి. వీటి వల్ల శరీరం తేమగా ఉంటుంది. అలసట అనిపించదు. శరీరం ఫ్రెష్‌గా ఉంటుంది. లీచీలో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు ఉండటం వల్ల చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. ఇది చర్మంపై పేరుకున్న మురికిని తొలగిస్తుంది, కాంతిని పెంచుతుంది. అంతేకాకుండా మొటిమలు, ఇతర చర్మ సమస్యలు కూడా తగ్గుముఖం పడతాయి. లీచీ పండ్లు తినడం వల్ల మన శరీరానికి చాలా మంచి జరుగుతుంది. ఇందులో పోషకాలు, యాంటీ ఆక్సిడెంట్లు, ఖనిజాలు సరైన మోతాదులో ఉంటాయి కాబట్టి వీటిని రోజూ తినడం చాలా మంచిది. తక్కువ క్యాలరీలు ఉండి ఎక్కువ ఆరోగ్యాన్నిచ్చే లీచీ పండ్లను అందరూ తరచుగా తినడానికి ప్రయత్నించాలి.

# ఈ పండు ఒక్కటి తింటే చాలు జబ్బులన్నీ దూరం క్షణంలో శక్తి రోజంతా హుషారుగా



సపోటా పండు ఆరోగ్యానికి అనేక లాభాలను ఇస్తుంది. ప్రతిరోజూ ఈ పండును ఆహారంలో చేర్చితే శరీరానికి అవసరమైన శక్తి, పోషకాలు అందుతాయి. జీర్ణక్రియ బాగా జరుగుతుంది. చర్మం, కళ్ళు, ఎముకల ఆరోగ్యం మెరుగవుతుంది. అన్ని వయసులవారు ఈ పండును నిత్యం తీసుకోవచ్చు.

**ఈ పండు ఒక్కటి తింటే చాలు జబ్బులన్నీ దూరం..! క్షణంలో శక్తి.. రోజంతా హుషారుగా..!**

సపోటా తీయగా రుచిగా ఉండే పండు. ఇది ఆరోగ్యానికి బాగా ఉపయోగపడుతుంది. రోజు సపోటా తింటే రోగాలు దరిచేరవు. శరీరానికి కావలసిన శక్తిని కూడా ఇస్తుంది. పిల్లల నుంచి పెద్దల వరకూ ఈ పండు తినవచ్చు. సపోటాలో విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఉన్నాయి. ఇవి శరీరానికి రక్షణగా పని చేస్తాయి. ఇన్‌ఫెక్షన్లు రాకుండా అడ్డుకుంటాయి. సపోటా లో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది జీర్ణం బాగా జరిగేలా చేస్తుంది. మలబద్ధకం ఉండే వారికి ఇది చాలా మంచిది. అజీర్ణం సమస్యలు తగ్గుతాయి. ఆహారం సరిగ్గా అరిగేలా సహాయపడుతుంది. విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు చర్మానికి ఎంతో అవసరం. ఇవి సపోటాలో పుష్కలంగా ఉంటాయి. చర్మం తేలికగా కళ తప్పకుండా ఉండటానికి ఇవి ఉపయోగపడతాయి. చర్మం కాంతివంతంగా కనిపించేందుకు సహాయపడతాయి. సపోటాలో పొటాషియం ఎక్కువగా ఉంటుంది. ఇది రక్తపోటును సమతుల్యంగా ఉంచుతుంది. బీపీ ఎక్కువగా ఉండే వారు తినడం వల్ల మంచి ఫలితం కనిపిస్తుంది. గుండె ఆరోగ్యం బాగుండటానికి కూడా ఇది సహాయపడుతుంది. ఉదయాన్నే సపోటా తింటే శరీరానికి తక్షణ శక్తి లభిస్తుంది. పని చేసే శక్తి పెరుగుతుంది. రోజంతా చురుకుగా ఉండేందుకు ఇది సహాయపడుతుంది. అలసట అనిపించకుండా ఉంటుంది. సపోటాలో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. దీనివల్ల రక్తంలో చక్కెర స్థాయి అదుపులో ఉంటుంది. అధిక బరువు ఉన్నవారికి ఇది అనుకూలంగా పనిచేస్తుంది. తక్కువగా తిన్నా తృప్తిగా అనిపిస్తుంది. ఈ పండులో కాల్షియం, ఫాస్ఫరస్, ఐరన్ ఉండటం వల్ల ఎముకలకు బలం వస్తుంది. దంతాలు గట్టిగా మారతాయి. శరీర నిర్మాణం బలంగా ఉండేందుకు ఇది సహాయపడుతుంది. వయస్సు పెరిగిన వారికీ ఇది మంచిది. సపోటాలో విటమిన్ ఎ, బీటా కెరోటిన్ బాగా ఉంటాయి. ఇవి కంటి ఆరోగ్యానికి ఎంతో అవసరం. చూపు బలంగా ఉండేందుకు ఇవి సహాయపడతాయి. కంటి పొడి సమస్యలు తగ్గుతాయి. ఎక్కువగా స్క్రీన్ చూస్తున్న వారికి ఈ పండు మేలు చేస్తుంది.

# వేసవిలో డీలా పడకుండా ఉండాలంటే ఈ డ్రింక్ తప్పకుండా తీసుకోవాల్సిందే



వేసవి వేడిని తట్టుకోవడానికి సహజమైన చల్లదనాన్ని అందించే ఆహారాలు తీసుకోవడం అవసరం. అలాంటి వాటిలో కీరదోసకాయ రసం చాలా ఉపయోగకరమైనది. ఇది శరీరాన్ని చల్లగా ఉంచడమే కాకుండా జీర్ణం, నిద్ర, ఒత్తిడి సమస్యల నుంచి ఉపశమనం ఇస్తుంది. పిల్లల నుంచి వృద్ధుల వరకు అందరికీ ఇది ఉపయోగపడుతుంది.

**వేసవిలో డీలా పడకుండా ఉండాలంటే ఈ డ్రింక్ తప్పకుండా తీసుకోవాల్సిందే**

వేసవి కాలంలో శరీరాన్ని చల్లబరిచే పండ్లు, కూరగాయలూ తీసుకోవడం చాలా ముఖ్యం. అలాంటి వాటిలో కీరదోసకాయ రసం ముఖ్యమైనది. ఈ రసం తాగడం వల్ల శరీరానికి మంచిగా చలువ కలుగుతుంది. వేడి కారణంగా కలిగే అనేక సమస్యలకు ఇది ఉపశమనం ఇస్తుంది. కీరదోసకాయ రసం తీసుకుంటే మన మెదడు చురుకుగా పని చేస్తుంది. మనసు ఏకాగ్రతగా మారుతుంది. జ్ఞాపకశక్తి మెరుగవుతుంది. చదువు నేర్చుకునే విద్యార్థులు దీనిని తాగితే మంచి ఫలితం పొందగలరు. మొబైల్, టీవీ, పని ఒత్తిడి వల్ల ఆలోచనలు తారుమారవుతున్న ఈ రోజుల్లో ఇది సహాయపడుతుంది. ఈ రసం మానసిక ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడుతుంది. ఎప్పుడూ టెన్షన్‌తో ఉండే వ్యక్తులు కీరదోసకాయ రసం తాగితే మానసిక ప్రశాంతత పొందగలరు. ఇది శరీరాన్ని ప్రశాంతంగా ఉంచుతుంది. నిద్ర కూడా బాగా వస్తుంది. రోజూ ఉదయాన్నే తీసుకుంటే ఎక్కువ ప్రయోజనం ఉంటుంది. కీరదోసకాయ రసంలో ఉండే పీచు, నీరు జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. భోజనం తిన్న తర్వాత అజీర్ణం, కడుపు నొప్పి, కాన్స్టిపేషన్ వంటి సమస్యలుంటే దీనిని తాగడం వల్ల ఉపశమనం కలుగుతుంది. చిన్నపిల్లలకూ పెద్దలకూ కూడా ఇది ఉపయోగపడుతుంది. ఈ రసం ఎముకల ఆరోగ్యానికి మంచిది. ఇందులో ఉన్న ఖనిజాలు ఎముకలను బలంగా ఉంచుతాయి. వయస్సు పెరిగేకొద్దీ ఎముకలు బలహీనమవుతుంటే కీరదోసకాయ రసం సహాయపడుతుంది. ఇది ప్రత్యేకంగా మహిళలకు ఉపయోగపడుతుంది. ఈ రసం గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. అధిక రక్తపోటు ఉన్నవారికి ఇది మంచిది. రక్త ప్రవాహాన్ని సరిచేస్తుంది. గుండెకు మేలు కలిగించే పోషకాలు ఇందులో ఉన్నాయి. ఇది గుండె సంబంధిత రుగ్మతల నివారణకు తోడ్పడుతుంది. కీరదోసకాయ రసం కండరాలకు బలం ఇస్తుంది. వ్యాయామం చేసే వారు దీన్ని తాగితే శరీరానికి శక్తి లభిస్తుంది. శారీరక శ్రమ పెరిగినప్పుడు ఈ రసం తాగితే అలసట తగ్గుతుంది.

# వంట చేయడానికి ఎక్కువ టైమ్ పడుతోందా ఈ కిచెన్ హ్యాక్స్ తెలిస్తే నిమిషాల్లో రెడీ



ఉద్యోగం చేసే ఆడవారికే కాదు ఇంటి పట్టున ఉండే లేడీస్ కూడా ఈ పేరు వింటే కంగారు పడతారు. అదే ఈ రోజు ఏం వంట చేయాలి? అని.. వంట చేయడం అంత సులభం కాదు. అందులోనూ ఇంట్లో కాలేజీలు, ఆఫీసులకు వెళ్లేవారు ఉంటే ఇక ఆ హడావిడి మామూలుగా ఉండదు. మండే వచ్చిందంటే మొదలయ్యే ఈ హంగామా మళ్లీ వారాంతం వరకు ఆడవారిని పరుగులు పెట్టిస్తుంటుంది. అందుకే ఈ టిప్స్ పాటిస్తే మీ వంట సమయం చాలా తేలికగా మారుతుంది... గంటల తరబడి కిచెన్ లో చెమటలు కక్కుతూ వంట చేయడం భారంగా మారుతోందా? అయితే, వంటగదిలో రోజువారీ పనులను సులభతరం చేసేందుకు కొన్ని సృజనాత్మక కిచెన్ హ్యాక్స్ గురించి మీరు తెలుసుకోవాల్సిందే. ఈ హ్యాక్‌లు సాధారణ పద్ధతులతో సమయాన్ని ఆదా చేయడమే కాకుండా వంట చేసే సమయాన్ని సంతోషంగా మార్చుతాయి.

### ఉల్లిపాయలను సులభంగా కట్ చేయడం

ఉల్లిపాయలను కత్తిరించేటప్పుడు కళ్లు మండే సమస్యను తప్పించుకోవడానికి ఒక సులభమైన ఉపాయం ఉంది. ఉల్లిపాయలను కట్ చేయడానికి ముందు వాటిని పది నిమిషాల పాటు ఫ్రీజర్‌లో ఉంచితే, కళ్లలో నీరు రాకుండా సులభంగా కత్తిరించవచ్చు. ఈ ట్రిక్ వంటగదిలో సమయాన్ని ఆదా చేయడమే కాకుండా ఇబ్బందిని తగ్గిస్తుంది.

### టమోటాల తొక్క తీయడం

టమోటాలను సాస్‌లు లేదా కూరల కోసం ఉపయోగించేటప్పుడు తొక్క తీయడం కొంత శ్రమతో కూడుకున్న పని. దీన్ని సులభతరం చేయడానికి, టమోటాలను ముందుగా ముప్పై సెకన్ల పాటు వేడి నీటిలో ముంచి, ఆ తర్వాత చల్లని నీటిలో వేయాలి. ఈ పద్ధతితో తొక్క సులభంగా ఊడిపోతుంది, సమయం మరియు శ్రమ రెండూ ఆదా అవుతాయి.

### వెల్లుల్లి సులభంగా ఒలిచే ఉపాయం

వెల్లుల్లి తొక్క తీయడం చాలా మందికి కష్టమైన పనిగా అనిపిస్తుంది. ఈ సమస్యను అధిగమించడానికి, వెల్లుల్లి గుండ్లను పది నుండి పదిహేను సెకన్ల పాటు మైక్రోవేవ్‌లో ఉంచితే తొక్క సులభంగా వచ్చేస్తుంది. ఈ సులభమైన ట్రిక్ వంటలో వేగాన్ని పెంచుతుంది.

### మసాలాలను తాజాగా ఉంచడం

మసాలా పొడులు ఎక్కువ కాలం తాజాగా ఉండాలంటే వాటిని సరైన రీతిలో నిల్వ చేయడం ముఖ్యం. మసాలాలను గాలి చొరబడని డబ్బాలలో ఉంచి, ఫ్రిజ్‌లో నిల్వ చేస్తే వాటి సుగంధం మరియు రుచి ఎక్కువ కాలం నిలిచి ఉంటాయి. ఈ హ్యాక్ మీ వంటలకు రుచిని జోడిస్తూ సమయాన్ని ఆదా చేస్తుంది.

### కూరగాయలను వేగంగా ఉడికించడం

కూరగాయలను త్వరగా ఉడికించడానికి, వాటిని చిన్న ముక్కలుగా కట్ చేసి, వేడి నీటిలో కొద్దిగా ఉప్పు వేసి ఉడికించడం ఉత్తమం. ఈ పద్ధతి వంట సమయాన్ని గణనీయంగా తగ్గిస్తుంది మరియు కూరగాయల రుచిని కాపాడుతుంది.

### అరటిపండ్లను తాజాగా ఉంచే ట్రిక్

అరటిపండ్లు త్వరగా పాడవకుండా ఉండాలంటే, వాటి కాడలను ప్లాస్టిక్ ర్యాప్‌తో చుట్టడం ఒక సులభమైన ఉపాయం. ఈ హ్యాక్ అరటిపండ్లను ఎక్కువ రోజులు తాజాగా ఉంచడంలో సహాయపడుతుంది, తద్వారా ఆహార వృథాను తగ్గిస్తుంది.

### గుడ్డును సులభంగా ఒలిచే పద్ధతి

ఉడికించిన గుడ్డును ఒలిచేటప్పుడు పెంకు సులభంగా రావాలంటే, గుడ్డును ఉడికించిన వెంటనే చల్లని నీటిలో వేసి, నీటిలో కొద్దిగా బేకింగ్ సోడా కలపాలి. ఈ పద్ధతి గుడ్డు పెంకును సులభంగా తొలగించడంలో సహాయపడుతుంది, సమయాన్ని ఆదా చేస్తుంది.

# పరిగడపున చెంచా నెయ్యి చేసే అద్భుతం ఈ వ్యాధులన్నింటికి చెక్ వారికి మాత్రం డేంజర్



నెయ్యి, భారతీయ వంటకాల్లో ఒక అద్భుతమైన పదార్థం, ఆరోగ్య ప్రయోజనాలతో కూడిన సూపర్‌ఫుడ్‌గా పిలువబడుతుంది. ఆయుర్వేదం ప్రకారం, ఉదయాన్నే ఖాళీ కడుపుతో నెయ్యి తీసుకోవడం వల్ల జీర్ణక్రియ మెరుగవడం నుండి రోగనిరోధక శక్తి పెరగడం వరకు అనేక లాభాలు ఉన్నాయి. అయితే, ఈ అలవాటు అందరికీ సరిపడకపోవచ్చు. ఖాళీ కడుపుతో నెయ్యి తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను, ఎవరు దీనిని తీసుకోకూడదనే విషయాలను వివరిస్తుంది. ఈ సమాచారం ఆరోగ్యవంతమైన జీవనశైలి కోసం మీకు మార్గదర్శకంగా ఉపయోగపడుతుంది. ఖాళీ కడుపుతో నెయ్యి తీసుకోవడం జీర్ణవ్యవస్థను ఉత్తేజపరుస్తుంది. నెయ్యిలోని బ్యూటైరిక్ ఆమ్లం గట్ ఆరోగ్యాన్ని పెంపొందిస్తుంది జీర్ణ ఎంజైమ్‌ల స్రావాన్ని ప్రోత్సహిస్తుంది. ఇది ఆహారాన్ని సులభంగా జీర్ణం చేయడానికి సహాయపడుతుంది, మలబద్ధకం వంటి సమస్యలను తగ్గిస్తుంది. ఉదయాన్నే ఒక చెంచా నెయ్యి తీసుకోవడం వల్ల రోజంతా జీర్ణక్రియ సాఫీగా జరుగుతుంది.

### రోగనిరోధక శక్తిని పెంచడం

నెయ్యిలో విటమిన్లు మరియు ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీర రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. ఖాళీ కడుపుతో నెయ్యి తీసుకోవడం వల్ల శరీరం ఇన్ఫెక్షన్లతో పోరాడే సామర్థ్యం పెరుగుతుంది. ఈ అలవాటు సీజనల్ జబ్బులను నివారించడంలో మరియు మొత్తం ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో సహాయపడుతుంది.

### శరీర శక్తిని పెంపొందించడం

నెయ్యిలోని మీడియం-చైన్ ఫ్యాటీ ఆమ్లాలు త్వరగా శక్తిగా మారతాయి. ఉదయాన్నే నెయ్యి తీసుకోవడం వల్ల శరీరానికి స్థిరమైన శక్తి లభిస్తుంది, ఇది రోజంతా చురుకుదనాన్ని నిర్వహించడంలో సహాయపడుతుంది. ఇది మెదడు స్పష్టతను మెరుగుపరచడంతో పాటు, అలసటను తగ్గిస్తుంది.

### చర్మం, జుట్టు ఆరోగ్యం

నెయ్యిలోని యాంటీఆక్సిడెంట్లు మరియు ఆరోగ్యకరమైన కొవ్వులు చర్మాన్ని పోషిస్తాయి, డ్రైనెస్ మరియు వృద్ధాప్య సంకేతాలను తగ్గిస్తాయి. ఖాళీ కడుపుతో నెయ్యి తీసుకోవడం చర్మానికి సహజమైన గ్లోను అందిస్తుంది. అదే విధంగా, జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో, జుట్టు రాలడాన్ని నివారించడంలో కూడా ఇది ఉపయోగపడుతుంది.

### ఎవరు నెయ్యి తీసుకోకూడదు?

ఖాళీ కడుపుతో నెయ్యి తీసుకోవడం అందరికీ సరిపడకపోవచ్చు. గుండె జబ్బులు, అధిక కొలెస్ట్రాల్, లేదా లాక్టోస్ ఇంటాలరెన్స్ ఉన్నవారు నెయ్యిని అతిగా తీసుకోవడం మానుకోవాలి. అలాగే, అధిక బరువు లేదా మధుమేహం ఉన్నవారు నెయ్యిని పరిమితంగా మాత్రమే తీసుకోవాలి. ఈ అలవాటును ప్రారంభించే ముందు వైద్యుల సలహా తీసుకోవడం ఉత్తమం

# ఏ విటమిన్ తక్కువైనా మీ జుట్టుకు తిప్పలు తప్పవు బలంగా, ఆరోగ్యంగా ఉండాలంటే ఇవి తీసుకోవాల్సిందే



జుట్టు ఆరోగ్యం కోసం కొన్ని ముఖ్యమైన విటమిన్స్ తప్పనిసరిగా తీసుకోవాలి. ఇవి శరీరానికి శక్తిని ఇచ్చే ప్రక్రియలతో పాటు జుట్టు కుదుళ్లను బలంగా ఉంచేందుకు కూడా సహాయపడతాయి. ఇప్పుడు వాటి గురించి తెలుసుకుందాం. పొడిబారిన జుట్టు సమస్యతో బాధపడేవారు జింక్ ఉపయోగాన్ని తప్పనిసరిగా గుర్తించాలి. జుట్టు మృదువుగా మారే ప్రక్రియలో జింక్ కీలక పాత్ర పోషిస్తుంది. శరీరంలో జింక్ స్థాయి తక్కువగా ఉంటే జుట్టు బలహీనంగా మారుతుంది. అందుకే జింక్ ఉండే ఆహారాలను నిత్యం తీసుకోవడం మంచిది. విటమిన్ సి లాగే విటమిన్ ఇ కూడా జుట్టుపై ప్రభావాన్ని చూపుతుంది. ఆక్సిడేటివ్ స్ట్రెస్ ను తగ్గించే శక్తి దీనిలో ఉంటుంది. ఇది జుట్టు కుదుళ్లను రక్షిస్తుంది. దెబ్బతిన్న కుదుళ్లు మళ్లీ బలంగా మారేలా చేస్తుంది. దీని వల్ల జుట్టు రాలడం తగ్గుతుంది. విటమిన్ డి సమృద్ధిగా ఉన్నప్పుడు జుట్టు ఎదుగుదల మెరుగవుతుంది. కొన్ని అధ్యయనాలు కూడా దీన్ని సమర్థించాయి. కొత్త కుదుళ్లు తలపై ఏర్పడేందుకు ఇది సహాయపడుతుంది. రోజూ కొంత సూర్యరశ్మిని తీసుకోవడం ద్వారా శరీరానికి విటమిన్ డి అందుతుంది. జుట్టు పలచబడటం, ఊడటం లాంటి సమస్యలకు విటమిన్ లోపాలే కారణమవుతాయి. అలాంటి లోపాలను సరిదిద్దేందుకు కొన్ని సప్లిమెంట్స్ అవసరం అవుతాయి. వీటిని డాక్టర్ల సూచన మేరకు తీసుకోవడం మంచిది. ఈ సప్లిమెంట్స్ ద్వారా శరీరంలో అవసరమైన విటమిన్స్ సమతుల్యంగా చేరతాయి. జుట్టుకు మేలు చేసే విటమిన్స్ లో విటమిన్ బి7 కూడా ముఖ్యమైనది. ఇది కుదుళ్ల బలాన్ని పెంచుతుంది. జుట్టు ఎదుగుదలలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది. బయోటిన్ అనే రూపంలో ఈ విటమిన్ అందుబాటులో ఉంటుంది. ఈ విటమిన్ ఉన్న ఆహార పదార్థాలు తీసుకుంటే జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది. శరీరంలో ఐరన్ అవసరమైనంతగా పనిచేయాలంటే విటమిన్ సి ఉండాలి. ఐరన్ శోషణకు ఇది తోడ్పడుతుంది. విటమిన్ సి లోపం వల్ల ఐరన్ సమర్థవంతంగా పని చేయకపోవచ్చు. జుట్టు ఎదుగుదలకు ఇది అవసరం. ఫలితంగా జుట్టు ఆరోగ్యం మెరుగవుతుంది. విటమిన్ సి జుట్టు కుదుళ్లను కాపాడుతుంది. బలహీనంగా ఉన్న కుదుళ్లను బలంగా మారుస్తుంది. జుట్టు పాడవకుండా చూసుకుంటుంది. జుట్టు బాగా పెరగాలంటే కుదుళ్లు బలంగా ఉండాలి. కాబట్టి విటమిన్ సి తీసుకోవడం చాలా అవసరం. ఈ విటమిన్లు సరైన మోతాదులో శరీరానికి చేరితే జుట్టు ఆరోగ్యం బాగుంటుంది. ఏ విటమిన్ తక్కువైనా జుట్టు సమస్యలు వస్తాయి. అందుకే డాక్టర్ సలహాతో సరైన ఆహారం తీసుకోవాలి. అప్పుడే జుట్టు బలంగా, పొడిబారకుండా, ఆరోగ్యంగా ఉంటుంది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సమాచారం ప్రకారం ఇక్కడ తెలియజేయడమైనది. ఆరోగ్యరీత్యా ఎలాంటి సమస్యలు ఉన్నానేరుగా వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది)

# ఈ పండు ఒక్కటి తింటే చాలు జబ్బులన్నీ దూరం క్షణంలో శక్తి రోజంతా హుషారుగా

# ప్రతి రోజూ బ్రేక్‌ఫాస్ట్‌లో ఓట్స్ తింటే ఏమవుతుందో తెలుసా తప్పక తెలుసుకోండి



ఓట్స్‌లో ఉండే బీటా-గ్లూకాన్ అనే కరిగే ఫైబర్లు కొలెస్ట్రాల్ స్థాయిలను, ముఖ్యంగా కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయని అధ్యయనాలు చెబుతున్నాయి. దీంతోపాటు మంచి కొలెస్ట్రాల్ ను పెంచి గుండె జబ్బులను తగ్గించేందుకు కూడా కీలక పాత్ర పోషిస్తుంది. రోజు ఉదయం పూట ఓట్స్ తినడం వల్ల గుండె ఇటీవల కాలంలో ఓట్స్ వాడకం బాగా పెరిగింది. చాలా మంది ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో ఓట్స్‌ని ఎక్కువగా తింటున్నారు. పైగా పోషకాహార నిపుణులు, వైద్యులు కూడా ఓట్స్ మంచివని చెబుతున్నారు. ఓట్స్‌లో ప్రొటీన్‌లు, కార్బోహైడ్రేట్‌లు, పొటాషియం, ఐరన్, విటమిన్ బీ6, మెగ్నీషియం, కాల్షియం వంటివి సమృద్ధిగా లభిస్తాయి. అందుకే ఓట్స్‌ని ఆరోగ్యకరమైన బ్రేక్‌ఫాస్ట్‌గా చాలా మంది ఫాలో అవుతున్నారు. అయితే, మంచివని ఓట్స్‌ని రోజూ తింటున్నారా..? అయితే ఈ విషయాలు తప్పక తెలుసుకోండి.. ఓట్స్ లో ఫాస్ఫరస్, మెగ్నీషియం, ఐరన్, జింక్, ఫోలేట్, విటమిన్ బి 1, విటమిన్ బి 5 వంటి ముఖ్యమైన విటమిన్లు ఉంటాయి. ఓట్స్‌లో ఉండే బీటా-గ్లూకాన్ అనే కరిగే ఫైబర్లు కొలెస్ట్రాల్ స్థాయిలను, ముఖ్యంగా కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయని అధ్యయనాలు చెబుతున్నాయి. దీంతోపాటు మంచి కొలెస్ట్రాల్ ను పెంచి గుండె జబ్బులను తగ్గించేందుకు కూడా కీలక పాత్ర పోషిస్తుంది. రోజు ఉదయం పూట ఓట్స్ తినడం వల్ల గుండె సమస్యలు రాకుండా ఉంటాయని వైద్య నిపుణులు అంటున్నారు. ఓట్స్‌లోని కరిగే ఫైబర్లు రక్తంలో గ్లూకోజ్ శోషణను నెమ్మదిస్తాయి. తద్వారా రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరీకరించడంలో సహాయపడతాయి. డయాబెటిస్ ఉన్నవారికి, డయాబెటిస్ వచ్చే ప్రమాదం ఉన్నవారికి ఇది చాలా మంచిది. ఇది భోజనం తర్వాత రక్తంలో చక్కెర స్థాయిలు పెరగకుండా నిరోధిస్తుంది. కరిగే, కరగని ఫైబర్లు ఓట్స్‌లో ఉంటాయి. ఇది జీర్ణక్రియకు సహాయపడుతుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది.

**వీరుడా వందనం.. పాకిస్తాన్‌తో పోరులో దేశ సేవకు అమరుడైన మురళీ నాయక్**

ఓట్స్‌ను క్రమం తప్పకుండా తినడం వల్ల కేలరీలు తీసుకోవడం తగ్గుతుంది. తద్వారా బరువు నియంత్రణలో ఉంటుంది. రోజు ఉదయాన్నే అల్పాహారంలో భాగంగా ఓట్స్ తీసుకోవడం వల్ల సులువుగా బరువు తగ్గుతారని నిపుణులు చెబుతున్నారు. ఓట్స్‌లో సపోనిన్లు అనే సమ్మేళనాలు ఉంటాయి. ఇవి చర్మ సమస్యలైన ఎక్జిమా, సోరియాసిస్ వంటి వాటిని దూరం చేస్తాయి

# మిగిలిపోయిన అన్నంతో చీజీ రైస్ బాల్స్ ఇలా చేస్తే ప్లేట్ ఖాళీ చేస్తార



వంటగదిలో మిగిలిపోయిన అన్నాన్ని వృథా చేయకుండా, రుచికరమైన చీజీ రైస్ బాల్స్‌గా మార్చే సులభమైన రెసిపీని తెలుసుకుందాం. ఈ వంటకం సాధారణ పదార్థాలతో తయారవుతుంది, సమయాన్ని ఆదా చేస్తుంది పిల్లల నుండి పెద్దల వరకు అందరికీ ఇష్టమైన స్నాక్‌గా నిలుస్తుంది. ఏడు సులభమైన స్టెప్స్ తో ఈ రెసిపీ తయారు చేయడం ఎంతో సులభం. అంతేకాదు ఆహార వృథాను తగ్గించడంలో కూడా ఇది సహాయపడుతుంది. ఈ రెసిపీని తయారు చేయడానికి మొదటగా వంటగదిలో మిగిలిపోయిన అన్నాన్ని సేకరించడం ముఖ్యం. ఇది సాదా అన్నం కావచ్చు లేదా కూరగాయలు కలిపిన అన్నం కావచ్చు. అన్నం కొంచెం పొడిగా ఉంటే, అది రైస్ బాల్స్ తయారీకి బాగా సరిపోతుంది. ఈ దశలో అన్నాన్ని ఒక పెద్ద గిన్నెలోకి తీసుకుని, దానిని చేతితో కొద్దిగా విరిచి మెత్తగా చేయాలి, తద్వారా ఇతర పదార్థాలతో కలపడం సులభమవుతుంది.

### రుచికరమైన పదార్థాలను జోడించడం

అన్నంలో రుచిని పెంచడానికి, సన్నగా తరిగిన ఉల్లిపాయలు, క్యారెట్, బీన్స్ లేదా ఇతర కూరగాయలను జోడించాలి. ఈ కూరగాయలు మిశ్రమానికి క్రంచీ టెక్స్చర్‌ను అందిస్తాయి. అలాగే, కొద్దిగా ఉప్పు, మిరియాల పొడి, మరియు గరం మసాలా వంటి సుగంధ ద్రవ్యాలు చల్లితే రుచి మరింత ఆకర్షణీయంగా మారుతుంది. ఈ దశలో అన్ని పదార్థాలను బాగా కలపడం ముఖ్యం, తద్వారా రుచి సమానంగా వ్యాపిస్తుంది.

### చీజ్‌తో రుచిని పెంచడం

ఈ రెసిపీకి ప్రత్యేక ఆకర్షణ చీజ్. మొజారెల్లా లేదా చెడ్డార్ చీజ్‌ను తురిమి అన్నం మిశ్రమంలో కలపాలి. చీజ్ రైస్ బాల్స్‌కు క్రీమీ టెక్స్చర్ మరియు రిచ్ రుచిని జోడిస్తుంది. చీజ్‌ను మిశ్రమంలో సమానంగా కలిపితే, బాల్స్ వేయించినప్పుడు లోపల మెత్తగా, బయట క్రిస్పీగా ఉంటాయి, ఇది స్నాక్‌ను మరింత ఆకర్షణీయంగా చేస్తుంది.

### మిశ్రమాన్ని బాల్స్ చుట్టడం

మిశ్రమం సిద్ధమైన తర్వాత, దానిని చిన్న చిన్న బాల్స్ గా చుట్టడం తదుపరి దశ. చేతులను కొద్దిగా నీటితో తడిచేసుకుంటే మిశ్రమం అంటుకోకుండా సులభంగా బాల్స్ గా చుట్టవచ్చు. బాల్స్ గా చిన్నగా ఉండేలా చూసుకోవాలి, తద్వారా అవి సమానంగా వేగుతాయి మరియు సర్వ్ చేయడానికి అనుకూలంగా ఉంటాయి. ఈ దశలో మిశ్రమాన్ని గట్టిగా నొక్కి ఆకారం ఇవ్వడం ముఖ్యం.

### బ్రెడ్‌క్రంబ్స్‌తో కోటింగ్ చేయడం

రైస్ బాల్స్‌ను క్రిస్పీగా మార్చడానికి, వాటిని బ్రెడ్‌క్రంబ్స్‌తో కోట్ చేయాలి. ముందుగా, బాల్స్ గా కొట్టిన గుడ్డు లేదా కార్న్‌ఫ్లోర్ మిశ్రమంలో ముంచి, ఆ తర్వాత బ్రెడ్‌క్రంబ్స్‌లో రోల్ చేయాలి. ఈ కోటింగ్ బంతులుగా గోల్డెన్ క్రస్ట్‌ను అందిస్తుంది మరియు వేయించినప్పుడు అదనపు క్రంచీనెస్‌ను జోడిస్తుంది.

### రైస్ బాల్స్‌ను వేయించడం

తయారుచేసిన రైస్ బాల్స్‌ను మీడియం వేడి నూనెలో లోతుగా వేయించాలి. నూనె చాలా వేడిగా ఉంటే బయట కాలిపోయే అవకాశం ఉంది, కాబట్టి వేడిని నియంత్రించడం ముఖ్యం. వీటిని జాగ్రత్తగా నూనెలో వేసి, అన్ని వైపులా గోల్డెన్ బ్రౌన్ రంగు వచ్చేవరకు వేయించాలి. వేగిన తర్వాత, వాటిని కాగితపు టవల్‌పై ఉంచి అదనపు నూనెను తొలగించాలి.

### సాస్‌తో సర్వ్ చేయడం

చీజీ రైస్ బాల్స్‌ను రుచికరమైన సాస్‌తో సర్వ్ చేయడం ఈ వంటకానికి అదనపు ఆకర్షణను జోడిస్తుంది. టమోటా కెచప్, మయోన్నైస్, లేదా స్పైసీ చట్నీ వంటి సాస్‌లు ఈ స్నాక్‌కు బాగా సరిపోతాయి. వేడిగా ఉన్న రైస్ బాల్స్‌ను సాస్‌తో ప్లేట్‌లో అందంగా అలంకరించి సాయంత్రం టీ సమయంలో లేదా పార్టీలలో సర్వ్ చేయవచ్చు, ఇది అందరినీ ఆకట్టుకుంటుంది.

# అవిసె గింజలు రోజూ తింటే ఆ వ్యాధి నయమవుతుందా వైద్యులు ఏమంటున్నారు



అవిసె గింజలు, ఆరోగ్య ప్రయోజనాలతో కూడిన సూపర్‌ఫుడ్‌గా పిలుస్తారు. ఇవి మన ఆహారంలో చేర్చుకోవడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలను నివారించవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు, ఫైబర్, లిగ్నాన్స్ వంటి పోషకాలతో నిండిన ఈ గింజలు గుండె ఆరోగ్యం నుండి మధుమేహ నియంత్రణ వరకు అనేక విధాలుగా ఉపయోగపడతాయి. ముఖ్యంగా మధుమేహం ఉన్నవారికి ఈ గింజలు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. అవిసె గింజల ఆరోగ్య ప్రయోజనాలను వాటిని ఆహారంలో ఎలా చేర్చుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం.. అవిసె గింజలు మధుమేహం ఉన్నవారికి గొప్ప ఆహార ఎంపికగా పనిచేస్తాయి. ఈ గింజల్లోని అధిక ఫైబర్ కంటెంట్ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఫైబర్ ఆహారంలోని చక్కెర శోషణను నెమ్మదిస్తుంది, దీనివల్ల రక్త గ్లూకోస్ స్థాయిలు అకస్మాత్తుగా పెరగవు. కొన్ని పరిశోధనల ప్రకారం, రోజూ 10 గ్రాముల అవిసె గింజల పొడిని తీసుకోవడం వల్ల టైప్-2 మధుమేహం ఉన్నవారిలో ఫాస్టింగ్ బ్లడ్ షుగర్ స్థాయిలు గణనీయంగా తగ్గుతాయి. ఈ గింజలు ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరచడంలో కూడా సహాయపడతాయి, ఇది మధుమేహ నిర్వహణలో కీలకం.

### గుండె ఆరోగ్యానికి మేలు

అవిసె గింజల్లో ఆల్ఫా-లినోలెనిక్ ఆమ్లం, ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లం రూపంలో పుష్కలంగా ఉంటుంది, ఇది గుండె ఆరోగ్యాన్ని పెంపొందిస్తుంది. ఈ గింజలు చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతాయి. రోజూ అవిసె గింజలను తీసుకోవడం వల్ల రక్తపోటు తగ్గుతుందని పరిశోధనలు సూచిస్తున్నాయి, ముఖ్యంగా ప్రీ-డయాబెటిక్ రోగులలో సిస్టాలిక్ రక్తపోటు గణనీయంగా తగ్గుతుంది. ఈ గింజల్లోని లిగ్నాన్స్ మరియు ఫైబర్ గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి, ఇవి గుండె సంబంధిత సమస్యల నివారణకు సహజమైన మార్గంగా పనిచేస్తాయి.

### జీర్ణక్రియ బరువు నియంత్రణ

అవిసె గింజల్లో ద్రావణీయ మరియు ద్రావణీయం కాని ఫైబర్ అధికంగా ఉంటుంది, ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది మరియు మలబద్ధకం సమస్యను తగ్గిస్తుంది. ఈ ఫైబర్ ఆకలిని నియంత్రిస్తూ ఎక్కువసేపు కడుపు నిండిన భావనను కలిగిస్తుంది, ఇది బరువు నియంత్రణకు సహాయపడుతుంది. అధిక బరువు లేదా ఊబకాయం ఉన్నవారికి అవిసె గింజలు ఆహారంలో చేర్చుకోవడం వల్ల శరీర బరువు మరియు బాడీ మాస్ ఇండెక్స్ తగ్గుతాయని అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఈ గింజలు జీవక్రియను మెరుగుపరచడంతో పాటు, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహిస్తాయి.

### క్యాన్సర్ నివారణలో సహాయం

అవిసె గింజల్లో లిగ్నాన్స్ అనే శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి, ఇవి క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధిస్తాయి. ముఖ్యంగా రొమ్ము క్యాన్సర్, పెద్దప్రేగు క్యాన్సర్ వంటి కొన్ని రకాల క్యాన్సర్‌ల ప్రమాదాన్ని తగ్గించడంలో ఈ గింజలు సహాయపడతాయని అధ్యయనాలు సూచిస్తున్నాయి. లిగ్నాన్స్ కణాల మరణాన్ని ప్రేరేపిస్తాయి మరియు గడ్డలకు రక్త సరఫరాను తగ్గిస్తాయి, ఇది క్యాన్సర్ వ్యాప్తిని నిరోధిస్తుంది. అవిసె గింజలను రోజూ తీసుకోవడం వల్ల క్యాన్సర్ చికిత్సలో ఉపయోగించే కీమోథెరపీ మందుల సామర్థ్యాన్ని కూడా పెంచుతుంది.

### చర్మం జుట్టు ఆరోగ్యం

అవిసె గింజల్లోని ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు మరియు యాంటీఆక్సిడెంట్లు చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఈ గింజలు చర్మంలో తేమను నిలుపుకోవడం, చర్మం యొక్క ఒరిగిపోవడం మరియు సున్నితత్వాన్ని తగ్గించడం వంటి ప్రయోజనాలను అందిస్తాయి. అవిసె గింజలను ఆహారంలో చేర్చుకోవడం వల్ల గాయాలు త్వరగా నయం అవుతాయి మరియు చర్మం సహజమైన గ్లోను పొందుతుంది. అదే విధంగా, ఈ గింజల్లోని పోషకాలు జుట్టు ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయి, జుట్టు రాలడాన్ని తగ్గిస్తాయి మరియు జుట్టును బలంగా మారుస్తాయి.

### ఎలా తీసుకోవాలి?

అవిసె గింజల పూర్తి ప్రయోజనాలను పొందడానికి, వాటిని సరైన రూపంలో తీసుకోవడం ముఖ్యం. మొత్తం గింజలు జీర్ణం కావడం కష్టం కాబట్టి, వాటిని పొడి చేసి తీసుకోవడం ఉత్తమం. ఈ పొడిని స్మూతీలు, పెరుగు, సలాడ్‌లు లేదా చపాతీ పిండిలో కలిపి తీసుకోవచ్చు. రోజుకు 1-2 టీస్పూన్ల అవిసె గింజల పొడి తీసుకోవడం సురక్షితం మరియు ప్రయోజనకరం. అయితే, మధుమేహ మందులు తీసుకునే వారు లేదా రక్తపోటు సమస్యలు ఉన్నవారు ఈ గింజలను ఆహారంలో చేర్చే ముందు వైద్యుల సలహా తీసుకోవడం మంచిది, ఎందుకంటే అవిసె గింజలు కొన్ని మందులతో సంకర్షణ చెందవచ్చు

# మామిడి పండు తొక్కలో షాకింగ్ బెనిఫిట్స్ దీంతో ఏమేం చేయొచ్చో తెలిస్తే ఇంకెప్పుడూ పడేయరు



వేసవిలో దొరికే మ్యాజికల్ ఫ్రూట్ ఏది అంటే మామిడి పళ్లే అంటారు. రుచికి రుచి ఆరోగ్యానికి ఆరోగ్యం ఇవ్వడమే కాకుండా దీని వల్ల ఇంకా ఎన్నో ప్రయోజనాలున్నాయి. మామిడి పండు తినేసి తొక్కను పడేస్తుంటాం. కానీ, తొక్కతో కూడా కొన్ని రుచికరమైన రెసిపీలను తయారు చేయొచ్చు. దీని రుచి పండు రేంజ్ కు ఏమాత్రం తీసిపోదు. అవేంటో చూద్దాం.. మామిడి సీజన్‌లో మనం ఎక్కువగా పండు గుజ్జును ఆస్వాదిస్తాం, కానీ తొక్కలను విసిరేస్తాం. అయితే, ఈ మామిడి తొక్కలతో రుచికరమైన సృజనాత్మక వంటకాలను తయారు చేయడానికి ఏడు సులభమైన రెసిపీలను పరిచయం చేస్తుంది. చట్నీలు, జామ్‌లు, రిఫ్రెషింగ్ డ్రింక్స్ మరియు స్వీట్‌ల వరకు, ఈ రెసిపీలు వంటగదిలో సమయాన్ని ఆదా చేస్తూ కొత్త రుచులను అందిస్తాయి. ఈ వంటకాలు సాధారణ పదార్థాలతో తయారవుతాయి, ఆరోగ్యానికి మేలు చేస్తాయి ఆహార వృథాను తగ్గిస్తాయి.

### మామిడి తొక్క చట్నీ

మామిడి తొక్కలతో స్పైసీ చట్నీ తయారు చేయడం ఒక అద్భుతమైన ఆలోచన. తొక్కలను చిన్న ముక్కలుగా కట్ చేసి, వెల్లుల్లి, ఆవాలు, ఎండుమిర్చి, కొద్దిగా చక్కెరతో కలిపి వేడి నూనెలో వేయించితే రుచికరమైన చట్నీ సిద్ధమవుతుంది. ఈ చట్నీ అన్నం, ఇడ్లీ, దోసెలతో సర్వింగ్ చేయడానికి అనువైనది మరియు తొక్కల్లోని ఫైబర్ జీర్ణక్రియకు సహాయపడుతుంది.

### మామిడి తొక్క జామ్

మామిడి తొక్కలను ఉపయోగించి తీపి జామ్ తయారు చేయడం మరొక సులభమైన రెసిపీ. తొక్కలను బాగా కడిగి, మెత్తగా గ్రైండ్ చేసి, చక్కెర, నిమ్మరసంతో కలిపి మందమైన అంటున ఉడికించాలి. ఈ జామ్ రొట్టె, చపాతీ లేదా టోస్ట్‌పై స్ప్రెడ్ చేసి ఆస్వాదించవచ్చు. ఇది తొక్కల్లోని విటమిన్ సి యాంటీఆక్సిడెంట్లను సంరక్షిస్తూ రుచిని అందిస్తుంది.

### మామిడి తొక్క టీ

మామిడి తొక్కలతో రిఫ్రెషింగ్ టీ తయారు చేయడం ఆరోగ్యానికి మేలు చేసే ఆలోచన. తొక్కలను ఎండబెట్టి, మెత్తగా పొడి చేసి, వేడి నీటిలో వేసి కాసేపు ఉడకనివ్వాలి. ఈ టీకి కొద్దిగా తేనె లేదా చక్కెర జోడించి సిప్ చేయవచ్చు. ఈ హెర్బల్ టీ శరీరంలోని విష పదార్థాలను తొలగించడంలో సహాయపడుతుంది మరియు రోగనిరోధక శక్తిని పెంచుతుంది.

### మామిడి తొక్క పచ్చడి

మామిడి తొక్కలతో సాంప్రదాయ పచ్చళ్లు తయారు చేయడం ఆహార ప్రియులకు అద్భుతమైన ఎంపిక. తొక్కలను చిన్న ముక్కలుగా కట్ చేసి, ఆవాలు పొడి, ఉప్పు, మిరప పొడి, నూనెతో కలిపి కొన్ని రోజులు ఎండలో ఉంచితే రుచికరమైన అచార్ సిద్ధమవుతుంది. ఈ అచార్ భోజనానికి అదనపు రుచిని జోడిస్తుంది మరియు ఎక్కువ రోజులు నిల్వ ఉంటుంది.

### మామిడి తొక్క స్మూతీ

మామిడి తొక్కలతో ఆరోగ్యకరమైన స్మూతీ తయారు చేయడం సులభమైన రిఫ్రెషింగ్ రెసిపీ. తొక్కలను బాగా కడిగి, పెరుగు, తేనె, మరియు ఇతర పండ్లతో కలిపి బ్లెండ్ చేయాలి. ఈ స్మూతీ విటమిన్లు మరియు ఫైబర్‌తో నిండి ఉంటుంది, ఉదయం లేదా సాయంత్రం స్నాక్‌గా ఆదర్శంగా ఉంటుంది.

### మామిడి తొక్క క్యాండీ

మామిడి తొక్కలతో తీపి క్యాండీ తయారు చేయడం పిల్లలు మరియు పెద్దలకు ఇష్టమైన ట్రీట్. తొక్కలను సన్నగా కట్ చేసి, చక్కెర సిరప్‌లో ఉడికించి, ఎండబెట్టాలి. ఈ క్యాండీ సహజమైన తీపిని అందిస్తుంది మరియు ఆరోగ్యకరమైన స్నాక్‌గా ఉపయోగపడుతుంది.

# ఇవి మీ ఇంట్లో ఉంటే అదృష్టం మీ వెంటే ఇక తిరుగులేదు డబ్బే డబ్బు

ఇంట్లో చేపల్ని పెంచే అలవాటు చాలా మందిలో ఉంటుంది. ముఖ్యంగా అక్వేరియంలో రంగు రంగుల చేపలు ఉండటం చూడటానికి బాగుంటుంది. కానీ కొన్ని ప్రత్యేకమైన చేపలు ఉంటే అదృష్టం కూడా కలిసివస్తుందని వాస్తు నిపుణులు చెబుతున్నారు. ఇప్పుడు వాటి గురించి తెలుసుకుందాం. డ్రాగన్ ఫిష్ ఇంట్లో పెంచితే మంచి ఫలితాలు వస్తాయని నమ్మకం ఉంది. వాస్తు ప్రకారం ఈ చేప సంపదను ఆకర్షిస్తుందని చెబుతారు. దాంతో పాటు ఇంట్లో శ్రేయస్సు పెరుగుతుంది. గోల్డ్ ఫిష్ ఉండటం వల్ల ఇంట్లో ప్రశాంతత వస్తుంది. అదృష్టం కూడా కలుగుతుంది. దీని వల్ల ధనసంపత్తి పెరిగే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఆర్థిక ఇబ్బందులు రావు అని కూడా అంటున్నారు. బ్లాక్ మూర్ గోల్డ్ ఫిష్.. ఇది ఇంట్లో ఉన్నప్పుడు పాజిటివ్ ఎనర్జీ పెరుగుతుంది. చెడు దృష్టి ప్రభావం తగ్గుతుంది. ప్రశాంతతతో పాటు ఇంట్లో మంచి వాతావరణం ఏర్పడుతుంది. అదృష్టం కలగడం సహజమే అని అంటున్నారు. కోయ్ ఫిష్ ఇంట్లో పెంచితే అదృష్టం వస్తుందని నమ్మకం ఉంది. ఇది పాజిటివ్ శక్తిని తీసుకురాగలదు. ఈ చేప ధన లాభానికి తోడ్పడుతుంది. ఇల్లు ఆనందంగా మారుతుంది. ఫ్లవర్ హార్న్ ఫిష్.. ఈ చేపల్ని ఇంట్లో పెంచితే అదృష్టం చేకూరుతుంది. ఫెంగ్ షుయ్ లో కూడా ఈ చేపలను మంచి సంకేతంగా చెబుతారు. ఇది ఇంటికి శాంతిని తీసుకురాగలదు. మొల్లీస్ చేపలు.. నలుపు రంగు లేదా సిల్వర్ రంగులో ఉండే మొల్లీస్ చేపలు ఇంట్లో ఉన్నప్పుడు సానుకూల శక్తి చుట్టూ వ్యాపిస్తుంది. ఇంట్లో నిండుగా శుభ వాతావరణం ఏర్పడుతుంది. ఆర్థిక సమస్యలు తగ్గుతాయని చెబుతారు. ఏంజెల్ చేపలు ఇంట్లో ఉంటే మంచి అందం వస్తుంది. ఇంకా ప్రశాంతంగా అనిపిస్తుంది. అదృష్టం కూడా వస్తుందంటారు. వీటిని ఇంట్లో ఉంచితే వాతావరణం కూడా కూల్‌గా ఉంటుందట. బెట్టా ఫిష్ చాలా అందంగా కనిపిస్తాయి. ఈ చేప ధైర్యానికి ప్రతీకగా చెప్పబడుతుంది. ఇంట్లో ఉండటం వల్ల ధైర్యంగా ఉండే శక్తి పెరుగుతుంది. అదృష్టం



కూడా వెంట పడుతుంది. సానుకూలత చుట్టూ ఏర్పడుతుంది. ఇలాంటి చేపలను ఇంట్లో పెంచితే మనసుకు శాంతి, డబ్బు లాభం, అదృష్టం కలుగుతాయని చాలా మంది నమ్ముతారు. కానీ వాటిని బాగా చూసుకోవాలి. వాటికి కావలసిన శుభ్రత, తిండి పెట్టాలి. అప్పుడే ఆ మంచి ఫలితాలు నిజంగా వస్తాయి.

# ఈ పండ్లు చిన్నగున్నా మీ చర్మాన్ని మాత్రం యవ్వనంగా ఉంచుతాయి



వేసవి కాలంలో చర్మం బాగా ప్రభావితమవుతుంది. ఎక్కువ ఉష్ణోగ్రతల వల్ల చర్మం పొడిబారిపోయి మంట వస్తుంది. కానీ సరైన ఆహారం తీసుకుంటే చర్మాన్ని చల్లబరచుకోవచ్చు. వేసవిలో శరీరం హైడ్రేట్ గా ఉండటం చాలా అవసరం. అలాంటి తేమ ఉండే ఆహారాలు తీసుకుంటే చర్మం మెరిసిపోతుంది. ఎండకు తట్టుకోగల శక్తి కూడా పెరుగుతుంది. పుచ్చకాయ వేసవిలో అత్యంత ముఖ్యమైన పండు. ఇది శరీరానికి తేమను అందిస్తుంది. ఇందులో విటమిన్-ఎ, బి, సి ఉంటాయి. ఇవి చర్మాన్ని తాజాగా ఉంచుతాయి. వేసవిలో ఎక్కువ చెమట వస్తుంది. అప్పుడు ఈ పండు తినడం వల్ల శరీరంలోని నీరు తగ్గకుండా ఉంటుంది. చర్మం పొడిబారకుండా ఉండి ఆరోగ్యంగా కనిపిస్తుంది. టమాటోలో లైకోపీన్ అనే ముఖ్యమైన పదార్థం ఉంటుంది. ఇది చర్మాన్ని ఎండ నుంచి రక్షించడంలో సహాయపడుతుంది. రోజూ టమాటోను ఆహారంలో భాగంగా తీసుకుంటే చర్మం మెరుస్తూ ఉంటుంది. బయట తిరిగే వారు దీన్ని తప్పకుండా తీసుకోవాలి. ఇది సహజమైన సన్ స్క్రీన్ లా పని చేస్తుంది. పెరుగు తినడం వల్ల కడుపు శుద్ధి అవుతుంది. ఇందులో ఉండే ప్రోబయోటిక్స్ వల్ల గట్ కి మేలు కలుగుతుంది. ఇది శరీరంపై మంచి ప్రభావం చూపుతుంది. కడుపు శుద్ధి అవడం వల్ల చర్మం మీద కూడా ప్రకాశం కనిపిస్తుంది. వేసవిలో రోజూ పెరుగు తినడం వల్ల శరీరం చల్లగా ఉండి చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. బెర్రీ పండ్లలో యాంటీఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ అనే హానికర పదార్థాలను తగ్గిస్తాయి. చర్మాన్ని లోపల నుంచి రక్షిస్తాయి. ఇంకా ఈ పండ్ల వల్ల చర్మంలో కొల్లాజెన్ ఉత్పత్తి పెరుగుతుంది. కొల్లాజెన్ పెరగడం వల్ల చర్మం గట్టిగా మెరుస్తూ ఉంటుంది. యవ్వనంగా కనిపించడానికి బెర్రీలు సహాయపడతాయి. దోసకాయ తినడం వల్ల శరీరం చల్లబడుతుంది. ఇందులో సిలికా అనే పదార్థం ఉంటుంది. ఇది చర్మాన్ని మృదువుగా ఉంచుతుంది. వేసవిలో చర్మం మంటగా అనిపించొచ్చు. అలాంటి సమయంలో దోసకాయ తినడం వల్ల చర్మం ప్రకాశవంతంగా ఉంటుంది. ఇది శరీరానికి సహజ చల్లదనం ఇచ్చే ఆహారం. వేసవిలో సరైన ఆహారంతో పాటు శుద్ధమైన నీరు తాగడం కూడా అవసరం. ఎండలో ఎక్కువ సమయం గడపడం తగ్గించాలి. తేమ ఉండే ఆహారాలు, తాజా పండ్లు, కూరగాయలు తినాలి. ఇవి చర్మాన్ని లోపల నుంచి బలంగా ఉంచుతాయి.

# అందగత్తెల ఆనందం కోసం అదిరిపోయే లుక్ కొత్తరూపు దిద్దుకున్న చారిత్రక నిర్మాణాలు



మిస్ వరల్డ్ పోటీలకు తొలిసారి తెలంగాణ ఆతిథ్య మిస్తుంది.. ఇప్పటికే హైదరాబాద్ చేరుకున్న విశ్వ వ్యాప్త అందగత్తెలు తెలంగాణలోని వివిధ ప్రసిద్ధ పర్యాటక ప్రదేశాలు, పుణ్యక్షేత్రాలను సందర్శించనున్నారు.. రాష్ట్రంలో అత్యంత ప్రసిద్ధిగాంచిన యునెస్కో గుర్తింపుపొందిన నిర్మాణం రామప్ప, వేయి స్తంభాలగుడి ఖిలా వరంగల్ సందర్శనకు వస్తుండడంతో అక్కడ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.. ఆ చారిత్రక నిర్మాణాలను చూసి సుందరీమణులు వాహ్ అనిపించేలా కొత్త రూపుదిద్దుకున్నాయి.. విద్యుత్ దీపాల కాంతులతో వెలిగిపోతున్నాయి.. అందగత్తలను మించిన అందంతో మురిసిపోతున్న ఆ చారిత్రక నిర్మాణాలు ఎలా దగదగలాడుతున్నాయో ఓ లుక్కేయండి మిస్ వరల్డ్ పోటీలకు తొలిసారి తెలంగాణ గడ్డ వేదిక అయింది.. హైదరాబాద్ మహానగరం ఇప్పటికే విశ్వసుందరులను అబ్బురపరిచేలా కొత్త రూపుదిద్దుతుంది..ఆతిథ్యం అదరహో అనిపించింది.. ఇక ఆ సుందరిమణులు తెలంగాణ లోని ప్రసిద్ధ పర్యాటక ప్రదేశాలు, పుణ్యక్షేత్రాల సందర్శనకు రూట్ మ్యాప్ రెడీ అవ్వడంతో అక్కడ చకచకా ఏర్పాట్లు జరుగుతున్నాయి సుందరీమణుల రాక కోసం సర్వం సిద్ధమైంది..14 వ తేదీన 116 దేశాలకు చెందిన అందబామలు ఓరుగల్లు కు రాబోతున్నారు.. కాకతీయ వాసరత్వ సంపద వేయి స్తంభాలగుడి, రామప్ప, కిలా వరంగల్ పర్యాటక ప్రదేశాలను సందర్శిస్తారు..

### వేసవిలో పూల్ మఖానాని ఇలా తింటే బోలెడన్నీ బెనిఫిట్స్..!

వారికి ఘనస్వాగతం పలికి అబ్బురపోయేలా ఏర్పాట్లు చేస్తున్నారు..భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి.. ఖిలా వరంగల్ కోట, రామప్ప, వేయి స్తంభాలగుడి విద్యుత్ దీపాల కాంతులతో వెలిగి పోతున్నాయి.. ఖిలా వరంగల్ కోట లో సౌండ్స్ అండ్ లైటింగ్ షో ఏర్పాటు చేశారు. 116 దేశాలకు చెందిన అందమైనబామలు ప్రత్యేక వాహనాలలో 14 వ తేదీ సాయంత్రం హనుమకొండ కు చేరుకుంటారు..హనుమకొండ హరిత కాకతీయ హొటల్ లో కొంతసేపు విశ్రాంతి తీసుకొని అక్కడి సాయంత్రం 5 గంటలకు రెండు బృందాలుగా విడిపోతారు.. ఒక గ్రూప్ యూనిస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం సందర్శకు వెళ్తుంది.. మరో గ్రూప్ వేయి స్తంభాల గుడి, ఖిలా వరంగల్ కోట సందర్శిస్తారు.. సుందరిమణులు సందర్శించిన పర్యాటక ప్రదేశాలన్నీ ఇప్పుడు సర్వాంగ సుందరంగా ముస్తాబయ్యాయి.. ప్రత్యేక మెనూ తో వంటకాలను రెడీ చేస్తున్నారు.. మరోవైపు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు..

# షుగర్ ఉన్నవారు రోజూ కొబ్బరి నీళ్లు తాగితే ఏమౌతుందో తెలుసా



కొబ్బరి నీళ్లు శరీరానికి శక్తిని అందించే ప్రకృతిసిద్ధమైన డ్రింక్. ఇందులో పొటాషియం, మెగ్నీషియం, ఎలక్ట్రోలైట్స్, కరిగే ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు వంటి అనేక పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరాన్ని హైడ్రేట్ చేయడంలో సహాయపడతాయి. వేసవి కాలంలో లేదా శ్రమ ఎక్కువగా చేసినప్పుడు కొబ్బరి నీళ్లు తాగితే శరీరానికి ఉత్సాహం లభిస్తుంది. అయితే మధుమేహం ఉన్నవారికి ఇది పూర్తిగా మంచిదా..? అనే సందేహం చాలా మందిలో ఉంటుంది. కొబ్బరి నీళ్లలో సహజంగా ఉండే ఫ్రక్టోజ్, గ్లూకోజ్ వంటి చక్కెర పదార్థాల ప్రభావం మీద శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉంటుంది. ఎందుకంటే కొబ్బరి నీళ్లు తాగిన కొద్దిసేపటికే రక్తంలో చక్కెర స్థాయి కొంత మేర పెరిగే అవకాశం ఉంటుంది. కొబ్బరి నీటిలో తక్కువ కేలరీలు ఉన్నా.. ఒక్క కప్పు అంటే సుమారుగా 240 మిల్లీలీటర్లలో 6 నుంచి 7 గ్రాముల వరకు సహజ చక్కెరలు ఉండే అవకాశం ఉంటుంది. అయితే దీని గ్లైసెమిక్ సూచిక తక్కువగా ఉంటుంది. అంటే ఇది రక్తంలో చక్కెర స్థాయిని వేగంగా కాకుండా.. తక్కువ వేగంతో పెంచుతుంది. ఇదే కారణంగా కొబ్బరి నీటిని మితంగా తీసుకుంటే మధుమేహం ఉన్నవారికి పెద్ద హానీ కలగదు. మధుమేహం ఉన్నవారు కొబ్బరి నీళ్లను పూర్తిగా మానుకోవాల్సిన అవసరం లేదు. కానీ మితంగా తీసుకోవడం ముఖ్యం. ముఖ్యంగా వ్యాయామం చేసిన తర్వాత లేదా శరీరం నీటిని కోల్పోయినప్పుడు కొబ్బరి నీళ్లను తీసుకుంటే అది శక్తిని అందించడంలో సహాయపడుతుంది. అలాగే ఇందులో ఉండే పొటాషియం రక్తపోటు నియంత్రణలో సహాయపడుతుంది. దీనివల్ల హృదయ ఆరోగ్యానికి కూడా ఇది మేలు చేస్తుంది. యాంటీఆక్సిడెంట్లు ఉండటం వల్ల శరీరంలో ఉన్న హానికరమైన మూలకాలను తొలగించడంలో ఇది సహకరిస్తుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచడంలో కూడా ఉపయోగపడుతుంది. కానీ మధుమేహం ఉన్నవారు దీన్ని రోజూ అధిక పరిమాణంలో తీసుకుంటే మాత్రం రక్తంలో గ్లూకోజ్ స్థాయి పెరిగే ప్రమాదం ఉంది. అందుకే దీనిని నియంత్రిత పరిమాణంలో అవసరమైన సందర్భాల్లో మాత్రమే తీసుకోవాలి. కొబ్బరి నీళ్లు ఆరోగ్యానికి మంచివే.. అయితే మధుమేహం ఉన్నవారు దీన్ని తీసుకునేటప్పుడు ఆలోచించి, మితంగా, శరీర పరిస్థితులను గమనిస్తూ తీసుకుంటే మంచిది

# ప్రయాణికులకు అలర్ట్ ఆరు ప్రధాన నగరాలకు విమానాలు రద్దు




భద్రతా కారణాల దృష్ట్యా ఎయిర్ ఇండియా మే 13, 2025న జమ్మూ, అమృత్‌సర్, చండీగఢ్, లేహ్, శ్రీనగర్, రాజ్‌కోట్‌లకు వెళ్లే అన్ని విమానాలను రద్దు చేసింది. ఇటీవలి పరిణామాలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. భారతదేశం-పాకిస్తాన్ ఉద్రిక్తతల తర్వాత ఈ విమానాశ్రయాలన్నీ ఇటీవల తిరిగి ప్రారంభమయ్యాయి. పాకిస్తాన్‌తో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్న నేపథ్యంలో, భారత విమానయాన సంస్థలు ప్రయాణీకులకు కీలక సూచనలు జారీ చేశాయి. భద్రతా కారణాల రీత్యా పలు విమానాలు రద్దు చేస్తున్నట్లు తెలిపింది. అలాగే, ప్రయాణీకులు చెక్ ఇన్ కోసం మూడు గంటలు ముందుగానే ఎయిర్ పోర్ట్‌కు చేరుకోవాలని ఎయిర్ ఇండియా ట్రావెల్ అడ్వైజరీ జారీ చేసింది. భారత్ పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్నందున, దేశవ్యాప్తంగా విమానాశ్రయాలలో భద్రతను కట్టుదిట్టం చేశారు. ఈ నేపథ్యంలో 75 నిముషాల ముందే చెక్ ఇన్ క్లోజ్ అవుతుందని ఎయిర్ ఇండియా తెలిపింది. ప్రయాణీకులు భద్రతా తనిఖీలు చెక్ ఇన్ ఫార్మాలిటీస్ పూర్తి చేసుకోవడానికి సమయానికి ముందే తమ తమ విమానాశ్రయాలకు చేరుకోవాలని ఎయిర్ ఇండియా, ఇండిగోతో పాటు స్పైస్‌జెట్ విజ్ఞప్తి చేశాయి. మే 13న జమ్మూ, అమృత్‌సర్, చండీగఢ్, లేహ్, శ్రీనగర్, రాజ్‌కోట్‌లకు బయలుదేరే విమానాలను ఎయిర్ ఇండియా రద్దు చేసింది. సోమవారం రాత్రి 11:38 గంటలకు సోషల్ మీడియా పోస్ట్‌లో ఎయిర్ ఇండియా కంపెనీ ఒక ప్రకటనలో, కొత్త పరిణామాల దృష్ట్యా, ప్రయాణికుల భద్రతను అత్యంత ప్రాధాన్యతగా పరిగణిస్తున్నామన్నారు. జమ్మూ, అమృత్‌సర్, చండీగఢ్, లేహ్, శ్రీనగర్, రాజ్‌కోట్‌లకు బయలుదేరే విమానాలను మే 13, 2025న రద్దు చేసినట్లు తెలిపింది. తమ బృందం పరిస్థితిని చురుగ్గా పర్యవేక్షిస్తోందని ఎయిర్‌లైన్ తెలిపింది. భారత్-పాకిస్తాన్ మధ్య సైనిక వివాదం నేపథ్యంలో తాత్కాలికంగా మూసివేసిన తర్వాత సోమవారం పౌర విమానాల కోసం తిరిగి తెరిచిన విమానాశ్రయాలలో ఈ ఆరు విమానాశ్రయాలు ఉన్నాయి. అమృత్‌సర్‌లో ముందుజాగ్రత్త బ్లాక్‌అవుట్ చర్యలు అమలు చేసిన తర్వాత సోమవారం సాయంత్రం అమృత్‌సర్‌కు వెళ్లే ఇండిగో విమానం దేశ రాజధానికి తిరిగి వచ్చిందని వర్గాలు తెలిపాయి.

# ఒక మొబైల్ నంబర్‌కు ఎన్ని ఆధార్ కార్డులను లింక్ చేయవచ్చు




మొబైల్ నంబర్‌ను ఆధార్‌కు లింక్ చేయడం తప్పనిసరి. ఆధార్ సంబంధిత సేవలను పూర్తి చేయడంలో ఆధార్ కార్డును మరెవర ఉపయోగించకుండా నిరోధించడంలో మొబైల్ నంబర్ ప్రధాన పాత్ర పోషిస్తుంది. ఈ పరిస్థితిలో ఒక మొబైల్ నంబర్‌కు ఒక ఆధార్ కార్డును మాత్రమే.. భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ భారతదేశంలోని పౌరులకు ఆధార్ కార్డులను జారీ చేస్తుంది. ఈ ఆధార్ కార్డులో 12 అంకెల సంఖ్యలు ఉన్నాయి. ఆధార్ కార్డులో 12 అంకెల సంఖ్య మాత్రమే కాకుండా పేరు, చిరునామా, వయస్సు, లింగం, వేలిముద్రలు, ఐరిస్ వంటి ముఖ్యమైన వివరాలు కూడా ఉంటాయి. ఈ ఆధార్ కార్డు ఒక వ్యక్తి భారతీయ పౌరుడని నిర్ధారిస్తుంది. దీని కారణంగా భారతదేశంలో ఆధార్ కార్డును వివిధ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తారు.

### ఆధార్ కార్డుకు మొబైల్ నంబర్‌ను లింక్ చేయడం ఎందుకు అవసరం?

మొబైల్ నంబర్‌ను ఆధార్‌కు లింక్ చేయడం తప్పనిసరి. ఆధార్ సంబంధిత సేవలను పూర్తి చేయడంలో ఆధార్ కార్డును మరెవరూ ఉపయోగించకుండా నిరోధించడంలో మొబైల్ నంబర్ ప్రధాన పాత్ర పోషిస్తుంది. ఈ పరిస్థితిలో ఒక మొబైల్ నంబర్‌కు ఒక ఆధార్ కార్డును మాత్రమే లింక్ చేయడం సాధ్యమేనా అని చాలా మంది ఆలోచిస్తున్నారు. ఈ సందర్భంలో ఒక మొబైల్ నంబర్‌కు ఒక ఆధార్ కార్డును మాత్రమే లింక్ చేయవచ్చా? లేదా ఒకే మొబైల్ నంబర్‌కు ఒకటి కంటే ఎక్కువ ఆధార్ కార్డులను లింక్ చేయవచ్చా? అనే సందేహం చాలా మందిలో ఉంటుంది. ఇప్పుడు దాని గుర్తించి తెలుసుకుందాం.

### ఒక మొబైల్ నంబర్‌కు ఒక ఆధార్ కార్డును మాత్రమే లింక్ చేయవచ్చా?

భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ నిబంధనల ప్రకారం.. ఒక మొబైల్ నంబర్‌కు బహుళ ఆధార్ కార్డులను లింక్ చేయడానికి అనుమతి ఉంది. కానీ దానిపై కొన్ని పరిమితులు ఉన్నాయి. ఒకే కుటుంబ సభ్యులు తమ ఆధార్ కార్డులను ఒకే మొబైల్ నంబర్‌కు లింక్ చేసుకోవచ్చు. ఉదాహరణకు, పిల్లలు తమ ఆధార్ కార్డులను వారి తండ్రి లేదా తల్లి మొబైల్ నంబర్‌కు లింక్ చేయవచ్చు. అదేవిధంగా కుటుంబ సభ్యులు ఏ కుటుంబ సభ్యుడి ఆధార్ కార్డులను ఏ మొబైల్ నంబర్‌కైనా లింక్ చేయవచ్చు. కుటుంబ సభ్యులు కాని స్నేహితులు సహా ఎవరి ఆధార్ కార్డులను మొబైల్ నంబర్‌కు లింక్ చేయడానికి అనుమతి లేదు.

# ఫ్లైఓవర్ ఓవర్ బ్రిడ్జి ఈ రెండింటి మధ్య తేడా ఏమిటి



ఫ్లైఓవర్ అనేది రోడ్లు లేదా రైల్వే లైన్లపై నిర్మించే ఒక రకమైన వంతెన. దీని ప్రధాన ఉద్దేశ్యం ట్రాఫిక్‌ను ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి ఎటువంటి అడ్డంకులు లేకుండా వెళ్లడం. ఒక రద్దీగా ఉండే కూడలి వద్ద చాలా.. మీరు కూడా రోజూ రోడ్లపై ప్రయాణిస్తుంటే ఫ్లైఓవర్, ఓవర్ బ్రిడ్జి వంటి పదాలను చాలాసార్లు విని ఉంటారు. చాలా సార్లు మనం ఈ రెండు పదాలను ఒకేలా భావిస్తాము. అలాగే తేడా తెలియకుండానే వాటిని ఉపయోగిస్తాము. కానీ ఫ్లైఓవర్, ఓవర్ బ్రిడ్జి రెండు వేర్వేరు విషయాలు, అవి కూడా వేర్వేరు అవసరాలకు అనుగుణంగా నిర్మిస్తారని మీకు తెలుసా? ఈ రెండింటి మధ్య అసలు తేడా ఏమిటి? అవి ఎక్కడ ఉపయోగిస్తారో తెలుసుకుందాం.

**ఫ్లైఓవర్ అంటే ఏమిటి?**

ఫ్లైఓవర్ అనేది రోడ్లు లేదా రైల్వే లైన్లపై నిర్మించే ఒక రకమైన వంతెన. దీని ప్రధాన ఉద్దేశ్యం ట్రాఫిక్‌ను ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి ఎటువంటి అడ్డంకులు లేకుండా వెళ్లడం. ఒక రద్దీగా ఉండే కూడలి వద్ద చాలా వాహనాలు వస్తూ పోతూ ఉంటాయి. ఒక ఫ్లైఓవర్ నిర్మిస్తే కొన్ని వాహనాలు కింద ఉన్న రోడ్డుపై నడుస్తూనే ఉంటాయి. కొన్ని వాహనాలు ఫ్లైఓవర్ మీదుగా వెళతాయి. దీనివల్ల కూడలి వద్ద ట్రాఫిక్ జామ్ సమస్య చాలా వరకు తగ్గుతుంది. ఫ్లైఓవర్లు సాధారణంగా సుదూర ట్రాఫిక్ కోసం నిర్మిస్తారు. అలాగే నగరాల్లో లేదా శివార్లలో ఉండవచ్చు. వాహనాలు త్వరగా, సురక్షితంగా వెళ్ళగలిగే విధంగా వీటిని రూపొందించారు.

**ఓవర్ బ్రిడ్జి అంటే ఏమిటి?**

ఓవర్ బ్రిడ్జి కూడా ఒక రకమైన వంతెన. కానీ దాని ప్రధాన విధి రోడ్డు లేదా రైల్వే లైన్ మీదుగా పాదచారులకు లేదా తక్కువ వేగంతో ప్రయాణించే వాహనాలకు మార్గాన్ని అందించడం. రైల్వే స్టేషన్ల దగ్గర పాదచారుల కోసం నిర్మించిన వంతెనలను మీరు తరచుగా చూసి ఉండవచ్చు. అవి ఓవర్ బ్రిడ్జిలు. భద్రతను నిర్ధారించడమే ఓవర్ బ్రిడ్జి ఉద్దేశ్యం. ఇది రద్దీగా ఉండే రోడ్లు లేదా ప్రమాదకరమైన రైల్వే లైన్లను దాటడానికి సురక్షితమైన ప్రత్యామ్నాయాన్ని అందిస్తుంది. ఓవర్‌బ్రిడ్జిలు సాధారణంగా ఫ్లైఓవర్ల కంటే చిన్నవిగా ఉంటాయి. పాదచారులు, సైక్లిస్టులకు వసతి కల్పించడానికి రూపొందించారు.

**గందరగోళం ఎందుకు వస్తుంది?**

గందరగోళానికి అతి పెద్ద కారణం ఏమిటంటే రెండూ భూమి నుండి ఎత్తులో నిర్మించి ఉంటాయి. అలాగే పైనుండి దాదాపు ఒకేలా కనిపిస్తాయి. కానీ మనం వాటి ఉపయోగం, నిర్మాణ స్థలాన్ని చూసినప్పుడు రెండింటికీ వేర్వేరు అవసరాలు, వేర్వేరు విధులు ఉన్నాయని స్పష్టమవుతుంది.

**నేటి స్మార్ట్ సిటీలలో రెండూ ముఖ్యమైన పాత్ర:**

దేశంలో పెరుగుతున్న జనాభా, ట్రాఫిక్ దృష్ట్యా, ప్రభుత్వం ప్రతి పెద్ద నగరంలో ఫ్లైఓవర్లు, ఓవర్ బ్రిడ్జిలను నిర్మిస్తోంది. దీనివల్ల ట్రాఫిక్ సమస్యలు తగ్గడమే కాకుండా సమయం కూడా ఆదా అవుతుంది. ఫ్లైఓవర్లు నగరాలకు వేగాన్ని పెంచుతుండగా, ఓవర్ బ్రిడ్జిలు రైల్వే గేట్లు, సాధారణ అడ్డంకులను దాటడానికి సురక్షితమైన మార్గాలను అందిస్తాయి.

# క్రమంగా దిగి వస్తున్న పసిడి వెండి ధరలు నేడు ప్రధాన నగరాల్లో ధరలు ఎలా ఉన్నాయంటే





అంతర్జాతీయ మార్కట్ ప్రభావం దేశీయంగా పడుతుంది. డాలర్ మారకం ఆధారంగా పసిడి ధరలు ఉంటాయి. ఈ నేపథ్యంలో దేశీయంగా బంగారం ధరలు స్థిరంగా ఉండడం లేదు. అయితే ఇప్పుడిప్పుడే వాణిజ్య యుద్ధ భయాలు తగ్గడంతో అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధరలు భారీగా దిగివస్తున్నాయి. దీంతో దేశీయంగా కూడా పసిడి ధర పరుగుకి కళ్ళెం పడింది. క్రమంగా దిగి వస్తుంది. ఇదే బాటలో వెండి కూడా పయనిస్తూ.. రోజు రోజుకీ దిగి వస్తుంది. ఈ నేపథ్యంలో మే 13 తేదీ మంగళవారం తెలుగు రాష్ట్రాలలోని ప్రధాన నగరాల్లో సహా దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం.. అంతర్జాతీయ మార్కట్ ప్రభావం దేశీయంగా పడుతుంది. డాలర్ మారకం ఆధారంగా పసిడి ధరలు ఉంటాయి. ఈ నేపథ్యంలో దేశీయంగా బంగారం ధరలు స్థిరంగా ఉండడం లేదు. అయితే ఇప్పుడిప్పుడే వాణిజ్య యుద్ధ భయాలు తగ్గడంతో అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధరలు భారీగా దిగివస్తున్నాయి. దీంతో దేశీయంగా కూడా పసిడి ధర పరుగుకి కళ్ళెం పడింది. క్రమంగా దిగి వస్తుంది. ఇదే బాటలో వెండి కూడా పయనిస్తూ.. రోజు రోజుకీ దిగి వస్తుంది. ఈ నేపథ్యంలో మే 13 తేదీ మంగళవారం తెలుగు రాష్ట్రాలలోని ప్రధాన నగరాల్లో సహా దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం.. ఈరోజు మంగళవారం మే 13 వ తేదీన తెలుగు రాష్ట్రాలలోని ప్రధాన నగరమైన హైదరాబాద్ లో ప్యూర్ గోల్డ్ అంటే 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.96,870లు గా ఉంది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 88,790లు గా కొనసాగుతోంది. అయితే ఇవే ధరలు తెలుగు రాష్ట్రాల్లో ప్రధాన నగరాలైన రాజమండ్రి, విశాఖ పట్నం, విజయవాడ, పొద్దుటూరు, వరంగల్ ల్లో కూడా కొనసాగుతున్నాయి.

**దేశ వ్యాప్తంగా ప్రధాన నగరాల్లో పసిడి ధరలు**

చెన్నైలో 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ. 88790లు ఉండగా 24 క్యారెట్ల ప్యూర్ గోల్డ్ 10 గ్రాముల ధర రూ. 9 6,870లు గా కొనసాగుతోంది. దేశ ఆర్ధిక రాజధాని ముంబయిలో 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ. 88790లు ఉండగా 24 క్యారెట్ల ప్యూర్ గోల్డ్ 10 గ్రాముల ధర రూ. 9 6,870లు గా కొనసాగుతోంది. దేశ రాజధాని న్యూఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ. 88 940లు ఉండగా 24 క్యారెట్ల ప్యూర్ గోల్డ్ 10 గ్రాముల ధర రూ. 97,020లు గా కొనసాగుతోంది. కోల్ కతా లో 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ. 88790లు ఉండగా 24 క్యారెట్ల ప్యూర్ గోల్డ్ 10 గ్రాముల ధర రూ. 9 6,870లు గా కొనసాగుతోంది. బెంగళూరు లో 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ. 88790లు ఉండగా 24 క్యారెట్ల ప్యూర్ గోల్డ్ 10 గ్రాముల ధర రూ. 9 6,870లు గా కొనసాగుతోంది. కేరళ లో 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ. 88790లు ఉండగా 24 క్యారెట్ల ప్యూర్ గోల్డ్ 10 గ్రాముల ధర రూ. 9 6,870లు గా కొనసాగుతోంది.

**దేశ వ్యాప్తంగా వెండి ధరలు:**

బంగారం బాటలోనే పయనిస్తూ వెండి ధరలు కూడా దిగి వస్తున్నాయి. వరసగా కొన్ని రోజులుగా వెండి ధర నేల చూపు చూస్తూనే ఉంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ మార్కెట్ లో నిన్నటి తో పోలిస్తే ఈ రోజు కిలో వెండి ధర వంద రూపాయలు తగ్గింది. దీంతో ఈ రోజు కిలో వెండి ధర రూ. 1,08,900లు గా కొనసాగుతోంది.

# ఈ కార్లలో మరింత భద్రం ఈ చిన్న కార్లలో కూడా 5 భద్రతా ఫీచర్స్ అవేంటంటే












మారుతి సుజుకి ఇండియా ఇప్పుడు తన కార్లలో భద్రతపై దృష్టిని పెంచింది. ఇప్పుడు కంపెనీ ప్రతి చిన్న కారులో 5 ముఖ్యమైన భద్రతా లక్షణాలను అందించాలని ప్రకటించింది. ఇందులో మారుతి అరీనాలో అందుబాటులో ఉన్న వాగన్‌ఆర్, ఆల్టో కె10, సెలెరియో, ఈకో వంటి అన్ని కార్లు ఉన్నాయి.. ప్రతి కారులో 6 ఎయిర్‌బ్యాగ్‌లు: మారుతి సుజుకి ఇండియా సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఇప్పుడు దాని అన్ని చిన్న కార్లు 6 ఎయిర్‌బ్యాగ్‌లతో ప్రామాణికంగా వస్తాయని తెలిపింది. అంటే మీరు కారు బేస్ మోడల్‌ను కొనుగోలు చేసినా, మీకు ఖచ్చితంగా 6 ఎయిర్‌బ్యాగ్‌లు లభిస్తాయి. ఇది కారు భద్రతా లక్షణాలకు తాజా అదనంగా ఉంది. ప్రతి కారులో 6 ఎయిర్‌బ్యాగ్‌లు: మారుతి సుజుకి ఇండియా సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఇప్పుడు దాని అన్ని చిన్న కార్లు 6 ఎయిర్‌బ్యాగ్‌లతో ప్రామాణికంగా వస్తాయని తెలిపింది. అంటే మీరు కారు బేస్ మోడల్‌ను కొనుగోలు చేసినా, మీకు ఖచ్చితంగా 6 ఎయిర్‌బ్యాగ్‌లు లభిస్తాయి. ఇది కారు భద్రతా లక్షణాలకు తాజా అదనంగా ఉంది.

1 / 5

తన కార్ల భద్రతకు సంబంధించి కంపెనీ తీసుకున్న ఈ చర్య దేశంలో కార్ల భద్రతకు సంబంధించి వినియోగదారులలో పెరుగుతున్న డిమాండ్, అవగాహనను చూపుతుంది. అదే సమయంలో మార్కెట్లో ఉండటానికి, కస్టమర్ల అవసరాలకు అనుగుణంగా మారడానికి కంపెనీ నిబద్ధతను కూడా ఇది సూచిస్తుంది. తన కార్ల భద్రతకు సంబంధించి కంపెనీ తీసుకున్న ఈ చర్య దేశంలో కార్ల భద్రతకు సంబంధించి వినియోగదారులలో పెరుగుతున్న డిమాండ్, అవగాహనను చూపుతుంది. అదే సమయంలో మార్కెట్లో ఉండటానికి, కస్టమర్ల అవసరాలకు అనుగుణంగా మారడానికి కంపెనీ నిబద్ధతను కూడా ఇది సూచిస్తుంది.

2 / 5

భారతదేశంలో హై-స్పీడ్ ఎక్స్‌ప్రెస్‌వేలు, హైవేలు వేగంగా నిర్మాణం అవుతున్నాయి. మారుతి సుజుకి ఇండియా సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సేల్స్ అండ్ మార్కెటింగ్) పార్థో బెనర్జీ అన్నారు. ఇంతకు ముందు ఎప్పుడూ లేనట్లుగా కారు లోపల మరిన్ని భద్రతా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఏర్పడుతుంది. అందువల్ల కంపెనీ ఇప్పుడు వ్యాగన్ ఆర్, ఆల్టో కె10, సెలెరియో, ఈకోలలో ఆరు ఎయిర్‌బ్యాగ్‌లను ప్రామాణికంగా అందించాలని నిర్ణయించింది. భారతదేశంలో హై-స్పీడ్ ఎక్స్‌ప్రెస్‌వేలు, హైవేలు వేగంగా నిర్మాణం అవుతున్నాయి. మారుతి సుజుకి ఇండియా సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సేల్స్ అండ్ మార్కెటింగ్) పార్థో బెనర్జీ అన్నారు. ఇంతకు ముందు ఎప్పుడూ లేనట్లుగా కారు లోపల మరిన్ని భద్రతా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఏర్పడుతుంది. అందువల్ల కంపెనీ ఇప్పుడు వ్యాగన్ ఆర్, ఆల్టో కె10, సెలెరియో, ఈకోలలో ఆరు ఎయిర్‌బ్యాగ్‌లను ప్రామాణికంగా అందించాలని నిర్ణయించింది.

3 / 5

ఆ కంపెనీ తన అరీనా నెట్‌వర్క్ ద్వారా వ్యాగన్ ఆర్, ఆల్టో కె10, సెలెరియో, ఈకో వంటి మోడళ్లను విక్రయిస్తుంది. నెక్సా నెట్‌వర్క్ ద్వారా ఇది బాలెనో, గ్రాండ్ విటారా, ఇన్విక్టో వంటి ప్రీమియం మోడళ్లను విక్రయిస్తుంది. నెక్సా బ్రాండ్ కింద విక్రయించే అనేక మోడళ్ల కార్లు ఇప్పటికే 6-ఎయిర్‌బ్యాగ్ సౌకర్యాన్ని కలిగి ఉన్నాయి ఆ కంపెనీ తన అరీనా నెట్‌వర్క్ ద్వారా వ్యాగన్ ఆర్, ఆల్టో కె10, సెలెరియో, ఈకో వంటి మోడళ్లను విక్రయిస్తుంది. నెక్సా నెట్‌వర్క్ ద్వారా ఇది బాలెనో, గ్రాండ్ విటారా, ఇన్విక్టో వంటి ప్రీమియం మోడళ్లను విక్రయిస్తుంది. నెక్సా బ్రాండ్ కింద విక్రయించే అనేక మోడళ్ల కార్లు ఇప్పటికే 6-ఎయిర్‌బ్యాగ్ సౌకర్యాన్ని కలిగి ఉన్నాయి

4 / 5

ఇప్పుడు ఈ 5 భద్రతా లక్షణాలు: 6 ఎయిర్‌బ్యాగ్‌ల జోడింపుతో ప్రజలు ఇప్పుడు మారుతి సుజుకి కార్లలో 5 ముఖ్యమైన భద్రతా ఫీచర్స్‌ను పొందుతారు. ఫీచర్లలో ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ ప్రోగ్రామ్ యాంటీ-లాక్ బ్రేకింగ్ సిస్టమ్ ఎలక్ట్రానిక్ బ్రేక్‌ఫోర్స్ డిస్ట్రిబ్యూషన్ హిల్ హోల్డ్ అసిస్ట్ ఉంటాయి. ఇది కాకుండా 3-పాయింట్ సీట్ బెల్ట్, సీట్ బెల్ట్ రిమైండర్ వంటి ఫీచర్లు కూడా మారుతి కార్లలో అందుబాటులో ఉన్నాయి. ఇప్పుడు ఈ 5 భద్రతా లక్షణాలు: 6 ఎయిర్‌బ్యాగ్‌ల జోడింపుతో ప్రజలు ఇప్పుడు మారుతి సుజుకి కార్లలో 5 ముఖ్యమైన భద్రతా ఫీచర్స్‌ను పొందుతారు. ఫీచర్లలో ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ ప్రోగ్రామ్ యాంటీ-లాక్ బ్రేకింగ్ సిస్టమ్ ఎలక్ట్రానిక్ బ్రేక్‌ఫోర్స్ డిస్ట్రిబ్యూషన్ (%ఙుదీణ%), హిల్ హోల్డ్ అసిస్ట్ ఉంటాయి. ఇది కాకుండా 3-పాయింట్ సీట్ బెల్ట్, సీట్ బెల్ట్ రిమైండర్ వంటి ఫీచర్లు కూడా మారుతి కార్లలో అందుబాటులో ఉన్నాయి.

# సేవల్లో అంతరాయం వినియోగదారుల ఇబ్బందులు




చెల్లింపులు విఫలమైన లేదా ఆలస్యమైనట్లు నివేదించే వినియోగదారుల నుండి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లు ఫిర్యాదులతో నిండిపోయాయి. సర్వీస్ అంతరాయాలను పర్యవేక్షించే డౌన్‌డెటెక్టర్, అదే సమయంలో నివేదికలలో పెరుగుదలను నమోదు చేసింది. సాంకేతిక సమస్యలను పేర్కొంటూ ఒక సందేశాన్ని ప్రదర్శించింది.. వంటి ప్రధాన యాప్‌లలో చెల్లింపు సేవలు ఇప్పుడు పునరుద్ధరించారు. అయితే సోమవారం సాయంత్రం భారతదేశం అంతటా అంతరాయం ఏర్పడి వినియోగదారులు లావాదేవీలను పూర్తి చేయలేకపోయారు. ఇది ఒక నెలలోపు మూడవసారి ఇటువంటి అంతరాయం ఏర్పడింది. ఇది డిజిటల్ చెల్లింపుల విశ్వసనీయత గురించి కొత్త ఆందోళనలను రేకెత్తిస్తోంది. వంటి ప్రధాన యాప్‌లలో చెల్లింపు సేవలు ఇప్పుడు పునరుద్ధరించారు. అయితే సోమవారం సాయంత్రం భారతదేశం అంతటా అంతరాయం ఏర్పడి వినియోగదారులు లావాదేవీలను పూర్తి చేయలేకపోయారు. ఇది ఒక నెలలోపు మూడవసారి ఇటువంటి అంతరాయం ఏర్పడింది. ఇది డిజిటల్ చెల్లింపుల విశ్వసనీయత గురించి కొత్త ఆందోళనలను రేకెత్తిస్తోంది.

1 / 5

చెల్లింపులు విఫలమైన లేదా ఆలస్యమైనట్లు నివేదించే వినియోగదారుల నుండి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లు ఫిర్యాదులతో నిండిపోయాయి. సర్వీస్ అంతరాయాలను పర్యవేక్షించే డౌన్‌డెటెక్టర్, అదే సమయంలో నివేదికలలో పెరుగుదలను నమోదు చేసింది. సాంకేతిక సమస్యలను పేర్కొంటూ ఒక సందేశాన్ని ప్రదర్శించింది. చెల్లింపులు విఫలమైన లేదా ఆలస్యమైనట్లు నివేదించే వినియోగదారుల నుండి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లు ఫిర్యాదులతో నిండిపోయాయి. సర్వీస్ అంతరాయాలను పర్యవేక్షించే డౌన్‌డెటెక్టర్, అదే సమయంలో నివేదికలలో పెరుగుదలను నమోదు చేసింది. సాంకేతిక సమస్యలను పేర్కొంటూ ఒక సందేశాన్ని ప్రదర్శించింది.

2 / 5

అయితే వినియోగదారులు ఇలాంటి సమస్యలను ఎదుర్కొన్నారు. ఈ అంతరాయం చాలా మంది వ్యాపారులు, వినియోగదారులను పీక్ అవర్స్ సమయంలో ప్రభావితం చేసింది. దీని వలన విస్తృతమైన అసౌకర్యం ఏర్పడింది. అయితే వినియోగదారులు ఇలాంటి సమస్యలను ఎదుర్కొన్నారు. ఈ అంతరాయం చాలా మంది వ్యాపారులు, వినియోగదారులను పీక్ అవర్స్ సమయంలో ప్రభావితం చేసింది. దీని వలన విస్తృతమైన అసౌకర్యం ఏర్పడింది.

3 / 5

ఆ తర్వాత ఫోన్‌పే (గతంలో ట్విట్టర్)లో అంతరాయం ఏర్పడటానికి గల కారణాన్ని వివరిస్తూ ఒక ప్రకటన విడుదల చేసింది. "గత వారం వివాదం తీవ్రమవడంతో ఫోన్‌పేలో తాము తమ నెట్‌వర్క్ ఫైర్‌వాల్‌పై సైబర్ భద్రతా చర్యలను పెంచుతూ చురుకైన కసరత్తులను ప్రారంభించామని కంపెనీ తెలిపింది. ఈ సాయంత్రం, మా అన్ని సేవలలో మా ట్రాఫిక్‌లో 100 శాతం కొత్త డేటా సెంటర్ ద్వారా సేవలు అందిస్తున్నామని, దృష్టవశాత్తు సోమవారం సాయంత్రం ట్రాఫిక్ గరిష్ట స్థాయికి చేరుకోవడంతో నెట్‌వర్క్ సామర్థ్యం తగ్గుదల కనిపించిందని తెలిపింది. ఆ తర్వాత ఫోన్‌పే (గతంలో ట్విట్టర్)లో అంతరాయం ఏర్పడటానికి గల కారణాన్ని వివరిస్తూ ఒక ప్రకటన విడుదల చేసింది. "గత వారం వివాదం తీవ్రమవడంతో ఫోన్‌పేలో తాము తమ నెట్‌వర్క్ ఫైర్‌వాల్‌పై సైబర్ భద్రతా చర్యలను పెంచుతూ చురుకైన క న ర త్తు ల ను ప్రారంభించామని కంపెనీ తెలిపింది. ఈ సాయంత్రం, మా అన్ని సేవలలో మా ట్రాఫిక్‌లో 100 శాతం కొత్త




డేటా సెంటర్ ద్వారా సేవలు అందిస్తున్నామని, దృష్టవశాత్తు సోమవారం సాయంత్రం ట్రాఫిక్ గరిష్ట స్థాయికి చేరుకోవడంతో నెట్‌వర్క్ సామర్థ్యం తగ్గుదల కనిపించిందని తెలిపింది.

4 / 5

దీని కారణంగా లావాదేవీలు విఫలమయ్యాయి. దీని కోసం క్షమాపణలు కోరుతున్నామని తెలిపింది. ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా తమ వ్యవస్థలను మరింత బలోపేతం చేస్తామని తెలిపింది. కూడా తన సేవలు ఇప్పుడు సజావుగా నడుస్తున్నాయని ద్వారా ధృవీకరించింది. దీని కారణంగా లావాదేవీలు విఫలమయ్యాయి. దీని కోసం క్షమాపణలు కోరుతున్నామని తెలిపింది. ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా తమ వ్యవస్థలను మరింత బలోపేతం చేస్తామని తెలిపింది. కూడా తన సేవలు ఇప్పుడు సజావుగా నడుస్తున్నాయని ద్వారా ధృవీకరించింది.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com